

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 429 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | శుక్రవారం 17 ఏప్రిల్ 2026 | వెల : 4/-

## ఇండియా పాకిస్థాన్‌లా ఆంధ్రప్రదేశ్ విభజన



- కర్ణాటక బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య
- మంత్రులు సహా బీఆర్ఎస్ నేతల ఫైర్
- బీజేపీ ప్రతిసారి తెలంగాణను అవమానిస్తుందని మంత్రి పొన్నం మండిపాటు
- తెలంగాణ ఏర్పాటుపై బీజేపీ ఎంపీ విషం చిమ్మారన్న కేటీఆర్
- బీజేపీ ఎంపీ తేజస్వి సూర్యకు ఎంత ధైర్యమన్న కవిత




## దేశ పార్లమెంటరీ చరిత్రలో ఈరోజును మరిచిపోలేం

- దక్షిణాది రాష్ట్రాలకు ఎలాంటి నష్టం జరగదు
- మహిళలకు అవకాశం ఇస్తే దేశానికి సరికొత్త మార్గం చూపిస్తారన్న ప్రధాని మోదీ
- మహిళల బిల్లు విషయంలో అందరూ కలిసి రావాలని పిలుపు

# ఐపీఎల్ బెట్టింగ్‌లతో ఆగమాగం

- పిల్లల అప్పులు తీర్చేందుకు ఆస్తులమ్ముకుంటున్న తల్లిదండ్రులు
- ఐపీఎల్ సీజన్‌తో జోరుగా బెట్టింగ్‌లు
- బెట్టింగ్‌లో మోసపోయి స్నేహస్తకు వస్తున్న కొందరు, దొంగలుగా మారుతున్న మరికొందరు పిల్లల అప్పులు తీర్చేందుకు ఆస్తులు అమ్మేస్తున్న తల్లిదండ్రులు



హైదరాబాద్

ఆన్‌లైన్ బెట్టింగ్ పరోక్షంగా కొత్త నేరగాళ్లను సృష్టించడం ఆందోళనకరంగా మారుతోంది. క్రికెట్ మ్యాచ్‌ల మీద పందెం కాసి భారీగా డబ్బు నష్టపోతూ కొందరు ఆత్మహత్యలు చేసుకుంటుండగా ఇంకొందరు పోయిన చోటే తిరిగి రాబట్టుకోవడానికి మొండిగా ప్రవర్తించి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. చేసిన అప్పులు తీర్చేందుకు వాహనాలు, చైన్ స్నాచింగ్‌లు, ఇతర చోరీలు చేస్తూ పట్టుబడుతున్నారు. ఆశ్చర్యకరంగా ఐపీఎల్ సీజన్ సమయంలో ఈ కొత్త నేరగాళ్ల చోరీ కేసులు ఎక్కువగా వెలుగులోకి రావడం ఆందోళన కలిగిస్తోంది. అప్పటి వరకూ బాగా చదివిన పిల్లాడు బెట్టింగ్‌కు బానిసై దొంగతనాలు చేసినట్లు తెలుసుకుని తల్లిదండ్రులు ఏం చేయాలో తెలియక నిస్సహాయులుగా మిగిలిపోతున్నారు. - మిగతా3లో

## మహిళా సాధికారతకు చరిత్రాత్మక అడుగు వేసేందుకు సిద్ధం

- మహిళ రిజర్వేషన్ బిల్లుపై స్పందించిన ప్రధాని మోదీ
- తల్లులు, సోదరీమణులకు ఇచ్చే గౌరవమే దేశానికి మనం ఇచ్చే గౌరవం
- డీలిమిటేషన్‌పై అపోహలు వద్దని విపక్షాలపై కిరణ్ రిజిజు విమర్శలు





## లోక్‌సభ ముందుకు మూడు బిల్లులు

- వాడీవేడి చర్చ- శుక్రవారం సాయంత్రం 4 గంటలకు ఓటింగ్
- బిల్లులపై సభ్యులు ఎన్ని గంటలు కోరినా చర్చ జరపవచ్చు: లోక్‌సభ స్పీకర్
- డీలిమిటేషన్ బిల్లు ప్రతిపాదనను తీవ్రంగా వ్యతిరేకించిన విపక్షాలు

# పల్లెలోనే పేదరికం

- పేదరికానికి కులం కూడా ఓ కారణమే!
- సమగ్ర కుటుంబ సర్వేలో షాకింగ్ నిజాలు
- గ్రామీణ ప్రాంతాల్లోనే ఎక్కువ మంది పేదలు
- వార్షికాదాయం లక్షలోపు ఉన్నవి 1.1 కోట్ల కుటుంబాలు
- కుటుంబ సర్వే నివేదికను ప్రభుత్వానికి అందించిన స్వతంత్ర నిపుణుల కమిటీ



హైదరాబాద్

ఆర్థిక పరిస్థితులు వెనకబాటుకు ప్రధాన కారణమైనా, కులం అనేది పేదరికానికి సంబంధించి అన్ని స్థాయిల్లోనూ బలమైన ప్రభావం చూపిస్తోందని స్వతంత్ర నిపుణుల కమిటీ వెల్లడించింది. పేదరికమనేది కులంతో బలంగా ముడిపడిన అంశమని తెలిపింది. తెలంగాణ సామాజిక, ఆర్థిక, కుటుంబ సర్వే నివేదికను అధ్యయనం చేసిన స్వతంత్ర నిపుణుల కమిటీ ప్రభుత్వానికి నివేదిక ఇచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ప్రజలకు అందుబాటులోకి తెచ్చింది. దేశంలో కులం లేదు, కేవలం పేదరికం మాత్రమే ఉంది. పేదరికానికి కులాన్ని కలిపి అణచివేతకు గురవుతున్నారని కొందరు అభిప్రాయ పడుతున్నారు. అయితే ఇప్పటికీ వెనకబాటుకు, పేదరికానికి కులం - మిగతా3లో



## సైనిక ఘర్షణ సమస్యలను పరిష్కరించలేదు

- భారత వాణిజ్యం, పెట్టుబడులకు కొత్త శక్తి
- అంతర్జాతీయ సంస్థల్లో సంస్కరణలు జరగాలి : మోదీ
- పశ్చిమాసియా అయినా శాంతి, సుస్థిరతలకే తమ మద్దతు ఉంటుంది



## మా తొలి మిస్సైల్ దాడికే మీ నౌకలు మునిగిపోతాయ్..

- అమెరికాకు ఇరాన్ వార్నింగ్
- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హర్మూజ్‌కు రక్షక భటుడిగా మారాలనుకుంటున్నారు
- ఇది నిజంగా మీరు చేయాల్సిన పనేనా..?
- అమెరికా వంటి శక్తిమంతమైన సైన్యం చేయాల్సిన పనేనా..?

## స్వదేశీ యాంటీషిప్ మిస్సైల్‌ను పరీక్షించిన పాక్ నేవీ



## శాంతి చర్చలు విఫలమైతే మళ్లీ యుద్ధం తప్పదు

- ఇరాన్‌కు అమెరికా హెచ్చరిక
- "అమెరికా నిఘా సంస్థలు ఇరాన్ ప్రతి కదలికనూ గమనిస్తున్నాయి
- ముఖ్యంగా ఇరాన్ సైనిక చర్యలపై నిఘా ఉంది
- ప్రస్తుతం కాల్పుల విరమణ ఒప్పందం కొనసాగుతున్నప్పటికీ అమెరికా దళాలు యుద్ధానికి సిద్ధంగా ఉన్నాయి

# రేవంత్‌రెడ్డి వైషమ్యాలు సృష్టిస్తున్నారు

- భాజపా అధ్యక్షుడు రామచందర్‌రావు
- "కేరళ కంటే తెలంగాణ జనాభా ఎక్కువ
- కేరళలో 20 ఎంపీ సీట్లు ఉంటే.. తెలంగాణలో 17 మాత్రమే ఉన్నాయి
- దక్షిణాదిలో కుటుంబ నియంత్రణ పాటించడం వల్ల జనాభా తగ్గింది
- ఉత్తరాదిన పాటించలేదని రాహుల్ గాంధీ, రేవంత్‌రెడ్డి వితండ వాదం చేస్తున్నారు



హైదరాబాద్

డీలిమిటేషన్‌పై తెలంగాణ భాజపా అధ్యక్షుడు రామచందర్‌రావు పార్టీ కార్యాలయంలో మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడారు. "కేరళ కంటే తెలంగాణ జనాభా ఎక్కువ. కేరళలో 20 ఎంపీ సీట్లు ఉంటే.. తెలంగాణలో 17 మాత్రమే ఉన్నాయి. సీఎం రేవంత్ ముందు కేరళలో సీట్లు తగ్గించమని కోరాలి. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు కూడా జనాభా ఉన్న రాష్ట్రాల్లో తక్కువ సీట్లు ఇచ్చారు. మహిళా రిజర్వేషన్లు, డీలిమిటేషన్ చేయాలని రాహుల్ గాంధీ కొత్త పార్లమెంట్ భవనంలోనే కోరారు. ఇప్పుడు 543 సీట్లలోనే మహిళా - మిగతా3లో



## బిల్లుతో లాభం తప్ప నష్టం జరగదు

- బిల్లుతో దక్షిణాదిలో పార్లమెంట్ స్థానాలు 129 నుంచి 195కు పెరుగుతాయి.
- బిల్లుపై విపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయి
- విపక్షాల ఆరోపణలకు కేంద్ర హోంమంత్రి అమిత్‌షా కౌంటర్

# దేశ పార్లమెంటరీ చరిత్రలో ఈరోజును మరిచిపోలేం

మహిళా రిజర్వేషన్ల అమలు కోసం తీసుకొచ్చిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లుపై చర్చలో పాల్గొన్న ప్రధాని నరేంద్ర మోదీ వికసిత్ భారత్ లక్ష్య సాధనలో మహిళల పాత్ర చాలా కీలకమని వివరించారు. మహిళలకు అవకాశం ఇస్తే దేశానికి సరికొత్త మార్గం చూపిస్తారని పేర్కొన్నారు. గతంలో మహిళా రిజర్వేషన్ల బిల్లుకు అన్ని పార్టీలు మద్దతు ఇచ్చిన విషయం గుర్తుచేసిన ప్రధాని రిజర్వేషన్లను త్వరగా అమలుచేసేందుకు చేస్తున్న ప్రయత్నానికి ఇప్పుడు కూడా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. మహిళా బిల్లును వ్యతిరేకించే వారిని మహిళలు క్షమించరన్న ప్రధాని మోదీ, సమయం చూసి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. దేశ పార్లమెంటరీ చరిత్రలో ఈరోజును మరిచిపోలేమన్న మోదీ, ఈ చారిత్రక సమయంలో పాలుపంచుకోవడం అదృష్టంగా భావిస్తున్నాని అన్నారు. దేశ రాజకీయాల్లో మహిళల పాత్ర కీలకమని, వారిని కలుపుకుని ముందుకెళ్తున్నామని చెప్పారు. మహిళలకు అవకాశం ఇస్తే దేశానికి సరికొత్త మార్గం చూపిస్తారని కొనియాడారు.

"ఎవరైతే రాజకీయ కోణంలోనే ఆలోచిస్తారో, నేను వారికి ఒక సలహా ఇవ్వాలనుకుంటున్నా. ఒక మిత్రుడిగా సలహా ఇస్తున్నాను. ఇది అందరికీ ఉపయోగపడుతుంది. మహిళా బిల్లును వ్యతిరేకించే వారిని మహిళలు క్షమించరు. మన దేశంలో ఎప్పటి నుంచి అయితే మహిళా రిజర్వేషన్ల చర్చ జరిగిందో, ఆ తర్వాత ఎప్పుడెప్పుడు ఎన్నికలు వచ్చాయో, ప్రతి ఎన్నికల్లోనూ మహిళలకు లభించే ఈ హక్కును ఎవరెవరైతే వ్యతిరేకించారో, దేశంలోని మహిళలు వారిని క్షమించలేదు. వారి పరిస్థితి అధ్వాన్నం కంటే అధ్వాన్నంగా మార్చారు. 2024 ఎన్నికల్లో మాత్రం అలా జరగలేదు. ఎందుకు జరగలేదు? ఎందుకంటే 2024లో అందరూ ఏకాభిప్రాయంతో దీనిని ఆమోదించారు. కాబట్టి ఇది ఒక అంశంగానే మిగలలేదు. ఎవరి పక్షాన రాజకీయ లబ్ధి కలగలేదు. ఎవరికీ నష్టం కూడా కలగలేదు. సహజ సిద్ధంగా ఏయే అంశాలు ఉన్నాయో ఆ అంశాల ఆధారంగానే ఎన్నికలు జరిగాయి. ఎందుకంటే 2024లో అందరూ కలిసి ఉన్నారు. చరిత్ర సాక్షిగా ఈ రోజు కూడా నేను ఒకటి చెబుతున్నాను. ఒకవేళ మనం అందరం కలిసి ఈ నిర్ణయం తీసుకుంటే అది



ఏ ఒక్క పార్టీ విజయం కాకుండా దేశ ప్రజాస్వామ్యానికే గొప్ప విజయంగా మారుతుంది."

**డీలిమిటేషన్ వల్ల దక్షిణాది రాష్ట్రాలకు ఎలాంటి నష్టం జరగదు : మోదీ**

మహిళా బిల్లుపై కొందరు ఉత్తరాది, దక్షిణాది అంటూ విభజన రాజకీయాలు చేస్తున్నారని ప్రధాని మోదీ ఆగ్రహం వ్యక్తం చేశారు. డీలిమిటేషన్ వల్ల దక్షిణాది రాష్ట్రాలకు ఎలాంటి నష్టం జరగదని తేల్చిచెప్పారు. చిన్న రాష్ట్రం, పెద్ద రాష్ట్రం అనే భేదాలు మాకు లేవని స్పష్టం చేశారు.

"దేశం విషయంలో మనమంతా ఒక్కటవ్వాలి. దేశానికి మేలు చేసే ప్రతి విషయంలో సభ్యులంతా కలవాలి. ఈ బిల్లు తీసుకురాగానే కొందరు విభజన రాజకీయాలు చేస్తున్నారు. ఉత్తరాది, దక్షిణాది అంటూ విభజన తీసుకువస్తున్నారు. విభజన రాజకీయాలు చేసే వారిని ప్రజలు ఇప్పటికే దూరం పెట్టారు. డీలిమిటేషన్ వల్ల దక్షిణాది రాష్ట్రాలకు ఎలాంటి నష్టం జరగదు. చిన్న రాష్ట్రం, పెద్ద రాష్ట్రం అనే భేదాలు మాకు లేవు. ఏ ప్రాంతానికీ అన్యాయం జరగదని హామీ ఇస్తున్నాం. ఏ రాష్ట్రానికీ నష్టం జరగదని వాగ్దానం చేస్తున్నాం. అనేక పార్టీలు మహిళల హక్కులను ఇన్నాళ్లూ అడ్డుకున్నాయి. దాన్ని గుర్తించే మేం ఇప్పుడు మహిళలకు వారి హక్కులు కల్పిస్తున్నాం. అనేక కారణాలు చూపించి గతంలో మహిళా బిల్లును అడ్డుకున్నారు. సాంకేతిక కారణాలు చూపించి 30 ఏళ్లపాటు మహిళా బిల్లును అడ్డుకున్నారు. మహిళా బిల్లుకు పార్టీలన్నీ ఏకగ్రీవంగా మద్దతివ్వాలి. మహిళలు తమ హక్కులపై 30 ఏళ్లుగా గొంతు విప్పుతున్నారు. క్షేత్రస్థాయిలో మహిళలు 30 ఏళ్లుగా పోరాడుతున్నారు. రాజకీయాల్లో శక్తిసామర్థ్యాలు చూపించేందుకు మహిళలు సిద్ధంగా ఉన్నారు. ఎవరికైనా అవకాశం ఇస్తేనే కదా వారి సామర్థ్యం తెలుస్తుంది. మహిళా బిల్లుకు మద్దతిచ్చే పార్టీలకే మనుగడ ఉంటుంది. దేశ రాజకీయాల్లో, వివిధ రంగాల్లో మహిళలను కలుపుకుని వెళ్లాల్సిందే. దేశ ప్రయోజనాల కోసమే ఈ నిర్ణయం తీసుకున్నాం. మహిళల పురోగతిని కొన్ని పార్టీలు ఎందుకు అడ్డుకుంటున్నాయి? మహిళల శక్తిసామర్థ్యాలు తెలుసు కనుకే వారిని ప్రోత్సహిస్తున్నాం. మహిళా బిల్లు క్రెడిట్ మేం మాత్రమే తీసుకోం. మహిళా బిల్లు క్రెడిట్ అందరికీ దక్కుతుంది. మహిళా బిల్లుపై అన్ని పార్టీల నేతల ఫొటోలూ వేసుకోండి."

**మహిళల స్వావలంబన కూడా ఉంటేనే అది సంపూర్ణ వికసిత్ భారత్ : మోదీ**

"మహిళా రిజర్వేషన్ బిల్లు దేశ చరిత్రలోనే గొప్ప బిల్లు. 30 ఏళ్లపాటు ప్రయత్నాలు జరిగినా గతంలో ఇది సాకారం కాలేదు. చారిత్రక సందర్భంగా భాగం కావటం అదృష్టంగా భావిస్తున్నా. ఈ బిల్లు దేశ దశ, దిశను మార్చనుంది. వికసిత్ భారత్ అంటే రోడ్లు, రైళ్లు, మౌలిక సదుపాయాలు మాత్రమే కాదు. మహిళల స్వావలంబన కూడా ఉంటేనే అది సంపూర్ణ వికసిత్ భారత్. మహిళా రిజర్వేషన్ బిల్లును దేశప్రజలంతా స్వాగతిస్తున్నారు. ఈ బిల్లును తేవటంలో ఎలాంటి రాజకీయ దురుద్దేశం లేదు. ఇది రాజకీయ పార్టీల కోసం తెచ్చింది కాదు దేశ ప్రజల కోసం తెచ్చిన బిల్లు. 30 ఏళ్ల క్రితమే మహిళా బిల్లు తెచ్చామంటున్నారు మరి ఎవరికైనా మేలు జరిగిందా? గ్రామీణస్థాయిలో రిజర్వేషన్ల వల్ల మహిళలకు రాజకీయ అవగాహన వచ్చింది. గ్రామీణ స్థాయిలో మహిళలు ఇప్పటికే నాయకులుగా రాణిస్తున్నారు. ఒక్కసారి 33 శాతం రిజర్వేషన్లు ఇచ్చి చూస్తే మహిళా శక్తి ఏంటో చూస్తారు." అని ప్రధాని

# సైనిక ఘర్షణ సమస్యలను పరిష్కరించలేదు

పశ్చిమాసియా, ఉక్రెయిన్ యుద్ధాలపై భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. సైనిక ఘర్షణ సమస్యలను పరిష్కరించలేదని ఆయన స్పష్టం చేశారు. ఈవిషయంలో భారత్, ఆస్ట్రియాలు ఏకాభిప్రాయంతో ఉన్నాయని మోదీ తేల్చి చెప్పారు. అది ఉక్రెయిన్ అయినా, పశ్చిమాసియా అయినా శాంతి, సుస్థిరతలకే తమ మద్దతు ఉంటుందన్నారు. నానాటికీ పెరుగుతున్న ప్రపంచ సవాళ్లకు పరిష్కారాలను సూచించేందుకు అంతర్జాతీయ స్థాయి సంస్థల్లో సంస్కరణలు జరగాలనే దానిపైనా భారత్, ఆస్ట్రియాలు ఒకే అభిప్రాయంతో ఉన్నాయని ప్రధాని చెప్పారు. ఆస్ట్రియా ఛాన్సలర్ క్రిస్టియన్ స్టాకర్ నాలుగు రోజుల భారత పర్యటన కోసం మంగళవారమే న్యూదిల్లీకి చేరుకున్నారు. గురువారం రోజు భారత ప్రధాని, ఆస్ట్రియా ఛాన్సలర్ ద్వైపాక్షిక భేటీ జరిగింది. అనంతరం ఏర్పాటుచేసిన సంయుక్త మీడియా సమావేశంలో నరేంద్ర మోదీ మాట్లాడారు.

**ప్రపంచంలో చాలా సీరియస్, ఉద్రిక్త పరిస్థితులు**

"ప్రస్తుతం యావత్ ప్రపంచం చాలా సీరియస్, ఉద్రిక్త పరిస్థితులను చవిచూస్తోంది. ఈ సవాళ్లు అన్ని ప్రపంచ దేశాలను ప్రభావితం చేస్తున్నాయి, ఆందోళనకు గురి చేస్తున్నాయి. సైనిక ఘర్షణలను కొనసాగిస్తూ పోతే, శాశ్వత పరిష్కారం అనేది అస్సలు లభించదు. అందుకే పశ్చిమాసియా, ఉక్రెయిన్‌లలో శాంతి, సుస్థిరతల స్థాపన అత్యవసరమని భారత్, ఆస్ట్రియా భావిస్తున్నాయి. ఇక ఉగ్రవాదాన్ని కూకటి వేళ్లతో సహా పెకిలించాలనే ఉమ్మడి లక్ష్యాన్ని ఇరుదేశాలు కలిగి ఉన్నాయి" అని ప్రధాని మోదీ చెప్పారు.

**భారత వాణిజ్యం, పెట్టుబడులకు కొత్త శక్తి**

"ఇటీవలె భారత్ – యూరోపియన్ యూనియన్ (ఈయూ) మధ్య చారిత్రక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టీఏ) కుదిరింది. దీంతో భారత్, ఈయూ మధ్య సరికొత్త సువర్ణ అధ్యాయం మొదలైంది. నేను 2024లో ఆస్ట్రియా పర్యటనకు వెళ్లాను. గత 4 దశాబ్దాల్లో ఆస్ట్రియా పర్యటనకు వెళ్లిన తొలి భారత ప్రధానమంత్రిని నేనే. ఆ పర్యటన ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాల్లో కీలక మైలురాయిగా నిలిచింది. ఇప్పుడు ఆస్ట్రియా ఛాన్సలర్ విదేశీ పర్యటనలో తొలి గమ్యస్థానంగా భారతే ఉండటం సంతోషకరం. భారత్‌తో సంబంధాల బలోపేతానికి ఆస్ట్రియా ఇస్తున్న ప్రాధాన్యానికి ఇదొక నిదర్శనం. ఈ పర్యటనతో ఇరుదేశాల మధ్య సహకారం, అన్ని రంగాల్లో వికాసం విషయంలో కొత్త దశ మొదలవుతుందని ఆశిస్తున్నాం. దీంతో భారతదేశ వాణిజ్యం, పెట్టుబడుల విభాగాలకూ కొత్త శక్తి లభిస్తుంది" అని ప్రధాని మోదీ తెలిపారు.

**ఆస్ట్రియా నర్సింగ్ రంగంలో భారత నిపుణులకు ఛాన్స్**

"ఆస్ట్రియా అనుభవం, భారత్ వేగం, స్థాయులను కలగలిపి యావత్ ప్రపంచం కోసం విశ్వసనీయమైన టెక్నాలజీలు, సప్లై చైన్లను అందుబాటులోకి తెస్తాం. రక్షణ, సెమీ కండక్టర్లు, క్వాంటమ్, బయోటెక్నాలజీ విభాగాల్లోనూ ఇరుదేశాల భాగస్వామ్యాన్ని బలోపేతం చేస్తాం. ఇందులో భాగంగా గురువారం రోజు ఐఐటీ దిల్లీ, ఆస్ట్రియాలోని మోంటన్ యూనివర్సిటీ మధ్య అవగాహనా ఒప్పందం (ఎంఓయూ) కుదిరింది. 2023లోనే భారత్ – ఆస్ట్రియా మధ్య సమగ్ర వలసలు, మొబిలిటీ ఒప్పందం కుదిరింది. ఇప్పుడు కొత్తగా కుదిరిన ఒప్పందంలో భాగంగా నర్సింగ్ రంగంలోని భారత నిపుణులు కూడా ఆస్ట్రియాకు వెళ్లొచ్చు. సంయుక్త పరిశోధనలు, స్టార్టప్‌ల భాగస్వామ్యం వంటి విభాగాలనూ బలోపేతం చేస్తాం. గురువారం రోజు మేం ఇండియా – ఆస్ట్రియా వర్కింగ్ హాలిడే కార్యక్రమాన్నీ ప్రారంభిస్తున్నాం" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

**టన్నెలింగ్, ఇంజినీరింగ్‌లలో ఆస్ట్రియాకు అపార అనుభవం**

"మౌలిక సదుపాయాలు, ఆవిష్కరణలు, సుస్థిరతతో ముడిపడిన పలు విభాగాల్లో భారత్, ఆస్ట్రియాలు ఇప్పటికే కలిసి పనిచేస్తున్నాయి. దిల్లీ మెట్రో, రైల్వే మౌలిక సదుపాయాల అభివృద్ధి, స్వచ్ఛ ఇంధన ఉత్పత్తి, పట్టణ వికాసం, అటల్ టన్నెల్ (హిమాచల్ ప్రదేశ్), గిర్నార్ రోప్ వే (గుజరాత్) లాంటి ఇంజినీరింగ్ అద్భుతాలను సాకారం చేయడంలో ఆస్ట్రియన్ కంపెనీలు కీలక పాత్ర పోషించాయి. సొరంగాల నిర్మాణం(టన్నెలింగ్), ఇంజినీరింగ్ అద్భుతాల ఆవిష్కరణలో ఆస్ట్రియాకు అపార అనుభవం ఉంది. ఇది భారతదేశంలో అభివృద్ధి ప్రాజెక్టులను పూర్తి చేయడానికి ఎంతో దోహదం పడింది. హిమాలయాల్లో 10వేల అడుగుల ఎత్తులో అటల్ టన్నెల్‌ను నిర్మించారు. ఇప్పుడు కూడా ఎన్నో భారత మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల్లో ఆస్ట్రియన్ కంపెనీల భాగస్వామ్యం ఉంది" అని ప్రధాని తెలిపారు.

**ఆ 3 విభాగాల్లో కలిసి పనిచేస్తాం : స్టాకర్**

భారత్, ఆస్ట్రియాలు వాణిజ్యం, టెక్నాలజీ, హరిత ఇంధనం వంటి విభాగాల్లో సహకారాన్ని బలోపేతం చేసుకుంటాయని ఆస్ట్రియా ఛాన్సలర్ క్రిస్టియన్ స్టాకర్ వెల్లడించారు. దీనివల్ల ఇరుదేశాల ప్రజలు, వ్యాపారాలకు కొత్త అవకాశాలు ఏర్పడతాయన్నారు. భవిష్యత్తులో ఈయూ–భారత్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం అమలు సహా అన్ని విభాగాల్లోనూ కలిసికట్టుగా పనిచేస్తామని ఆయన తెలిపారు. గత 4 దశాబ్దాల్లో భారత్‌లో పర్యటించిన తొలి ఆస్ట్రియా ఛాన్సలర్‌ను తానేనని స్టాకర్ చెప్పారు. 75 ఏళ్ల చరిత్ర కలిగిన భారత్ – ఆస్ట్రియా స్నేహంలో మరో కొత్త అధ్యాయాన్ని మొదలుపెడుతున్నామని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా అస్థిరతలు పెరుగుతున్న ఈ తరుణంలో ఉమ్మడి విలువల ప్రాతిపదికన భారత్, ఆస్ట్రియా లాంటి విశ్వసనీయ దేశాలు చేతులు కలుపుతున్నాయని ఆయన తెలిపారు. తనను భారత్‌కు ఆహ్వానించినందుకు, గొప్ప ఆతిథ్యాన్ని అందించినందుకు ప్రధాని మోదీకి స్టాకర్ ధన్యవాదాలు చెప్పారు. ఈమేరకు సందేశాలతో ఆయన ట్వీట్లు చేశారు.

**మహాత్మాగాంధీకి స్టాకర్ నివాళులు**

ప్రధాని మోదీతో భేటీకి ముందు, ఆస్ట్రియా ఛాన్సలర్ క్రిస్టియన్ స్టాకర్ రాజ్‌ఘాట్‌కు వెళ్లి మహాత్మాగాంధీకి నివాళులు అర్పించారు. ఈవివరాలతో భారత విదేశాంగ శాఖ ఒక ట్వీట్ చేసింది. దీని ప్రకారం మోదీ, స్టాకర్‌ల ద్వైపాక్షిక సమావేశంలో వాణిజ్యం, పెట్టుబడులు, టెక్నాలజీ, పునరుత్పాదక ఇంధన వనరులు, కల్చరల్ ఎక్స్ఛేంజ్ కార్యక్రమాలపై చర్చించారు.

# లోక్‌సభ ముందుకు మూడు బిల్లులు

పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో భాగంగా లోక్‌సభ ముందుకు మూడు కీలక బిల్లులు వచ్చాయి. దేశంలో మహిళా రిజర్వేషన్లు అమలు చేసే దిశగా కేంద్రం తీసుకొచ్చిన మూడు కీలక బిల్లులపై లోక్ సభలో వాడీవేడి చర్చ జరిగింది. మొదట ఈ బిల్లులను సభలో ప్రవేశపెట్టడాన్ని విపక్షాలు వ్యతిరేకించాయి. మహిళా రిజర్వేషన్లను నియోజకవర్గాల పునర్విభజనతో ముడిపెట్టడాన్ని తప్పుపట్టాయి. విపక్షాల వాదనను అధికార పక్షం తోసిపుచ్చింది. ఈ క్రమంలో రాజ్యాంగ సవరణ బిల్లుపై జరిగిన ఓటింగ్??లో ప్రభుత్వానికి అనుకూలంగా మెజార్టీ వచ్చింది. అనంతరం 131వ రాజ్యాంగ సవరణ బిల్లుపై చర్చ నెలకొంది.

నియోజకవర్గాల పునర్విభజన బిల్లును ప్రవేశపెట్టిన మేఘ్వాల్ మహిళా రిజర్వేషన్లకు సంబంధించి 131వ రాజ్యాంగ చట్ట సవరణ బిల్లును న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్ ప్రవేశపెట్టారు. అనంతరం నియోజకవర్గాల పునర్విభజన బిల్లును కూడా ఆయన సభ ముందుకు తీసుకొచ్చారు. అంతకుముందు కేంద్రపాలిత ప్రాంతాల చట్టాల సవరణ బిల్లును హోంమంత్రి అమిత్‌షా ప్రవేశపెట్టారు.

"ఈ రోజు పార్లమెంటు చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖితమైంది. 2023లోనే నారీశక్తి వందన్ అధినియం బిల్లును ఆమోదం పొందింది. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లపై ఇప్పటికే పార్లమెంటు ఆమోదం పొందగా, ఇప్పుడు వాటిని అమలు చేయాల్సిన సమయం వచ్చింది. కొన్ని బిల్లులను భావితరాలు మరువలేవు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 368 (2) ప్రకారం ప్రజాహిత నిర్ణయాలు తీసుకోవచ్చు. ఆర్టికల్ 368 ద్వారా ప్రజాహిత నిర్ణయాలకు పార్లమెంటుకు రాజ్యాంగం శక్తి ఇచ్చింది. ఈ క్రమంలోనే మూడు బిల్లులను లోక్‌సభలో ప్రవేశపెట్టాం. బిల్లు ద్వారా మహిళల ప్రాతినిధ్యం పెరుగుతుంది. మహిళలకు సామాజిక న్యాయం కోసం కేంద్రం అనేక పథకాలు తెచ్చింది. మహిళలకు శౌచాలయాలు, ఉజ్వల యోజన అమలు చేశాం. ప్రజలందరికీ సామాజిక, ఆర్థిక న్యాయం జరగాల్సిందే. మహిళలకు జన్‌ధన్ ఖాతాలు, పీఎం ముద్రా యోజన అమలు చేశాం. సుకన్య సమృద్ధి యోజన, లఖ్‌పతీ దీదీ వంటి పథకాలు అమలు చేశాం. స్వయం సహాయక సంఘాల మహిళలకు చేయూత నిచ్చాం."

**131వ రాజ్యాంగ సవరణ బిల్లును వ్యతిరేకించిన పలు పార్టీలు**

అయితే 131వ రాజ్యాంగ చట్ట సవరణ బిల్లును ప్రవేశపెట్టడాన్ని విపక్షాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీ, డీఎంకే, టీఎంసీ, కేరళ రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ, వీ×వీ, జూ×, ఇతర వివక్షాలు బిల్లును వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశాయి. ఈ బిల్లు ద్వారా ప్రభుత్వం బుల్డోజ్ చేస్తోందని మండిపడ్డాయి. "అప్రజాస్వామిక బిల్లును ఉపసంహరించుకోవాలి. జనాభా గణనపై ప్రభుత్వం ఎందుకు ఆసక్తి చూపట్లేదు? కేంద్రం ఉద్దేశపూర్వకంగా ముస్లింలను మినహాయిస్తోంది. మూడు బిల్లులను కేంద్రం ఉపసంహరించుకోవాలి." అని సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ డిమాండ్ చేశారు.

**విపక్షాల ఆరోపణలకు అమిత్ షా కౌంటర్?**

ఈ క్రమంలోనే విపక్షాల ఆరోపణలను కేంద్ర హోంమంత్రి అమిత్ షా తోసిపుచ్చారు. ప్రజల్లో ఆందోళన కలిగించేలా విపక్షాల వ్యాఖ్యలున్నాయని ఆయన మండిపడ్డారు. జనగణన ఎందుకు చేపట్టలేదని విపక్షాలు చెప్పడం సరికాదన్న ఆయన, ఆ ప్రక్రియ ఇప్పటికే ప్రారంభం అయ్యిందని వివరించారు. ప్రస్తుతం ఇళ్ల గణన జరుగుతోందని, ఇళ్లకు ఎలాంటి జాతి ఉండదని పేర్కొన్నారు. వ్యక్తుల గణన సమయంలో జాతి ప్రస్తావన ఉంటుందని స్పష్టం చేశారు.

**మూడు బిల్లులపై శుక్రవారం సాయంత్రం 4 గంటలకు ఓటింగ్**

అనంతరం రాజ్యాంగ సవరణ బిల్లు ప్రవేశపెట్టాలా వద్దా అనే అంశంపై విపక్షాలు డివిజన్ కోరాయి. ఆ మేరకు జరిగిన ఓటింగ్‌లో బిల్లు ప్రవేశపెట్టడానికి అనుకూలంగా 251 మంది ఓటు వేశారు. బిల్లు ప్రవేశపెట్టడాన్ని వ్యతిరేకిస్తూ 185 మంది సభ్యులు ఓటేశారు. ఫలితంగా విపక్షాల డివిజన్ వీగిపోయింది. రాజ్యాంగ సవరణ బిల్లుతో కలిపి రెండు సాధారణ బిల్లులను తీసుకురావడాన్ని కాంగ్రెస్ తప్పుపట్టగా ప్రభుత్వం ఆ వాదనని తోసిపుచ్చింది. అనంతరం 131వ రాజ్యాంగ సవరణ బిల్లుపై స్పీకర్ చర్చకు అనుమతిచ్చారు. ఓటింగ్‌కు ముందు బిల్లులపై సుదీర్ఘ చర్చ జరుగుతుందని లోక్‌సభ స్పీకర్ వెల్లడించారు. బిల్లులపై సభ్యులు ఎన్ని గంటలు కోరినా చర్చ జరపవచ్చని, సభలో సభ్యులందరికీ సమయం ఇస్తామని చెప్పారు. ఈ మూడు బిల్లులపై శుక్రవారం సాయంత్రం 4 గంటలకు ఓటింగ్ జరుగుతుందని తెలిపారు.

## మహిళా సాధికారతకు చరిత్రాత్మక అడుగు వేసేందుకు సిద్ధం

మహిళా సాధికారత దిశగా దేశం కీలక ముందడుగు వేయబోతోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. తల్లులు, సోదరీమణులకు ఇచ్చే గౌరవమే దేశానికి మనం ఇచ్చే గౌరవమని అన్నారు. మూడు రోజుల పాటు పార్లమెంట్‌లో జరగనున్న ప్రత్యేక సమావేశాల్లో మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టనున్న సందర్భంగా ప్రధాని మోదీ ఈ మేరకు ఎక్స్?లో పోస్ట్ చేశారు.

'ఈరోజు నుంచి పార్లమెంటులో ప్రత్యేక సమావేశాలు జరగనున్నాయి. ఈ ప్రత్యేక సమావేశాల్లో దేశం మహిళా సాధికారతకు చారిత్రాత్మక అడుగు వేయబోతోంది. తల్లులు, సోదరీమణుల గౌరవమే దేశ గౌరవం. అదే భావంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది' అని ప్రధాని మోదీ పోస్ట్?లో రాసుకొచ్చారు.

డీలిమిటేషన్‌పై అపోహలు వద్దు : కిరణ్ రిజిజు

మరోవైపు ప్రతిపాదిత డీలిమిటేషన్ బిల్లుపై విపక్షాలు అపోహలు, తప్పుడు ప్రచారం చేయవద్దని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు స్పష్టం చేశారు. మహిళా రిజర్వేషన్ అమలు లక్ష్యంగా ప్రభుత్వం తీసుకొస్తున్న చట్టాన్ని తప్పుగా అర్థం చేసుకోవద్దని ఆయన విపక్షాలకు సూచించారు. బుధవారం మీడియాతో మాట్లాడిన రిజిజు, డీలిమిటేషన్ పేరుతో మహిళా రిజర్వేషన్‌కు అడ్డంకులు సృష్టించడం సరైంది కాదని అన్నారు. దక్షిణ భారత రాష్ట్రాల ప్రజలను తప్పుదారి పట్టించవద్దని ఆయన వ్యాఖ్యానించారు.

## శాంతి చర్చలు విఫలమైతే మళ్లీ యుద్ధం తప్పదు..

అమెరికా, ఇరాన్ మధ్య రెండో దశ శాంతి చర్చలు జరగబోతున్న సంగతి తెలిసిందే. పాకిస్తాన్ వేదికగా రెండో దశ శాంతి చర్చలు జరిగే అవకాశాలున్నాయి. ఈ నేపథ్యంలో ఇరాన్‌కు అమెరికా తాజాగా మరో హెచ్చరిక జారీ చేసింది. ఈసారి శాంతి చర్చలు విఫలమైతే యుద్ధం చేసేందుకు అమెరికా సిద్ధంగా ఉందని హెచ్చరించారు. యుద్ధాన్ని తిరిగి ప్రారంభిస్తామని, ఇందుకు సిద్ధమవుతున్నామని అమెరికా రక్షణ శాఖ సెక్రెటరీ పీట్ హెగ్సెత్ అన్నారు. ఇరాన్ ప్రతి కదలికనూ గమనిస్తున్నామని పేర్కొన్నారు. "అమెరికా నిఘా సంస్థలు ఇరాన్ ప్రతి కదలికనూ గమనిస్తున్నాయి. ముఖ్యంగా ఇరాన్ సైనిక చర్యలపై నిఘా ఉంది. ప్రస్తుతం కాల్పుల విరమణ ఒప్పందం కొనసాగుతున్నప్పటికీ అమెరికా దళాలు యుద్ధానికి సిద్ధంగా ఉన్నాయి. గతంలోకంటే ఇప్పుడు యుద్ధానికి ఇంకా బలంగా సిద్ధమవుతున్నాం. మేం ఎనర్జీ సెక్టార్‌ను ఇంకా ధ్వంసం చేయలేదు. హార్ముజ్ దిగ్బంధనంతో ఎగుమతులు నిలిచిపోయాయి. త్వరగా అమెరికాతో ఇరాన్ ఒప్పందం కుదుర్చుకుంటుందని ఆశిస్తున్నాం. శాంతి చర్చలు విఫలమైతే తిరిగి యుద్ధం తప్పదు. ఏ క్షణమైనా యుద్ధానికి సిద్ధంగా ఉన్నాం. ప్రస్తుతం హార్ముజ్ వద్ద ట్రాఫిక్‌ను అమెరికన్ నేవీ నియంత్రిస్తోంది. ఇజ్రాయెల్ దాడుల తర్వాత ఇరాన్‌కు నౌకాదళమే లేదు" అని పీట్ హెగ్సెత్ వ్యాఖ్యానించారు. అయితే, అమెరికా హెచ్చరికల్ని ఇరాన్ తేలికగా తీసుకుంది. తాము కూడా హార్ముజ్ జలసంధిని దాటి దాడి చేయగలమని హెచ్చరించింది. గల్ఫ్ తీరంలోని రెడ్ సీ, ఒమన్ సీ పరిధిని అడ్డుకోగలమని హెచ్చరించింది. ఇరాన్–అమెరికా మధ్య రెండో దశ చర్చల కోసం ప్రపంచం కూడా ఆసక్తిగా ఎదురుచూస్తోంది. పాకిస్తాన్ వేదికగా ఈ చర్చలు జరిగే అవకాశం ఉంది. ఇప్పటికే పాక్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ ఈ అంశంలో ఇరాన్ నేతలతో సంప్రదింపులు జరుపుతున్నారు.


## బిల్లుతో లాభం తప్ప నష్టం జరగదు

**న్యూఢిల్లీ:** డీలిమిటేషన్ బిల్లుతో దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరగనుందంటూ విపక్షాల ఆరోపణలకు కేంద్ర హోంమంత్రి అమిత్‌షా కౌంటర్ ఇచ్చారు. బిల్లుతో దక్షిణాదిలో పార్లమెంట్ స్థానాలు 129 నుంచి 195కు పెరుగుతాయి. బిల్లుతో లాభం తప్ప నష్టం జరగదు. బిల్లుపై విపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయి. ఈ బిల్లుతో దక్షిణాది రాష్ట్రాలకు చాలా లాభం. కర్ణాటక, తెలంగాణ బాగా లాభపడతాయి. ఈ బిల్లుతో తెలంగాణలో ఎంపీల సంఖ్య 17 నుంచి 26కు.. ఏపీలో ఎంపీ సీట్లు 25 నుంచి 38కి పెరుతాయి. అలాగే తమిళనాడులో 59కి, కర్ణాటకలో 28 నుంచి 42 స్థానాలు.. కర్ణాటకలో 28 నుంచి 42 స్థానాలకు పెరుగుతాయి. మేం సందేహాలకు సమాధానం ఇస్తాం.. వాకౌట్ చేయాల్సిన పనిలేదని విపక్షాల ఆరోపణలకు అమిత్‌షా ఎద్దేవా చేశారు. కాగా, జనాభా మార్పులను పరిగణనలోకి తీసుకుని పార్లమెంటరీ, రాష్ట్ర శాసనసభ నియోజకవర్గాల సరిహద్దులను పునర్ నిర్వచించే ప్రక్రియనే డీలిమిటేషన్ అంటారు.

## మా తొలి మిస్సైల్ దాడికే మీ నౌకలు మునిగిపోతాయ్..

చమురు రవాణాకు ఎంతో కీలకమైన హర్మ్యాజ్ జలసంధి విషయంలో అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు రోజురోజుకు తీవ్రమవుతున్నాయి. ఈ క్రమంలో ఇరాన్ సుప్రీం నేత మొజ్తాబా ఖమేనీ సైనిక సలాహాదారుడు మోహ్‌సేన్ రెజాయి అమెరికాకు గట్టి హెచ్చరికలు చేశారు. హర్మ్యాజ్ జలసంధిపై ఆధిపత్యం చెలాయించడానికి ప్రయత్నిస్తే.. తమ తొలి క్షిపణి దాడికే అమెరికా నౌకలు మునిగిపోతాయని వార్నింగ్ ఇచ్చారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హర్మ్యాజ్‌కు రక్షక భటుడిగా మారాలనుకుంటున్నారని, ఇది నిజంగా మీరు చేయాల్సిన పనేనా..? అమెరికా వంటి శక్తిమంతమైన సైన్యం చేయాల్సిన పనేనా..? అని రెజాయ్ ప్రశ్నించారు. హర్మ్యాజ్ జలసంధిపై ఆధిపత్యం చూపాలని చూస్తే తమ తొలి క్షిపణి దాడికే అమెరికా నౌకలు మునిగిపోతాయని హెచ్చరించారు. తమ క్షిపణులు కచ్చితమైన దాడులు చేసి అమెరికా నౌకలను ధ్వంసం చేయగలవని పేర్కొన్నారు. మా దాడుల్లో జలసంధి ప్రాంతంలో ఉన్న అమెరికా బలగాల ప్రాణాలు కూడా పోవచ్చని రెజాయ్ వ్యాఖ్యానించారు. ఇరాన్‌పై భూతల దాడులకు అమెరికా సిద్ధమైందంటూ ఇటీవల పెద్దఎత్తున వచ్చిన వార్తలపై కూడా ఆయన మాట్లాడారు. భూతల దాడులకు వచ్చిన యూఎస్ సైనికులను బందీలుగా చేసుకుంటామని హెచ్చరించారు. వారిని విడిపించుకోవాలంటే.. ఒక్కో బందీకి ఒక బిలియన్ డాలర్ ఇవ్వాల్సి వస్తుందన్నారు. అమెరికా– ఇరాన్ మధ్య ప్రస్తుతం అమల్లో ఉన్న కాల్పుల విరమణ ఒప్పందాన్ని తాను వ్యక్తిగతంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు.

## స్వదేశీ యాంటీషిప్ మిస్సైల్‌ను పరీక్షించిన పాక్ నేవీ



**కరాచీ:** స్వదేశీయంగా అభివృద్ధి చేసిన యాంటీషిప్ మిస్సైల్‌ను ఇవాళ పాకిస్థాన్ నేవీ విజయవంతంగా పరీక్షించింది. చాలా దూరంలో ఉన్న టార్గెట్లను ఆ మిస్సైల్ చేరుకోగలదని పాక్ మిలిటరీ పేర్కొన్నది. నౌకల నుంచి లాంచ్ చేసే ఆ యాంటీషిప్ మిస్సైల్‌ను నేవీ విజయవంతంగా పరీక్షించినట్లు ఐఎస్పీఆర్ ప్రకటించింది. నేవీ చీఫ్ అడ్మిరల్ నవీద్ అష్రఫ్‌తో పాటు ఇతర శాస్త్రవేత్తలు, ఇంజినీర్లు .. మిస్సైల్ ఫైరింగ్ ఈవెంట్‌ను వీక్షించారు. అత్యాధునిక గైడెన్స్ సిస్టమ్‌తో పాటు అడ్వాన్స్‌డ్ మాన్యువరబులిటీ ఉన్నట్లు పేర్కొన్నారు. శత్రువుల క్షిపణుల నుంచి తప్పించుకునే సామర్థ్యం ఉన్నట్లు ప్రకటనలో తెలిపారు. పరిస్థితులకు తగినట్లు డైనమిక్‌గా మారుతుందని, చాలా కచ్చితత్వంతో ఆ క్షిపణి ప్రాణాంతకంగా మారుతుందని మిలిటరీ పేర్కొన్నది. ప్రాంతీయ సముద్ర భద్రత, స్థిరత్వం నేపథ్యంలో మిస్సైల్ ఫైరింగ్ ఈవెంట్ నిర్వహించినట్లు చెప్పారు. అధ్యక్షుడు అసిఫ్ అలీ జర్దారి, ప్రధాని షెహబాజ్ షరీఫ్, సీడీఎఫ్ అసిమ్ మునీర్ తాజా పరీక్ష పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# ఇండియా పాకిస్థాన్‌లా ఆంధ్రప్రదేశ్ విభజన

లోక్‌సభలో డిలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ల సవరణ బిల్లుపై చర్చలో భాగంగా కర్ణాటక బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య చేసిన వ్యాఖ్యలు తెలంగాణలో దుమారం రేపాయి. గతంలోని యూపీఏ ప్రభుత్వం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను ఏపీ, తెలంగాణాలను దేశాన్ని భారత్, పాకిస్థాన్‌గా వేరుచేసిన బ్రిటీషర్ల కంటే ఘోరంగా విభజన చేసిందని తేజస్వీ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు.

తన ప్రసంగంలో దేశంలో నియోజకవర్గాల పునర్విభజనకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదించిన ఫార్ములాను తేజస్వీ ప్రస్తావించారు. రేవంత్ ప్రతిపాదన అత్యంత తెలివి తక్కువదని చెప్పిన సూర్య అలాంటి ప్రతిపాదనతో ముందుకెళితే ఒక వ్యక్తి, ఒక ఓటు అన్న రాజ్యాంగంలోని ప్రాథమిక సూత్రానికి విలువే ఉండదన్నారు. ఇదే సమయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన సమయంలో నాటి కాంగ్రెస్ సర్కార్ బ్రిటీషర్ల కంటే ఘోరంగా వ్యవహ రించిందని ఆరోపించారు. "నియోజకవర్గాల పునర్విభజనకు రాష్ట్ర జనాభాను, జీఎస్‌డీపీని అనుసంధానించాలంటూ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చేసిన ప్రతిపాదన అత్యంత తెలివితక్కువది. ఇది రాజ్యాంగ విరుద్ధం. మీకు గుర్తుంటే కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను ఏపీ, తెలంగాణాలుగా విభజించినపుడు దేశాన్ని భారత్, పాకిస్తాన్‌గా విభజించిన బ్రిటీషర్ల కంటే ఘోరంగా చేశారు"

తేజస్వీ సూర్య తెలంగాణ ఏర్పాటుపై చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు భగ్గుమన్నాయి. అటు అధికార కాంగ్రెస్ మంత్రులు, ఇటు బీఆర్ఎస్ నుంచి సీనియర్ నేతలు తీవ్రంగా మండిపడ్డారు. తేజస్వీ సూర్య డీలిమిటేషన్?పై,



మహిళా రిజర్వేషన్‌పై మాట్లాడకుండా అవసరం లేని విషయాన్ని తీసుకొచ్చారని ధ్వజమెత్తారు. వెంటనే ఆయన తెలంగాణ సమాజానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. తీవ్రంగా స్పందించిన మంత్రి పొన్నం : తెలంగాణ రాష్ట్రంపై బీజేపీ నిరంతరం విషపూరిత వ్యాఖ్యలు చేస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ ధ్వజమెత్తారు. మంత్రులు జూపల్లి, వాకిటి శ్రీహరి సైతం తేజస్వీ వ్యాఖ్యలను ఖండించారు. పార్లమెంట్‌లో తేజస్వీ సూర్య చేసిన వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించిన మంత్రి పొన్నం వెంటనే ఆయన తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లోక్‌సభలో తెలంగాణను అగౌరవపరుస్తుంటే రాష్ట్రానికి చెందిన 8 మంది బీజేపీ ఎంపీలు, కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు.

"తెలంగాణను అవమానించిన వారికి ప్రజలు బుద్ధి చెప్పాలి. తెలంగాణ ఏర్పాటును ఇండియా – పాక్ విభజనతో పోల్చిన ఎంపీని బర్తరఫ్ చేయాలి. బీజేపీ ఎంపీని వెంటనే బర్తరఫ్ చేయాలని స్పీకర్‌కు లేఖ రాస్తున్నా. సుదీర్ఘకాల పోరాటం ద్వారా ఏర్పడిన తెలంగాణను అవమానిస్తుంటే చూస్తూ ఊరుకోం" –పొన్నం ప్రభాకర్, రవాణాశాఖ మంత్రి

క్షమాపణ చెప్పాలని బీఆర్?ఎస్? డిమాండ్ : బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య వ్యాఖ్యలను బీఆర్?ఎస్ పార్టీ ఖండించింది. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని అవమానించినందుకు తేజస్వి క్షమాపణ చెప్పాలని మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు డిమాండ్ చేశారు. తేజస్వి వ్యాఖ్యలను బీజేపీ నేతలకు తెలంగాణ అస్తిత్వంపై గౌరవం లేదని కేటీఆర్ ధ్వజమెత్తారు. ప్రధాని మోదీ మొదలుకొని బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య వరకు ప్రతి ఒక్కరు తెలంగాణపై వ్యతిరేకతను పదేపదే చాటుకుంటున్నారని ఆక్షేపించారు. తెలంగాణ రాష్ట్రం ఎవరి దయాదాక్షిణ్యాల వల్లో, ఎవరి భిక్షవల్లో ఏర్పడింది కాదని కేటీఆర్ సామాజిక మాధ్యమాల్లో స్పష్టం చేశారు. మహోన్నత తెలంగాణ ఉద్యమాన్ని విద్వేషపూరిత విభజనతో పోల్చడం చరిత్రను అవమానించడమేనని హరీశ్ రావు ఆక్షేపించారు. బీజేపీ అధిష్టానం వెంటనే ఈ వ్యాఖ్యలను ఖండించి, తన పార్టీ వైఖరి ఏమిటో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.

ఎంత ధైర్యం : బీజేపీ ఎంపీ తేజస్విసూర్యకు ఎంత ధైర్యం అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ప్రశ్నించారు. తెలంగాణ కోసం ప్రాణాలర్పించిన వారిని తేజస్వీ అవమానించారన్న ఆమె ఈ అంశంపై తెలంగాణ బీజేపీ ఎంపీలు స్పందించాలన్నారు. తెలంగాణ బీజేపీ ఎంపీలు మాట్లాడాలని, లేదంటే రాజీనామా చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

# ఐపీఎల్ బెట్టింగ్‌లతో ఆగమాగం

-మొదటిపేజీ తరువాయి




పిల్లలు చేసే అప్పులు భరించలేక తల్లిదండ్రులు ఇల్లు, స్థలాలు ఆస్తులు అమ్మేసుకుంటున్న ఉదంతాలు ఐపీఎల్? సీజన్?లోనే ఎక్కువగా నమోదవుతున్నాయి. తాజాగా ఐపీఎల్ సీజన్ మొదలైన నేపథ్యంలో ఇలాంటి ఉదంతాలు పోలీస్‌స్టేషన్ల వద్దకు వెళ్తుండటం ఆందోళన కలిగిస్తోంది. ఎక్కువగా 18 నుంచి 30 ఏళ్ల మధ్య యువత బెట్టింగ్?లకు అలవాటు పడటం బాధాకరమైన విషయం.

### మంచి కుర్రాళ్లు అప్పులతో దొంగతనాలు

సూర్యాపేటకు చెందిన ఓ యువకుడు బాచుపల్లిలో ఉంటూ ఫుడ్ డెలివరీ బాయ్‌గా పనిచేస్తున్నాడు. డబ్బు సరిపోక హాస్టళ్లు, హోటళ్లలో గ్యాస్ సిలిండర్లు దొంగిలిస్తూ ఇటీవల పోలీసులకు చిక్కాడు. దొంగతనాలు ఎందుకు చేస్తున్నావని ప్రశ్నించగా ఆన్‌లైన్‌లో బెట్టింగ్ పెట్టడం వల్ల విపరీతంగా అప్పులయ్యాయని వాటిని తీర్చేందుకు దొంగతనాలు చేస్తున్న పోలీసులకు చెప్పాడు. ఎల్బీనగర్‌లో హోటల్ మేనేజ్‌మెంట్ చదివే కుర్రాడు బెట్టింగ్‌కు బానిసయ్యాడు. భారీగా నష్టపోయి చేసిన అప్పులు తీర్చలేక చైన్‌స్నాచింగ్ చేసి పోలీసులకు దొరికాడు. బెట్టింగ్‌కు బానిసై చదువును అర్థంతరంగా వదిలేశాడు.

బెట్టింగ్ ఒక మాయలాంటిది. ప్రారంభంలో బాగా లాభాలిచ్చి వచ్చిన మొత్తాన్ని నష్టం పేరుతో ఒకేసారి లాక్కోవడం. కష్టపడకుండా త్వరగా డబ్బు సంపాదించాలనే(ఈజీమనీ) మనస్తత్వం ఉండడం ఎక్కువ మంది మోసపోవడానికి ప్రధాన కారణం అవుతోంది. లాభాలు వస్తాయనే ఆశతో ఎడాపెడా అప్పులు చేయడం, వాహనాలు, బంగారం తాకట్టుపెడు తున్నారు. ఇంట్లో నాన్న జేబులో డబ్బు, బీరువాలో బంగారు నగలు కొట్టేయడం నుంచి ప్రారంభమై ద్విచక్రవాహనాలు, ఒంటరి మహిళల బంగారం దోపిడీల వరకూ వెళ్తోంది.

### బ్యాంకు ఖాతా నుంచి డబ్బు డెబిట్ అయ్యేలా

కొన్నిసార్లు భారీగా బెట్టింగ్ పెట్టి గెలిచాక డబ్బు విత్‌డ్రా చేసుకునే సమయంలో సాంకేతిక సమస్యలు, సగం వరకే చెల్లిస్తామంటూ మెలిక పెడతారు. చివరికి ఐడీలు బ్లాక్ చేసి మొత్తం ఇవ్వకుండా మోసగిస్తారు. ఒకవేళ పందెంలో ఓడిపోతే మాత్రం క్షణాల వ్యవధిలో బ్యాంకు ఖాతా నుంచి డబ్బు డెబిట్ అయ్యేలా యాప్‌లను రూపొందిస్తున్నారు. అర్థంతరంగా మోసపోవడం, ఎక్కువ మంది సమస్యను ఇంట్లో చెప్పలేక లోన్?యాప్‌ల నుంచి డబ్బు తీసుకోవడం, వడ్డీలను చెల్లించలేక చెడుదారి పడుతున్నారు. ఇతర సందర్భాలతో పోలిస్తే ఐపీఎల్ సీజన్‌లో బెట్టింగ్ ఎక్కువగా జరగడానికి అనేక కారణాలున్నాయి. ఇతర క్రికెట్ టోర్నమెం ట్లతో పోలిస్తే ఐపీఎల్ సుదీర్ఘంగా సాగుతుంది. స్థానికత ఆధారంగా జట్లు, ప్రతిరోజూ సగటున రెండు మ్యాచ్‌ల చొప్పున నిర్వహిస్తారు. టీ20 మ్యాచ్‌కావడం, జట్టుకు బదులు ఆటగాళ్లు ఆకర్షణగా ఉంటూ ఫలితాలు ఆఖరి నిమిషంలో తారుమారవుతూ ఉత్కంఠ రేకెత్తిస్తుంటాయి. ఈ ఆకర్షణలకు తోడు గోవా, బెంగళూరు కేంద్రంగా ఉండే బుకీలు ప్రత్యేక యాప్‌ల ద్వారా పంటర్లను ఆకర్షిస్తున్నారు. టెలిగ్రామ్, వాట్సాప్‌తో పాటు తక్కువ సమయంలో సంపాదన అంటూ సామాజిక మాధ్యమాల్లో ఇన్‌ఫ్లూయెన్సర్ల ద్వారా ప్రచారం చేస్తూ యువతను ముగ్గులోకి దించుతున్నారు. క్రికెట్ బెట్టింగ్‌తో డబ్బు సంపాదించామంటూ సామాజిక మాధ్యమాలు వేదికగా ప్రచారం చేయడంతో ఎక్కువ మంది పందెంకాస్తున్నట్లు పోలీసుల దర్యాప్తులో బయటపడుతోంది.

### మ్యాచ్ సమయంలో ఇంట్లో ఉండరు

బెట్టింగ్‌కు బానిసైనవారు క్రికెట్ మ్యాచ్ జరిగే సమయంలో ఇంట్లో ఉండరు. పోటీ ప్రారంభమయ్యే సమయానికి కుటుంబ సభ్యులకు చెప్పకుండా వెళ్లిపోతారు. ఏకాంతంగా ఉండడం, లేదా మద్యం తాగుతూ పెద్ద స్క్రీన్లపై మ్యాచ్ చూస్తూ పందెం కాస్తుంటారు. ఒకవేళ ఇంట్లో ఉన్నా మ్యాచ్ జరిగే సమయం లో పదే పదే ఫోన్ చూస్తూ ఆందోళనకు గురవుతారు. భారీగా డబ్బు కోల్పోతే ఆందోళనకు గురై రాత్రి ఇంటికి ఆలస్యంగా రావడం, ఉదయాన్నే త్వరగా వెళ్లిపోతారు. ఏకాంతంగా ఉం డేందుకు ఇష్టపడతారు. కళాశాల, ఉద్యోగాలకు వెళ్లపోవడం, వేడుకల్లో ఇతరులతో కలవలేకపోవడం. తెలిసిన వారిని కా రణం చెప్పకుండా ఎక్కువ మొత్తంలో డబ్బు అడుగుతుం టా రు. ఈజీమనీకి అలవాటై బెట్టింగ్‌లో ఎన్నిసార్లు డబ్బు నష్టపో యినా పదేపదే పందెం కాసి సంపాదించాలని ప్రయత్ని స్తుం టారు. ఈ డబ్బు కోసం చివరకు దొంగతనాలు చేస్తుంటారు.

# మెట్రోతో మినీ ఎలక్ట్రిక్ బస్సుల లింక్

**హైదరాబాద్ :** హైదరాబాద్ మెట్రో ప్రయాణికులకు ఆర్టీసీ గుడ్‌న్యూస్ చెప్పింది. త్వరలోనే ప్రయాణ కష్టాలు తప్పనున్నాయి. ప్రస్తుతం మెట్రోరైలు దిగి ప్రయాణికులు తిరిగి తమ చివరి గమ్యం చేరేందుకు బస్సులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలోనే ఆయా మెట్రో స్టేషన్ల నుంచి మినీ ఎలక్ట్రిక్ బస్సులను నడిపేందుకు ఆర్టీసీ అధికారులు చర్యలు చేపడుతున్నారు. ఈ మేరకు ఏర్పాట్లు చేస్తుండగా.. త్వరలోనే మినీ ఎలక్ట్రిక్ బస్సులు రోడ్డెక్కనున్నాయి. ఇక ప్రస్తుతం హైదరాబాద్ నగరంలో చాలా వరకు ఎలక్ట్రిక్ బస్సులే నడుస్తుండగా.. వాటిని ఛార్జ్ చేసేందుకు ఇంటర్మిటెంట్ ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుకు ఆర్టీసీ రెడీ అయింది. హైదరాబాద్ మెట్రో ప్రతి నిత్యం దాదాపు 5 లక్షల మంది ప్రయాణికులను తమ గమ్యస్థానాలకు చేర్చుతోంది. నగరం ఓ మూల నుంచి మరో మూలకు చేరుకోవాలంటే చాలా మంది మెట్రో ట్రైన్లను ఆశ్రయిస్తుంటారు. అయితే ఈ మెట్రో సేవలు నగర వ్యాప్తంగా లేకపోవటంతో చాలా మంది మెట్రో దిగిన తర్వాత తమ తమ గమ్యస్థానాలకు చేరుకునేందుకు బస్సులు, ఆటోలను ఆశ్రయిస్తుంటారు. అయితే చాలా వరకు మెట్రో స్టేషన్ల సమీపంలో బస్టాండ్లు అందుబాటులో ఉండటం లేదు. చాలా దూరం నడిచి వెళ్లాల్సి వస్తుంది. ఈ నేపథ్యంలో ఆర్టీసీ మెట్రో ప్రయాణికులకు తీపి కబురు చెప్పింది. మెట్రోరైలు దిగి ప్రయాణికులు తిరిగి తమ చివరి గమ్యం చేరేందుకు ఫీడర్ సర్వీసులుగా మినీ ఎలక్ట్రిక్ బస్సులను ఉపయోగించాలని ఆర్టీసీ నిర్ణయించింది. మెట్రో స్టేషన్ సమీపం నుంచి ఈ మినీ ఎలక్ట్రిక్ బస్సులను సమీప



కాలనీలకు నడపనున్నారు. ఈ మేరకు ఆర్టీసీ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. త్వరలోనే ఈ ఎలక్ట్రిక్ బస్సులు రోడ్డెక్కనున్నాయి. ఇక గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో పూర్తిగా ఎలక్ట్రిక్ బస్సులనే నడిపేందుకు ఆర్టీసీ చర్యలు తీసుకుంటోంది. ఈ మేరకు ఇంటర్మిటెంట్ ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుపై ఆర్టీసీ స్పెషల్ ఫోకస్ పెట్టింది. ప్రధాన టెర్మినల్ పాయింట్లు అయిన పటాన్‌చెరు, ఆరాంఘర్, ఎల్బీనగర్, ఉప్పల్, వనస్థలిపురం, గచ్చిబౌలి, కేపీహెచ్‌బీ కాలనీ, చిలకలగూడ, బాలానగర్, మెహిదీపట్నం, గండిమైసమ్మ, సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ ప్రాంతాల్లో ఈ ఛార్జింగ్‌స్టేషన్లు అవసరమని తాజాగా ఆర్టీసీ అదికారులు గుర్తించారు. ఇందుకు 1500 నుంచి 2500 చదరపు మీటర్ల చొప్పున భూమి కావాలని ప్రభుత్వానికి ఇప్పటికే ప్రతిపాదనలు పంపింది. సూచించిన ఆయా ప్రాంతాల్లోని భూములను గుర్తించి జాబితా ఇవ్వాలని రెవెన్యూ అధికారులను ఆర్టీసీ యాజమాన్యం కోరింది. ఎలక్ట్రిక్ బస్సులు నడుస్తున్న సమయంలో లేదా టెర్మినల్ వద్ద ఇంటర్మిటెంట్ ఛార్జింగ్ స్టేషన్లు 10 నుంచి 20 నిమిషాలు పాక్షికంగా బ్యాటరీని ఛార్జ్ చేస్తాయి. దీనినే అపర్చునిటీ ఛార్జింగ్ అని అంటారు. బస్సు రూట్ చివరి పాయింట్ లేదా మధ్యలోని ప్రధాన స్టాప్‌ల వద్ద వీటిని అందుబాటులోకి తీసుకొస్తారు. ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసే 300 నుంచి 600 కిలోవాట్ హై పవర్ ఛార్జర్లు ఎలక్ట్రిక్ బస్సులను త్వరగా ఛార్జ్ చేయనున్నాయి. వీటితో పాటు అన్ని బస్సులు ఒకేసారి రాత్రి డిపోలో ఛార్జ్ చేస్తే విద్యుత్ గ్రిడ్‌పై భారం పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో ఈ కేంద్రాలతో ఆ ఇబ్బంది తొలిగిపోనుంది. ఆర్టీసీ బస్సు డిపోకు తిరిగొచ్చిన తర్వాత పూర్తిగా ఛార్జ్ చేయాల్సిన అవసరం తగ్గుతుంది. టెర్మినల్‌లో 10 నుంచి 15 నిమిషాల లేఓవర్‌లోనే టాప్‌అప్ చేసుకొని మళ్లీ ఆయా రూట్‌లోకి వెళ్లొచ్చు. దీని వల్ల బస్సులను ఎక్కువ ట్రిప్పులు తిప్పటానికి అవకాశం ఉండటంతో పాటు సుదూర మార్గాల్లో ప్రయాణ సేవలు అందించొచ్చు.

## పల్లెలోనే పేదరికం

-మొదటిపేజీ తరువాయి

ప్రధాన కారణమని బలంగా చెప్పేవారూ ఉన్నారు. నిపుణుల కమిటీ ఈ విషయమై సమగ్ర సర్వే నివేదిక ద్వారా అధ్యయనం చేసింది. ఆ అధ్యయనంలో తెలుసుకున్న విషయాలివే! పట్టణ ప్రాంతాల కన్నా గ్రామీణ ప్రాంతాల్లోనే ఎక్కువ మంది పేదలు నివసిస్తున్నారని, పట్టణాలతో పోల్చితే గ్రామాల్లో భూమి యాజమాన్యం ఎక్కువగా ఉన్నప్పటికీ పేదలు అక్కడే ఎక్కువగా ఉన్నారని తేలింది. జనరల్ కులాల కన్నా బీసీలు, బీసీల కన్నా ఎస్టీలు, ఎస్టీల కన్నా ఎస్సీల పేద కుటుంబాలు జీవనోపాధి సూచికల్లో వెనకబడి ఉన్నాయి.

**సర్వేలో వార్షిక ఆదాయాన్ని పరిశీలిస్తే :**

సర్వేలో కుటుంబాల వార్షికాదాయాన్ని గణకులు అడిగినప్పుడు 12 రకాల ఆదాయ పరిమితుల్లో ఆయా కుటుంబాలు ఏడాదికి రూ.50 వేల నుంచి రూ.కోటికి పైగా ఉందని వెల్లడించాయి. పేదరికాన్ని పరిశీలించేందుకు సర్వేలో రూ.లక్ష కన్నా తక్కువ ఆదాయం కలిగిన కుటుంబాలను పరిగణనలోకి తీసుకుంటే దాదాపు 1.1 కోటి కుటుంబాలున్నాయి. వాటిలో 63.4 లక్షలు బీసీ, 21.5 లక్షల ఎస్సీ, 14.3 లక్షల ఎస్టీ, 9.2 లక్షల జనరల్ కులాలున్నాయి. రాష్ట్రంలోని మొత్తం 242 కులాల్లో బీసీల్లో యాదవులు, ముదిరాజ్?లు, ఎస్సీలో మాదిగలు, ఎస్టీల్లో లంబాడీలే ఎక్కువ పేదలుగా ఉన్నారు. వీరిందరికీ సంవత్సరానికి రూ.లక్షలోపు వార్షిక ఆదాయం వస్తుంది. ఇందులో 1.1 కోట్ల కుటుంబాల్లో 40 శాతం వరకు వీరు, మిగత నాలుగు కులాల జనాభా 33 శాతం మాత్రమే ఉంది. జనరల్ కులాల్లోని పేదలకు బీసీ, ఎస్సీ, ఎస్టీ పేదలకు మధ్య వెనకబాటులో వ్యత్యాసాలు, అసమానతలు పోల్చేందుకు 14 రకాల సామాజిక, విద్య, ఉద్యోగాలు, జీవన ప్రమాణాల సూచికలను పరిశీలించగా, మిగతా వర్గాల్లో కులం ఎంత ముఖ్యమైందో పేదల్లోనూ కుల ప్రభావం అంతే బలంగా ఉంది.

**పేదరికం ఇలా..**

| కేటగిరీ | పేదరిక (శాతం) |
|---|---|
| బీసీ | 58.4 |
| ఎస్సీ | 19.7 |
| ఎస్టీ | 13.2 |
| జనరల్ | 8.5 |

**అట్టడుగున ఎస్సీ, ఎస్టీ, బీసీలు :**

వెనకబాటు సూచీ అందరి పేదల్లో ఒకేలా లేదు. రూ.లక్ష కన్నా ఆదాయం తక్కువ ఉన్న కుటుంబాల్లో 13 రకాల వెనకబాటు అంశాలు పరిశీలించినప్పుడు విద్య నుంచి మరుగుదొడ్లు, రిఫ్రిజిరేటర్లు, విద్యుత్తు సౌకర్యం కలిగిన గృహాలు, రోజువారీ వేతన కార్మికులు, బాల కార్మికులు, కులాంతర వివాహాలు, ఆర్థిక రుణ భారాల వరకు ప్రతి దానిలోని జనరల్? కులాల కన్నా ఎస్సీ, ఎస్టీ, బీసీలు అధ్వాన్నస్థితిలో ఉన్నారు. పేద కుటుంబాల్లోని జనరల్ కులాలకు చెందిన 40 శాతం మంది పిల్లలు ప్రైవేటు స్కూల్స్?లో చదువుతున్నారు. ఇంగ్లీష్ మీడియంలో చదువుతున్న పేద కుటుంబాలను పరిగణనలోకి తీసుకున్నప్పుడు కూడా ఇదే పరిస్థితులు ఉన్నాయి. సంవత్సరానికి రూ.లక్ష ఆదాయం కలిగిన 56 కులాల్లో పేదల వెనుకబాటు సూచీని పరిశీలిస్తే, వెలమల్లో తక్కువ వెనకబాటు ఉంటే ఎస్సీ బేడల్లో అత్యధిక వెనకబాటు కనబడుతుంది.

## రేవంత్‌రెడ్డి వైషమ్యాలు సృష్టిస్తున్నారు

-మొదటిపేజీ తరువాయి

రిజర్వేషన్లు అమలు చేయాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది.

దక్షిణాదిలో కుటుంబ నియంత్రణ పాటించడం వల్ల జనాభా తగ్గింది.. ఉత్తరాదిన పాటించలేదని రాహుల్ గాంధీ, రేవంత్‌రెడ్డి వితండ వాదం చేస్తున్నారు. జీఎస్‌డీపీ మీద సీట్లు పెంచమనడం సరైంది కాదు. లోక్‌సభలో పెప్పర్ స్ప్రే చేయాలనే ప్లాన్‌లో కాంగ్రెస్ ఉంది. రాహుల్ గాంధీకి మించి రేవంత్ జాతీయ నాయకుడిగా ఎదుగుతున్నారు. రాహుల్ గాంధీకి సబ్జెక్ట్ తెలియక మాట్లాడటం లేదా? రేవంత్‌కు సబ్జెక్ట్ ఎక్కువ ఉండి మాట్లాడుతున్నారా? డీలిమిటేషన్‌ను ముందు వ్యతిరేకించింది స్టాలిన్. రేవంత్‌రెడ్డి మాత్రమే దక్షిణాది, ఉత్తరాది అని వైషమ్యాలు సృష్టిస్తున్నారు. తెలంగాణలో 50 శాతం సీట్లు పెరిగితే.. యూపీలో 50 శాతం పెరుగుతాయి. దక్షిణాదిలో సీట్లు గతంలోనే తగ్గాయి.. ఇప్పుడు తగ్గుతున్నట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన కుల గణన సక్రమంగా జరగలేదు. మా గల్లీలో ఎవరి ఇంటికీ ఎన్యూమరేటర్ రాలేదు. ఉత్తరాదిలో కాంగ్రెస్ లేదు.. దక్షిణాదిలో కూడా పోతుంది. దక్షిణాదిలో కాంగ్రెస్ కంటే భాజపాకే ఎక్కువ ఎంపీ సీట్లు ఉన్నాయి. దేశంలో ఎప్పుడూ ఎన్నికలు జరుగుతూనే ఉంటాయి. పశ్చిమ బెంగాల్, తమిళనాడు ఎన్నికల్లో లబ్ధి పొందడానికే అని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఈ ఎన్నికల తర్వాత పెడితే యూపీ ఎన్నికలు అంటారు.. ఆ తర్వాత పెడితే తెలంగాణ ఎన్నికలు అంటారు. అందుకే వన్ నేషన్ వన్ ఎలక్షన్ వస్తే మంచిది" అని రామచందర్ రావు అన్నారు

## ఓఆర్ఆర్ సమీపంలో హైస్పీడ్ రైలు

**హైదరాబాద్ :** హైదరాబాద్ ఓఆర్ఆర్ సమీపంలో హైస్పీడ్ రైలు రానుంది. దీనికి సంబంధించిన హైస్పీడ్ రైల్ కారిడార్ టెర్మినల్‌ను శంషాబాద్‌లో ఏర్పాటు చేయనున్నారు. నాలుగు రవాణా వ్యవస్థలతో జంక్షన్ అభివృద్ధి చేయనున్నారు. మెట్రో దిగిన వెంటనే రైలు ఎక్కేలా



ప్రణాళికలు రచిస్తున్నారు. ఈ హైస్పీడ్ రైలు ప్రాజెక్టు కోసం బహుదూర్ గూ?డలో 650 ఎకరాల భూమిని కేటాయించారు. మరోవైపు.. శంషాబాద్ వరకు విస్తరించనున్న మెట్రోను కూడా ఈ హైస్పీడ్ రైలు హబ్‌కు అనుసంధానం చేసేందుకు అధికారులు ఆలోచిస్తున్నారు. దేశంలో రవాణా వ్యవస్థను ప్రజలకు మరింత అందుబాటులోకి తీసుకువచ్చేందుకు కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం అనేక ప్రాజెక్టులు చేపడుతున్న సంగతి తెలిసిందే. కొత్త ఎయిర్‌పోర్టులు, కొత్త రైల్వే ప్రాజెక్టులు, నేషనల్ హైవే ప్రాజెక్టులను నిర్మిస్తోంది. అందులో భాగంగానే దేశంలోని కీలక నగరాలను రైల్వే మార్గంతో కలిపేలా.. అత్యంత వేగంగా ఒక నగరం నుంచి మరో నగరానికి చేరుకునేలా.. ప్రతిష్ఠాత్మక హైస్పీడ్ రైలు ప్రాజెక్టును చేపడుతోంది. ఈ నేపథ్యంలోనే హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు సమీపంలో ఈ హైస్పీడ్ రైలు ప్రాజెక్టులో కీలకమైన జంక్షన్ నిర్మించనున్నారు. ఇందులో భాగంగానే శంషాబాద్ మండలంలోని బహుదూర్ గూడ, రషీద్ గూడ, చిన్న గొల్కొండ ప్రాంతం ఈ హైస్పీడ్ రైలు జంక్షన్‌కు అనువుగా ఉంటుందని అధికారులు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. ఈ 3 గ్రామాల పరిధిలో సుమారుగా 500 ఎకరాల భూమి అందుబాటులో ఉండనున్నట్లు సమాచారం. హైదరాబాద్–బెంగళూరు.. హైదరాబాద్–పుణె, హైదరాబాద్–చెన్నై కారిడార్లలో ఈ హైస్పీడ్ రైలు పరుగులు పెడుతూ.. హైదరాబాద్, బెంగళూరు, పుణె, చెన్నై నాలుగు నగరాలను కలుపనుంది. ఇక ఈ 3 కారిడార్లను హైదరాబాద్ కేంద్రంగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు శంషాబాద్ మండలం బహదూర్‌గూడలోని సర్వే నంబర్లు 28, 62లలో 650 ఎకరాల భూమిని ఇప్పటికే అధికారులు గుర్తించారు. ఈ మూడు కారిడార్ల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం 2026?27 వార్షిక బడ్జెట్లో రూ.43,848 కోట్లతో ప్రాజెక్టును చేపట్టేందుకు ప్రతిపాదనలు చేసింది. ఇప్పటికే హైస్పీడ్ రైళ్లను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. మరోవైపు.. హైదరాబాద్ మెట్రో రైలును శంషాబాద్ ఎయిర్‌పోర్టు వరకు పొడిగించే ప్రతిపాదనలను తెలంగాణ ప్రభుత్వం రెడీ చేసింది. ఈ మెట్రో రైలును కూడా కొత్తగా నిర్మించే హైస్పీడ్ రైల్ కారిడార్ జంక్షన్‌కు అనుసంధానం చేయడానికి ఉన్న సాధ్యాసాధ్యాలను రాష్ట్ర సర్కార్ పరిశీలిస్తుంది. హైదరాబాద్ మెట్రో రెండో దశలో భాగంగా నాగోల్ నుంచి ఎల్బీనగర్, చంద్రాయణగుట్ట మీదుగా శంషాబాద్ ఎయిర్‌పోర్టు వరకు 36.8 కిలోమీటర్ల మేర విస్తరించనున్నారు. ఎయిర్‌పోర్టు నుంచి ఫ్యూచర్ సిటీ వరకు సుమారుగా 40 కిలోమీటర్ల మేర మెట్రో విస్తరించేందుకు కూడా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు చేసింది. రోడ్డు, రైలు, మెట్రో రైలు, ఎయిర్‌పోర్టుతో కలిపి మొత్తం 4 మార్గాలను కొత్తగా నిర్మించనున్న హైస్పీడ్ రైల్ కారిడార్ జంక్షన్‌తో కలిపేందుకు అధికారులు ప్రాథమికంగా నిర్ణయించినట్లు తెలుస్తోంది.

# సంపాదకీయం

## ట్రంప్ బెదిరింపులకు తలొగ్గం!

ఒకవైపు ఇరాన్ మరోవైపు అమెరికా హోర్ముజ్ జలసంధి దిగ్బంధనాన్ని కొనసాగిస్తున్నాయి. తన మిత్ర దేశాల నౌకలను ఇరాన్ అనుమతించగా ఎవరినీ వదిలేది లేదని అమెరికా ప్రకటించింది. అయితే ఆచరణలో ఇరాన్ రేవులకు వెళ్లే వాటిని మాత్రమే అడ్డుకుంటున్నట్లు వార్తలు వచ్చాయి. అమెరికా చర్యకు ఏ ఒక్క దేశమూ మద్దతు ప్రకటించకపోగా ఇది నష్టం కలిగించేదిగా ఉందని సౌదీ అరేబియా అమెరికా మీద ఒత్తిడి తెస్తున్నది. ఇక మాటల్లేవ్, ఇరాన్ కావాలన్నా ఖాతరు చేయం అన్నట్లుగా మాట్లాడిన అమెరికా ఇప్పుడు దిగి వచ్చి మరోసారి చర్చలకు సిద్ధపడినట్లు సమాచారం. కాల్పుల విరమణ విరామాన్ని పొడిగించేందుకు రెండు దేశాలూ సూత్రప్రాయంగా అంగీకరించినట్లు వార్తలు. ఈనెల 16న మలి విడత చర్చలు జరుగుతాయని, అయితే అవి ఇస్లామాబాద్‌లోనా జెనీవాలోనా అన్నది ఇంకా ఖరారు కాలేదని అమెరికా అధికారవర్గాలు చెప్పినట్లు ఏపి వార్తా సంస్థ పేర్కొన్నది. పీఠముడిగా మారిన అణు శుద్ధి కార్యక్రమాన్ని కావాలంటే ఐదు సంవత్సరాల పాటు వాయిదా వేస్తాం తప్ప శాశ్వతంగా నిలిపివేసేది లేదని ఇరాన్ చెప్పగా ఇరవై సంవత్సరాల పాటు నిలిపివేయాలని అమెరికా కోరుతున్నదని చెబుతున్నారు. పూర్తిగా నిలిపివేయాలన్న అమెరికా ఒక మెట్టు దిగివచ్చినట్లే. హోర్ముజ్‌లో విఫలమైన వాషింగ్టన్ చైనాను ఇబ్బంది పెట్టేందుకు మలక్కా జలసంధి దిగ్బంధనానికి చూస్తున్నది. చైనా రవాణా ప్రధానంగా ఆ మార్గం నుంచే నడుస్తున్న సంగతి తెలిసిందే. అదే జరిగితే ఆ ప్రాంతంలో ఉద్రిక్తతలకు అమెరికా తెరలేపినట్లే. గత సంవత్సరం పన్నెండు రోజుల దాడుల్లో ఇరాన్ అణు కేంద్రాలను పూర్తిగా ధ్వంసం చేసినట్లు ప్రకటించిన అమెరికా ఈ ఏడాది తిరిగి అణుకేంద్రాల పేరుతో మరోమారు ఇజ్రాయిల్‌తో కలసి దాడులకు పూనుకుంది. ఎప్పటికప్పుడు గొంతెమ్మ కోర్కెలు కోరుతూ ఇరాన్‌ను రెచ్చగొడుతున్నది. ఈ పూర్వ రంగలో గురువారం నాడు రెండవ దఫా చర్చలు జరుగుతాయా, ఎలాంటి ఫలితాన్ని ఇస్తాయనేది చూడాల్సి ఉంది. హోర్ముజ్ జలసంధిలో నౌకల రాకపోకలపై ఆంక్షలు విధించిన ఇరాన్‌ను విమర్శించిన అమెరికా తానే ఎందుకు సోమవారం రాత్రి నుంచి దిగ్బంధనానికి పూనుకున్నదనే ప్రశ్న తలెత్తింది. చైనాకు చమురు సరఫరా నౌకలను, మనతో సహా ఇతర మిత్రదేశాల ట్యాంకర్లను ఇరాన్ అనుమతిస్తున్నది. దాడులతో లొంగేట్లు కనిపించటం లేదు. అందువలన మొత్తంగా ఇరాన్ చమురు, గ్యాస్ నౌకలను అడ్డుకొని ఒకే దెబ్బకు రెండు పిట్టలన్నట్లుగా అటు ఇరాన్ మరోవైపు చైనాను తనదారికి తెచ్చుకోవాలన్న ఎత్తుగడతో అమెరికా పూనుకుంది. ఇది చాలా ప్రమాదకరమైన వైఖరి అని చైనా హెచ్చరించింది. తమ సార్వభౌమత్వాన్ని ఉల్లంఘించటమే అని ఇరాన్ ప్రకటించింది. తాజా పరిణామాల్లో అమెరికాకు ఒక మద్దతుదారుగా ఉన్న సౌదీ అరేబియాకు ఇప్పుడు సెగ తగిలినట్లు కనిపిస్తోంది. హోర్ముజ్ జలసంధిలో ఇరాన్ రేవులను అమెరికా మిలిటరీ దిగ్బంధనం చేయటాన్ని పునరాలోచించాలని ఒత్తిడి తెస్తున్నట్లు అమెరికా పత్రిక వాల్‌స్ట్రీట్ జర్నల్ రాసింది. ఈ చర్య ఆ ప్రాంతంలో సంక్షోభం మరింత ముదరటానికి దోహదం చేయనుందని ఎర్రసముద్రం–అరేబియా సముద్రాలను కలిపే బాబ్ ఎల్ మండాబ్ జలసంధి కూడా దిగ్బంధనానికి గురైతే పరిస్థితి ఏమిటని ఆందోళన వ్యక్తం చేసినట్లు వ్యాఖ్యానిస్తున్నారు. ఇతర గల్ఫ్ దేశాలు కూడా అదే బాట పట్టవచ్చు. ఎమెన్ లోని ఇరాన్ అనుకూల హౌతీ సాయుధశక్తి రాజధాని సనాతో సహా కీలకమైన ప్రాంతాలను అదుపులో ఉంచుకుంది. గతంలో గాజాపై ఇజ్రాయిల్ దాడులు చేసినపుడు హౌతీలు నౌకలను అడ్డుకున్న సంగతి తెలిసిందే. అమెరికా గనుక తెగేదాకా లాగితే బాబ్ ఎల్ మండాబ్ జలసంధి దిగ్బంధనానికి పూనుకోవచ్చునే వార్తలు గతంలోనే వచ్చాయి. అది గనుక మూతపడితే సూయజ్ కాలువ ద్వారా జరిగే నౌకా రవాణా నిలిచిపోవటం అనివార్యం. తమ నౌకలకు ఏదైనా ఇబ్బంది కలిగితే గల్ఫ్ లోని ఏ దేశ రేవు కూడా సురక్షితంగా పని చేయజాలదని ఇరాన్ హెచ్చరించింది. ఈ కారణంగా గల్ఫ్ దేశాలు అమెరికా మీద ఒత్తిడి తెస్తున్నట్లు చెప్పవచ్చు. అవి అమెరికాకు అనుకూలంగా ఉన్నప్పటికీ ఇంతవరకు బహిరంగంగా ఇరాన్‌కు వ్యతిరేకంగా రంగంలోకి రాలేదు. తమకు కలుగుతున్న ఆర్థిక నష్టం గురించి అవి ఆందోళన చెందుతున్నాయి. బస్తీ మే సవాల్ అని అన్ని దేశాల మీద తొడ గొడుతున్న ట్రంప్ ఇప్పుడు పోప్ లియో మీద కూడా విరుచుకుపడ్డాడు. నేరాల పట్ల మెతకగా ఉంటారు, విదేశాంగ విధానంలో దారుణంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తాడు. అంతేకాదు, తనను ఏసుక్రీస్తుగా చిత్రించిన చిత్రాన్ని కూడా సామాజిక మాధ్యమంలో పోస్టు చేశాడు. ఈ చర్య సహజంగానే ప్రపంచ వ్యాప్తంగా ఉన్న క్రైస్తవుల మనోభావాలను గాయపరిచాయని చెప్పవచ్చు. తీవ్ర వ్యతిరేకత వ్యక్తం కావటం, ప్రపంచ వ్యాపితంగా అపహాస్యం పాలుకావటంతో సదరు చిత్రాన్ని తొలగించాడు. ఇరాన్‌పై దాడులకు ముందు తనను ఆశీర్వదించాలంటూ ట్రంప్ పాస్టర్లు, పూజారులను ఆహ్వానించాడు. ఇప్పుడు పోప్‌పై ధ్వజమెత్తటానికి కారణం ఏమిటి? చరిత్రను చూస్తే అనేక మంది నేతలు పోప్‌తో విబేధించి ధ్వజమెత్తిన ఉదంతాలు ఉన్నాయి. ఇదే ట్రంప్ పోప్ ఫ్రాన్సిస్‌తో కూడా ఘర్షణ పడ్డాడు. పోప్ లియో చేసిన తప్పిదం ఏమంటే అడ్డగోలుగా ఇరాన్ మీద చేసిన దాడిని విమర్శించటమే. యుద్ధాలకు మద్దతుగా మతాన్ని వినియోగించటాన్ని కూడా తప్పు పట్టారు. ట్రంప్ వ్యాఖ్యల తరువాత తాను బెదిరింపులకు భయపడేది లేదని శాంతికోసం మరింత గట్టిగా మాట్లాడుతూనే ఉంటానని, హింసను వ్యతిరేకిస్తానని పోప్ స్పందించారు. కొద్ది నెలల క్రితం అమెరికా రక్షణశాఖ అధికారులు పోప్ రాయబారిని పిలిపించి అమెరికా వ్యూహాత్మక వైఖరులకు అనుగుణ్యంగా నడవాలని ఆదేశించినట్లు వార్తలు వచ్చాయి. దీనికి భిన్నంగా ట్రంప్ వైఖరిని తప్పు పట్టటమే తాజా బెదిరింపులకు కారణం అని చెప్పవచ్చు. అధికారంలో ఉన్నవారు మతాలను ఎలా వాడుకుంటారో, ఎక్కడైనా వ్యతిరేకిస్తే ఏం చేస్తారో మరోమారు వెల్లడైంది. క్రైస్తవ సందేశాన్ని దుర్వినియోగం చేస్తున్నారని, యుద్ధానికి వ్యతిరేకంగా తాను మరింత గట్టిగా గళమెత్తుతానని పది రోజుల ఆఫ్రికా పర్యటనకు వెళుతూ విమానంలో రాయిటర్స్ వార్తా సంస్థతో పోప్ చెప్పారు. గతంలో తన తల్లి ప్రొటెస్టెంట్ మతాన్ని అవలంభిస్తున్నట్లు చెప్పిన ట్రంప్ తరువాత తాను క్రైస్తవంలో ఏ ప్రత్యేక తెగకూ చెందినవాడిని కాదని చెప్పుకున్నాడు. క్రైస్తవంలో 50 శాతం మంది కాథలిక్కులు ఉన్న సంగతి తెలిసిందే. అంతర్జాతీయంగా పోప్ బలంగా తయారవుతున్నారన్న కారణంగా ట్రంప్ రెచ్చిపోతున్నట్లు కొందరు వర్ణించారు. చివరికి నియంతలు హిట్లర్, ముస్సోలినీ కూడా ఇంత బాహాటంగా పోప్‌ల మీద ధ్వజమెత్తలేదని, ఉదారవాదులైన కాథలిక్కుల మద్దతుతో రెండుసార్లు గెలిచిన ట్రంప్ మాట్లాడేటపుడు నోరు దగ్గర పెట్టుకోవాలని కూడా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. క్రైస్తవ వేదాంతం గురించి పోప్ చెబుతున్న భాష్యాన్ని ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ సవాలు చేశాడు. జాగ్రత్తగా మాట్లాడాలని బెదిరించాడు. అయాచిత సలహాలు ఇస్తున్నారంటూ ధ్వజమెత్తాడు. కత్తి పట్టిన వారి పక్షాన దేవుడు ఉండడని ఎలా చెబుతారని ప్రశ్నించాడు. కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో హింసకు పాల్పడటాన్ని నైతికంగా వేదాంతం సమర్థిస్తున్నదని, నాజీ జర్మనీ నుంచి ఐరోపాను మిత్రదేశాలు రక్షించేందుకు పూనుకోవటమే దానికి ఒక ఉదాహరణ అంటూ న్యాయమైన యుద్ధాలను సమర్థించిన వెయ్యి సంవత్సరాల చరిత్ర ఉందంటూ ఇరాన్‌పై దాడులను వాన్స్ సమర్థించాడు. ప్రపంచీకరణ, సరఫరా వ్యవస్థలపై పరస్పరం ఆధారపడుతున్న ప్రపంచ ఆర్థిక వ్యవస్థ కొనసాగుతున్నంత కాలం ఆర్థిక యుద్ధాల్లో గెలిచేవారెవరూ ఉండరని లోకానికి అర్ధమైనా అమెరికా విధాన నిర్ణేతలకు ఇంకా తలకెక్కలేదు. ఇదే డోనాల్డ్ ట్రంప్ 2018లో చైనా మీద ప్రారంభించిన ఆర్థిక పోరును తరువాత జో బైడెన్ కొనసాగించాడు, తిరిగి ట్రంప్ అందుకున్నాడు, అయినప్పటికీ చైనాను లొంగదీసుకోలేకపోయారు. కొద్దిరోజుల్లోనే ఇరాన్‌ను ఓడించి తన ఘనతను చైనాలో ప్రదర్శించాలని తపన పడిన ట్రంప్ గత నెలాఖరులో తన పర్యటనను వాయిదా వేసుకున్నాడు. మే నెల రెండవ వారంలో అక్కడకు వెళుతూ మిమ్మల్ని కూడా ఎలా ఇబ్బంది పెట్టగలనో చూడండి అని చెప్పేందుకు హోర్ముజ్ జలసంధి దిగ్బంధనానికి పూనుకున్నాడు.

# నవయుగ వైతాళికుడు వీరేశలింగం



తెలుగులో తొలి నవల రచనకు నాంది పలికిన గొప్ప కవి ఆయన. మొదటి స్వీయ చరిత్ర రాసిన మహోన్నత వ్యక్తి ఆయనే. తెలుగులో తొలి ప్రహసనం వ్రాసింది కూడా ఆయనే. మొట్ట మొదటి వితంతు వివాహం జరిపించిన గొప్పతనం ఆయనదే. ఆయనే నవయుగ వైతాళికుడిగా ప్రఖ్యాత గాంచిన కందుకూరి వీరేశలింగం పంతులు. బాల్యవివాహాల రద్దుకోసం ఉద్యమించిన మహోన్నతుడు, గొప్ప సంఘ సంస్కర్త. మూఢ నమ్మకాలపై యుద్ధం ప్రకటించిన బహుముఖ ప్రజ్ఞాశాలి కందుకూరి వీరేశలింగం పంతులు 1848 ఏప్రిల్ 16 రాజమండ్రిలో జన్మించారు. బ్రిటిష్ హయాంలో బాల్య వివాహాలను నిరసిస్తూ ఆయన పెద్ద ఎత్తున ఉద్యమమే నిర్వహించారు. దీంతోపాటు అనేక సంఘ సంస్కరణలకు పాటు పడ్డారు. సామాజిక దురాచారాల నిర్మూలన కోసం నిరుప మానంగా కృషి చేశారు. ఆధునికాంధ్ర సమాజ పితామహుడిగా కీర్తి గడించిన కందుకూరి, బాల్య వివాహాలు రద్దు కోసం ఉద్యమిస్తూనే .. వితంతు వివాహాలు జరిపించాలని కోరేవారు. దేశంలో మొదటి వితంతు వివాహం జరిపింది ఆయనే. సాహితీ వ్యాసంగంలోనూ విశేషంగా కృషిచేశారు కందుకూరి వీరేశలింగం పంతులు. బహుముఖ ప్రజాశాలి అయిన కందుకూరి. మొట్టమొదటి సహవిద్యా పాఠశాలను కూడా ప్రారంభించారు. తెలుగులో తొలి నవల వ్రాసింది. మొదటి స్వీయ చరిత్ర రాసింది కూడా ఆయనే. అంతేగాక తొలి ప్రహసనం కూడా కందుకూరి చేతినుంచి జాలువారింది. కందుకూరి జయంతిని నాటకరంగ దినోత్సవంగా జరుపుకుంటారు. జాతికి నవయుగ వైతాళికుడు, సంఘ సంస్కర్త, మన తెలుగు జాతి గర్వించదగ్గ మహోన్నత వ్యక్తి . సంఘ సంస్కరణకు, సామాజిక దురాచారాల నిర్మూలనకు, తెలుగు సాహితీ వ్యాసంగంలోనూ నిరుపమానమైన కృషి చేసిన బహుముఖ ప్రజ్ఞాశాలి. యుగకర్త గా, హేతువాదిగా ప్రసిద్ధి పొందిన ఆయనకు గద్య తిక్కన అనే బిరుదు ఉంది. ఒక వ్యక్తిగా, సంఘసంస్కర్తగా, రచయితగా అనేక విషయాలలో ఆంధ్రులకు ఆయన ఆద్యుడు, ఆరాధ్యుడు. తెలుగు కవుల జీవిత చరిత్ర రాసిన మొదటి వ్యక్తి. విజ్ఞాన శాస్త్ర గ్రంథాలను తెలుగులోకి అనువదించిన తొలి తెలుగు రచయిత. ఆంధ్ర దేశంలో బ్రహ్మ సమాజం స్థాపకులు. యువజన సంఘాల స్థాపన కూడా ఆయనతోనే మొదలయింది. సమాజ సేవ కొరకు హితకారిణి అనే ధర్మ సంస్థను స్థాపించి, తన యావదాస్తిని దానికి ఇచ్చేశారు. 25 సంవత్సరాల పాటు రాజమండ్రిలో తెలుగు పండితుడిగా పనిచేసి, మద్రాసు ప్రెసిడెన్సీ కళాశాలలో తెలుగు పండితుడిగా ఐదేళ్ళు పని చేసారు. తాము నమ్మిన సత్యాన్ని, సిద్ధాంతాన్ని తు.చ. తప్పకుండా పాటించిన ఆదర్శ వ్యక్తి. యుగకర్త గా ప్రసిద్ధి పొందిన ఆయనకు గద్య తిక్కన అనే బిరుదు ఉంది. ఆంధ్ర సమాజాన్ని సంస్కరణాల బాట పట్టించిన సంస్కర్త, వీరేశలింగం. ఆయన చేసిన ఇతర సంస్కరణా కార్యక్రమాలొక ఎత్తు, వితంతు పునర్వివాహాలొక ఎత్తు. అప్పటి సమాజంలో బాల్యంలోనే ఆడపిల్లలకు పెళ్ళిళ్ళు చేసేవారు. కాపురాలకు పోకముందే భర్తలు చనిపోయి, వితంతువులై, అనేక కష్టనష్టాలు ఎదుర్కొనే వారు. దీనిని రూపుమాపేందుకు వితంతు పునర్వివాహాలు జరిపించాలని విస్తృత ప్రచారం చేసారు. వీరేశలింగం హేతువాది. ఆయన జీవితం సంఘసంస్కరణ, సాహిత్య కృషి రెండింటితో పెనవేసుకు పోయింది. ప్రభుత్వంలోని అవినీతిని ఏవగించుకుని ప్రభుత్వ ఉద్యోగ ప్రయత్నాన్ని, అబద్ధాలు ఆడక తప్పదని న్యాయవాద వృత్తిని వదులుకున్న వ్యక్తి అటువంటి దురాచారాలపై ధ్వజమెత్తి, తన సంస్కరణా భిలాషను నిరూపించుకున్నారు. ఉన్నత విద్యానంతరం వీరేశలింగం అధ్యాపక వృత్తిని చేపట్టారు. రాజమండ్రి, కోరంగి, ధవళేశ్వరం, మద్రాసులలోని పాఠశాలల్లో పని చేశారు. అధ్యాపకుడిగా పనిచేస్తుండడంతో 'పంతులు'గారని, వీరేశలింగం పంతులుగారని ప్రాచుర్యం పొందారు. సామాజిక రుగ్మతలను రూపుమాపడానికి 1876లో ఉపాధ్యావృత్తి నుండి జర్నలిస్టుగా మారి 'వివేకవర్ధిని' అనే మాసపత్రికను ప్రారంభించారు. మొదట ఈ పత్రిక మద్రాసు నుండి వచ్చేది. తర్వాత కొంతమంది స్నేహితులతో కలిసి, రాజమండ్రి లోనే సొంత ప్రింటింగ్ ప్రెస్ ఏర్పాటు చేసుకుని అక్కడి నుంచి పత్రికను నిర్వహించారు.ఆ రోజుల్లోనే లంచగొండితనం, మూఢ నమ్మకాలు, బాల్య వివాహాలు? ఇలా ఎన్నో అన్యాయాలు సమాజంలో జరుగుతుండేవి. వాటిపైకి తన పత్రిక 'వివేకవర్ధిని'ని ఆయన ఎక్కుపెట్టారు. ఉపన్యాసాలకే పరిమితం కాకుండా ప్రత్యక్షంగా, ఆచరణాత్మకంగా సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. తొలి వితంతు పునర్వివాహాన్ని 11 డిసెంబర్ 1881న తన ఇంట్లోనే జరిపించారు. నవల, వ్యాసం, ఉపన్యాసం, విమర్శ వంటి ప్రక్రియలకు ఆద్యులు. తెలుగులో వచ్చిన తొలి సాంఘిక నవల 'రాజశేఖర చరిత్ర' (1878) పంతులు గారు రాసిందే. సంఘసేవలో వీరేశలింగం ఎంత కృషి చేసారో, సాహిత్యం లోనూ అంతే కృషి జరిపారు. చదువుకునే రోజుల్లోనే రెండు శతకాలు రాసాడు. పత్రికలకు వ్యాసాలు రాస్తూ ఉండేవారు. వివేకవర్ధనిలో సులభశైలిలో రచనలు చేసేవారు. వ్యావహారిక భాషలో రచనలు చేసిన ప్రథమ రచయితలలో ఆయన ఒకరు. తెలుగు, సంస్కృతం, ఇంగ్లీషు భాషల్లో అద్వితీయ ప్రతిభ కలవారు కందుకూరి. ఆయన 130కి పైగా గ్రంధాలు రాసాడు. అన్ని గ్రంధాలు రాసిన వారు తెలుగులో అరుదు. సాంఘిక దురాచారాలను సంభాషణాత్మకంగా, వినోదాత్మకంగా విమర్శించే ప్రహసనాల వంటి ప్రయోగానికి వీరేశలింగమే ఆద్యుడు.ఆంధ్ర సమాజాన్ని సంస్కరణల బాట పట్టించిన సంస్కర్త, వీరేశలింగం 1919 మే 27 న మరణించారు. వీరేశలింగం గొప్ప సంస్కర్తే కాదు, గొప్ప కవి, రచయిత. తెలుగు సాహిత్యంలో ఆయన స్పృశించని సాహితీ ప్రక్రియ లేదు. ఆయన రచనలు, కవిత్వాల్లో కూడా అభ్యుదయ భావాలు నిండి ఉండేవి. తెలుగు సాహిత్యంలో ఆయనకు సమున్నతమైన స్థానం ఉంది. నవలలు, కథలు, వ్యాసాలు అన్ని రకాల సాహితీ ప్రక్రియల్లో వీరేశలింగం గారు తన దైన ముద్ర వేశారు. తెలుగు సాహిత్యం ఉన్నంత వరకూ వీరేశలింగం ఉంటారు. సంస్కరణోద్యమం ఉన్నంత వరకూ ఆయన పేరు చిరస్థాయిలో నిలుస్తుంది. ఆయన వ్యక్తి కాదు,గొప్ప వ్యవస్థ అనేది నూటికి నూరుపాళ్లు నిజం.

# దేశాధ్యక్షుడు అయిన తత్వవేత్త



డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ (సెప్టెంబర్ 5, 1888 ? ఏప్రిల్ 17, 1975) భారత దేశపు మొట్ట మొదటి ఉప రాష్ట్రపతి, రెండవ రాష్ట్రపతి. భారతీయ తాత్విక చింతనలో పాశ్చాత్య తత్వాన్ని ప్రవేశ పెట్టారని పేరెన్నిక గన్న మహా మహోపాధ్యాయుడు. రెండు పర్యాయాలు ఉప రాష్ట్రపతి పదవి చేపట్టి, తరువాత రాష్ట్రపతిగా ఒక పర్యాయం పదవిని చేపట్టి, భారత దేశపు అత్యంత క్లిష్టకాలంలో (చైనా, పాకిస్తాన్లతో యుద్ధ సమయం) నాటి ప్రధానులకు మార్గనిర్దేశం చేశారు. మహా మేధావిగా, గొప్పవ్యక్తిగా, గొప్ప గ్రంథకర్తగా, తత్వవేత్తగా, ప్రపంచ దేశాల మన్ననను అందుకున్న రాధాకృష్ణన్ భారతీయ మహర్షుల కోవకు చెందిన వారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ సెప్టెంబర్ 5– 1888న మద్రాసుకు ఈశాన్యంగా 64 కి.మీల దూరమున ఉన్న తిరుత్తణిలో తమిళ నాడుకు వలస వెళ్లిన తెలుగు దంపతులు అయిన సర్వేపల్లి వీరస్వామి, సీతమ్మ దంపతులకు జన్మించారు. వీరాస్వామి ఒక జమిందారీలో తహసిల్దార్. వారి మాతృభాష తెలుగు. సర్వేపల్లి బాల్యము, విద్యా భ్యాసము ఎక్కువగా తిరుత్తణి, తిరుపతిలోనే గడిచి పోయాయి. ప్రాథమిక విద్య తిరుత్తణిలో సాగింది. తిరుపతి, నెల్లూరు, మద్రాసు క్రిస్టియన్ కాలేజీ మున్నగు చోట్ల చదివి ఎం.ఏ పట్టా పొందారు. బాల్యం నుండి అసాధారణమైన తెలివి తేటలు కలవారాయన. 21 సంవత్సరాలైనా దాటని వయసులో ఆయన మద్రాసు ప్రెసిడెన్సీ కాలేజీలో ప్రొఫెసర్ అయ్యారు. తత్వశాస్త్రంలో ఆయన ప్రతిభను తెలుసుకుని, మైసూరు విశ్వ విద్యాలయం ఉపకులపతి హెచ్.వి.నంజుండయ్య ఆయనను పిలిపించి ప్రొఫెసర్ గా నియమించారు. ఆయన ఉపన్యాసాలను ఎంతో శ్రద్ధగా వినేవారు విద్యార్థులు. కలకత్తా విశ్వ విద్యాలయంలో ఆచార్య పదవి చేపట్టమని, డా. అశుతోష్ ముఖర్జీ, రవీంద్రనాథ టాగూర్‌లు కోరారు. దాంతో అతను కలకత్తా వెళ్ళారు. కలకత్తా విశ్వ విద్యాలయంలో ఆచార్యుడుగా వున్నప్పుడు అతను 'భారతీయ తత్వశాస్త్రం' అన్న గ్రంథం వ్రాశారు. ఆ గ్రంథం విదేశీ పండితుల ప్రశంస లందుకున్నది. 1931లో డా. సి.ఆర్.రెడ్డి గారి తర్వాత రాధాకృష్ణన్ ఆంధ్ర విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సిలర్‌గా పనిచేశారు. అప్పట్లో డా. రాధాకృష్ణన్ పిలుపును అనుసరించి ప్రొఫెసర్ హిరేన్ ముఖర్జీ, హుమయూన్ కబీర్ వంటి మేధావులు ఆంధ్ర విశ్వ విద్యాలయంలో ప్రొఫెసర్లుగా పనిచేశారు. 1931లోనే రాధాకృష్ణన్ "లీగ్ ఆఫ్ నేషన్స్ 'ఇంటలెక్చ్యుయల్ కో–ఆపరేషన్ కమిటి'" సభ్యులుగా ఎన్నుకోబడినారు. 1936లో ఆక్స్‌ఫర్డ్ యూనివర్శిటీలో ప్రాచ్య మతాల గౌరవ అధ్యాపకునిగా అయినారు. చైనా, అమెరికా దేశాల్లో పర్యటించి పెక్కు ప్రసంగాలు చేశారు. 1946లో ఏర్పడిన భారత రాజ్యాంగ పరిషత్ సభ్యులు అయినారు. 1947 ఆగస్టు 14–15తేదీన మధ్య రాత్రి 'స్వాతంత్ర్యోదయం' సందర్భాన రాధాకృష్ణన్ చేసిన ప్రసంగం సభ్యులను ఎంతో ఉత్తేజ పరిచింది. 1949లో భారత దేశంలో ఉన్నత విద్యా సంస్కరణలు ప్రవేశపెట్టాలి అన్న లక్ష్యంతో ప్రభుత్వం ఒక కమిటి నియమించింది. దానికి అధ్యక్షుడు డా. రాధాకృష్ణననే. డా.రాధాకృష్ణన్, ప్రధాని నెహ్రూ కోరిక మేరకు 1952–62 వరకు భారత ఉప రాష్ట్రపతిగా పనిచేశారు. రాధాకృష్ణన్ రాష్ట్రపతిగా ఉన్నప్పుడు ఆయన శిష్యులు, అభిమానులు పుట్టిన రోజును ఘనంగా చేస్తామని కోరగా, దానికి బదులు ఆ రోజును ఉపాధ్యాయ దినోత్సవంగా చేయాలని అతను కోరారట. ఆరోజు నుంచే ఆయన పుట్టినరోజును "ఉపాధ్యాయ దినోత్సవం"గా జరుపుకోవడం ఆనవాయితీగా మారింది. రాధాకృష్ణన్ ది చాలాపేద కుటుంబం. ఉన్నత విద్య చదివించే స్తోమత లేదని తండ్రి వీరాస్వామి కొడుకును పూజారి వృత్తి చేయ మన్నారు. కానీ రాధాకృష్ణన్‌కు చదువంటే ప్రాణం. అందుకే ఉన్నత పాఠశాల చదువుకోసం తిరుపతి లోని మిషనరీ పాఠశాలలో చేరారు. ఇక అప్పటినుంచీ చదువంతా ఉపకార వేతనాల తోనే సాగి పోయింది. భోజనం చేసేందుకు అరిటాకు కూడా కొనలేని పరిస్థితుల్లో అతను నేలను శుభ్ర పరచుకొని భోజనం చేసిన సందర్భాలు కూడా ఉన్నాయి. రాష్ట్రపతిగా ఉన్నప్పుడు వచ్చే వేతనంలో కేవలం 25 శాతం తీసుకుని మిగతాది ప్రధాన మంత్రి సహాయ నిధికి తిరిగి యిచ్చేవారు. ఆయన దృష్టిలో తత్వము అనేది జీవితాన్ని అర్థం చేసు కోవటానికి ఒక మార్గము, భారతీయ తత్వమును అర్థం చేసు కోవటం అనేది ఒక సాంస్కృతిక చికిత్సగా భావించే వారు. భారతీయ ఆలోచనా దృక్పధాన్ని పాశ్చాత్య పరిభాషలో చెప్పి, అందులో వివేకము, తర్కము ఇమిడి ఉన్నాయని చూపించి, భారతీయ తాత్విక చింతన ఏమాత్రం తక్కువ కాదని నిరూపించారు. మద్రాసు ప్రెసిడెన్సీ కళాశాలలో తాత్విక శాస్త్ర ఉపన్యాసకుడిగా, ఉప ప్రాధ్యాపకుడిగా, ప్రాధ్యాపకుడిగా వివిధ పదవులను అలంక రించారు. 1918 నుండి 1921 వరకు మైసూరు విశ్వ విద్యాలయంలో తత్వశాస్త్ర ప్రాధ్యాపకుడిగా (ప్రొఫెసర్) పని చేసారు. 1921లో, అప్పటి భారతదేశం లోని కలకత్తా విశ్వ విద్యాలయంలో ముఖ్య తాత్విక పీఠమైన, కింగ్ జార్జ్ 5 చెయిర్ ఆఫ్ మెంటల్ అండ్ మోరల్ సైన్స్ కు రాధాకృష్ణన్‌ను నియమించారు. 1926 జూన్‌లో బ్రిటనులో జరిగిన విశ్వ విద్యాలయాల కాంగ్రెసులో కలకత్తా విశ్వ విద్యాలయానికి ప్రాతినిధ్యం వహించారు. తరువాత ప్రపంచ ప్రఖ్యాత హార్వర్డు విశ్వవిద్యాలయం నిర్వహించే అంతర్జాతీయ తాత్విక కాంగ్రెస్ లో సెప్టెంబర్ 1926లో కూడా కలకత్తా విశ్వ విద్యాలయానికి ప్రాతినిధ్యం వహించారు. 1931 నుండి 1936 వరకు ఆంధ్ర విశ్వ విద్యాలయానికి ఉపకులపతి (వైస్ ఛాన్సలర్)గా పని చేసారు. 1936లో, స్పాల్డింగ్ ప్రొఫెసర్ ఆఫ్ ఈస్ట్రన్ రిలీజియన్స్ అండ్ ఎథిక్స్ అనే పీఠంలో ఆక్స్‌ఫర్డు విశ్వ విద్యాలయంలో 1952లో భారతదేశ ఉప రాష్ట్రపతి పదవిని అలంకరించే వరకు కొన సాగారు. 1939 నుండి 1948 వరకు బెనారస్ హిందూ విశ్వ విద్యాలయానికి ఉపకులపతి (వైస్ ఛాన్సలర్)గా, 1949 నుండి 1952 వరకు రష్యాలో భారత రాయబారిగా పని చేసారు. 1946 నుండి 1950 వరకు పలుమార్లు భారతదేశం తరుపున యునెస్కో సభ్య బృందానికి అధ్యక్షత వహించారు. 1948లో విశ్వ విద్యాలయాల విద్యా కమిషనుకు అధ్యక్షుడిగా భారత ప్రభుత్వంచే నియమింప బడ్డారు. 1948లో యునెస్కో కార్యనిర్వాహక బృందానికి అధ్యక్షుడిగా ఉన్నారు. 1952లో యునెస్కో అధ్యక్షునిగా ఎంపిక అయ్యాడు. 1962లో బ్రిటీషు ఎకాడమీకి గౌరవ సభ్యునిగా ఎన్నుకో బడ్డారు. 1931లో బ్రిటీషు ప్రభుత్వం వారు ఇచ్చే ప్రతిష్ఠాత్మక "సర్" బిరుదు ఆయనను వరించింది. 1954లో మానవ సమాజానికి ఆయన చేసిన కృషికి గుర్తింపుగా భారత దేశంలోని అత్యంత ప్రతిష్ఠాత్మకమైన "భారతరత్న" బిరుదు పొందారు. 1961లో జర్మనీ పుస్తక సదస్సు యొక్క శాంతి బహుమానం పొందారు. 1963 జూన్ 12న బకింగ్ హామ్ ప్యాలెస్ లోని ఆర్డర్ ఆఫ్ మెరిట్‌కి గౌరవ సభ్యునిగా ఎన్నుకో బడ్డారు. ప్రపంచ ప్రఖ్యాత విశ్వ విద్యాలయాలయిన ఆక్స్‌ఫర్డు, కేంబ్రిడ్జి, మొదలయిన వాటి నుండి వందకు పైగా గౌరవ పురస్కారాలు, డాక్టరేటులు సంపాదించారు.

# మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోటా కల్పించాలి..

పద్మశాలి సంఘం డిమాండ్

**మంచిర్యాల,ఏప్రిల్ 16(సూర్యరేఖ)** మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీ మహిళలకు ప్రత్యేక సబ్ కోటా కల్పించాలని పద్మశాలి సంఘం నేతలు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో జిల్లా శ్రీభక్త మార్కండేయ పద్మశాలి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఈ మేరకు తీర్మానం చేశారు.పార్లమెంట్‌లో ప్రవేశపెట్టబోయే33 శాతం మహిళా రిజర్వేషన్ బిల్లులో దేశంలోని మెజారిటీ బీసీ మహిళలకు కనీసం16.5శాతం సబ్ కోటా ఇవ్వాలని వారు కోరారు.2011 జనాభా లెక్కల ఆధారంగా కాకుండా,తాజా జనగణన, కులగణన పూర్తయ్యే వరకు ఈ బిల్లును ప్రవేశపెట్టడం సమంజసం కాదని అభిప్రాయపడ్డారు.డిలిమిటేషన్ ప్రక్రియ,మహిళా రిజర్వేషన్ పేరుతో బీసీలను రాజకీయంగా అణచివేయాలని కేంద్రంలోని బీజేపీ, ఎన్డీఏ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని ఆరోపించారు. స్థానిక సంస్థల్లో అమలవుతున్న విధంగా చట్టసభల్లో కూడా బీసీ మహిళలకు ఉపకోటా అమలు చేయాలని బిల్లును ప్రవేశపెడుతున్నారని,బీసీ వర్గాలకు అన్యాయం జరుగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.బీసీ మహిళలకు రిజర్వేషన్లు లేకుండా బిల్లును ప్రవేశపెడితే వ్యతిరేకించాలని అన్ని జాతీయ, ప్రాంతీయ పార్టీలకు విజ్ఞప్తి చేశారు.దేశ జనాభాలో మెజారిటీగా ఉన్న బీసీలకు రాజకీయ అవకాశాలు



కల్పించకుండా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని విమర్శించారు.బీసీ మహిళలకు సబ్ కోటా కల్పించని పక్షంలో రాబోయే ఎన్నికల్లో ఓటు ద్వారా తగిన సమాధానం ఇస్తామని హెచ్చరించారు.ఈ సందర్భంగా బీసీ వర్గాల ప్రజలు రాజకీయాలకు అతీతంగా ఏకమై తమ హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక,శ్రీభక్త మార్కండేయ పద్మశాలి స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు గజేలి వెంకటయ్య,ఉపాధ్యక్షులు బూర్ల జ్ఞాని,కార్యదర్శి అడిచర్ల రాజేశం,నాయకులు గోపతి లక్ష్మణ్,అంకం చంద్రయ్య,బి.దామోదర్,ఎం.సత్యనారాయణ, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వీధికుక్కల దాడులకు ప్రాణాలు కోల్పోతున్న సామాన్యులు

రోజురోజుకు పెరుగుతున్న కుక్కల దాడులు

అధికారుల చర్యలు శూన్యం

సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చిన జంతు ప్రేమికుల అడ్డంకులతో అధికారులు వెనుకడుగు

జంతు ప్రేమికులకు కుక్కలపై ఉన్న ప్రేమ,అభిమానాలు మనుషులపై లేవా

**ఆదిలాబాద్,ఏప్రిల్16(సూర్యరేఖ):** మంచిర్యాల జిల్లా జన్నారం మండలం చింతలపల్లి గ్రామంలో బుధవారం వీధికుక్కల దాడిలో నలుగురు గాయాల పాలయ్యారు.గట్టు రాజయ్య అనే వ్యక్తితో పాటు గర్భిణీ స్త్రీ,రెండు సంవత్సరాల బాలుడితో పాటు నలుగురు కుక్క కాటుకు గురయ్యారు.వీరు తీవ్ర గాయాలపాలు కావడం తో స్థానిక ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లగా వారిని మంచిర్యాల్ ఆసుపత్రికి రేఫర్ చేసినట్లు సమాచారం.ఇంత జరుగుతున్నా కుక్కల దాడులు,కోతుల దాడులు ప్రతిరోజు



పత్రికలలో వస్తున్నా అధికారులు మాత్రం వాటిపై చర్యలు తీసుకోవడంలో వెనుకడుగు వేస్తున్నారు.దీనికి కారణం అధికారులు చర్యలు తీసుకోవడానికి ముందుకు వస్తే జంతు ప్రేమికులు వారిని అడ్డుకుంటున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. సుప్రీంకోర్టు కుక్కలపై చర్యలు తీసుకోవాలని ఆదేశించినప్పటికీ సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవడానికి సిద్ధమవుతుండగా జంతు ప్రేమికులు వారికి అడ్డంకులుగా మారుతున్నారు.స్థానిక ప్రజలు మాత్రం ఈ జంతు ప్రేమికులకు కుక్కలపై ఉన్న అభిమానం మనుషులపై లేదా మనుషుల కంటే వీరు జంతువులను కుక్కలను ఎక్కువ ప్రేమిస్తున్నారా ఇది ఇలాగే కొనసాగితే గ్రామాల్లో ప్రజల పరిస్థితులు ఏమిటి అని వారు ఆగ్రహానికి గురవుతు న్నారు.ఇప్పటికైనా జంతు ప్రేమికులు ప్రజల కష్టాలను అర్థం చేసుకొని అధికారులకు సహాయ పడాలని లేనిపక్షంలో కుక్కల,కోతుల దాడులలో గాయాలపాలై ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళనకు గురవుతున్నారు.ఇది ఇలాగే కొనసాగితే తిరుగుబాటు తప్పదని వారు హెచ్చరిస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారుల స్పందన ఎలా ఉంటదో వేచి చూడవలసి ఉంది.

## లిటిల్ ఫ్లవర్ పాఠశాల 10వ తరగతి సీబీఎస్ఈ ఫలితాల్లో ఘన విజయం..

**ఉప్పల్,ఏప్రిల్16(సూర్యరేఖ)** ఇటీవల విడుదలైన పదో తరగతి సీబీఎస్ఈ (సిబిఎస్ఈ)ఫలితాల్లో లిటిల్ ఫ్లవర్ పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి ఘన విజయం సాధిం చారు.ఈ ఏడాది పాం ఠశాల తరపున పరీక్షలకు మొత్తం 150మంది విద్యార్థులు హాజరుకాగా 100 శాతం ఉత్తీర్ణత



సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకువచ్చారు.కుమారి బి.అద్వితీయ 96శాతం ఉత్తీర్ణత సాధించి పాఠశాలలో అగ్రస్థానంలో నిలిచింది.అలాగే జె.శ్రీతన్ రెడ్డి 96శాతం,టి.రిషిక్ రెడ్డి95శాతం,జి.శివసాయి 95శాతం, ఉత్తీర్ణత సాధించి ఘన విజయాన్ని కైవసం చేసుకున్నారు.మొత్తం 33మంది విద్యార్థులు 90శాతం కంటే ఎక్కువ ఉత్తీర్ణత సాధించడం విశేషం.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రెవరెండ్ బ్రదర్ జోసఫ్ మాట్లాడుతూ....విద్యార్థుల కఠోరశ్రమ,ఉపాధ్యాయుల ప్రత్యేక శిక్షణ మరియు తల్లిదండ్రుల సహకారం వల్లే ఈ విజయం సాధ్యమైందని కొనియాడారు.విద్యార్థులందరికీ పాఠశాల యాజమాన్యం తరపున అభినందనలు తెలియజేశారు.

## 99రోజుల ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక సమీక్ష సమావేశం.

41పంచాయతీల సమస్యలపై అధికారులతో సమగ్ర చర్చ..



**కారేపల్లి,ఏప్రిల్ 16(సూర్యరేఖ)** సింగరేణి మండలం పరిధిలోని వైయస్సార్ గార్డెన్‌లో గురువారం నిర్వహించిన 99రోజుల ప్రజాపాలన- ప్రగతిప్రణాళిక సమీక్ష సమావేశం విశేష ప్రాధాన్యత సంతరించుకుంది.మండలంలోని వివిధ శాఖల అధికారులు,ప్రజాప్రతినిధులు ఒకే వేదికపై సమావేశమై గ్రామ స్థాయి సమస్యలపై సమగ్రంగా చర్చించారు.ఈ సమావేశానికి ఎమ్మార్వో ఓరుగంటి వెంకటేశ్వర్లు,ఎంపీడీవో పొన్నూరు శ్రీనివాసరావు, ఎంఈవో దుగ్గిరాల జయరాజు,ఏఓ భట్టు అశోక్ కుమార్,డాక్టర్ మోహన్,ఐకేపీ అధికారి పీడమర్తి వెంకటేశ్వర్లు,దయామణి తదితరులు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో భాగంగా మండలంలోని అన్ని శాఖల పనితీరును సమీక్షిస్తూ, ప్రజలకు అందుతున్న సేవలపై విశ్లేషణ చేపట్టారు.ముఖ్యంగా,సింగరేణి మండలంలోని41 గ్రామపంచాయతీల పరిధిలో ఉన్న వివిధ సమస్యలను మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు భూక్య రంజిత్ కుమార్,సమావేశంలో మాట్లాడుతూ...ప్రతి గ్రామ పంచాయతీలో ఎదురవుతున్న తాగునీటి కొరత,రోడ్ల దుస్థితి, పారిశుద్ధ్యం,విద్య,ఆరోగ్య సంబంధిత సమస్యలను అధికారులు దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలపై స్పందించిన అధికారులు,వాటిని దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేసి,గ్రామ స్థాయిలో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనే దిశగా సూచనలు ఇచ్చారు.ఈ సందర్భంగా మాట్లాడిన ప్రజాప్రతినిధులు,"ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఈ ప్రణాళిక అమలు కావాలి.అధికారులు తక్షణ చర్యలు తీసుకుని గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉండాలని కోరారు.ఈ సమావేశం ద్వారా మండలంలోని సమస్యలు ఒకే వేదికపై చర్చకు రావడం,వాటి పరిష్కారానికి చర్యలు ప్రారంభమవడం ప్రజల్లో ఆశాజనక వాతావరణాన్ని నెలకొల్పింది.

## మల్లాపూర్ డివిజన్ లో కాంగ్రెస్ నేతల బస్తీ బాట

సమస్యల పరిష్కారం కోసమే బస్తీ బాట..

నెమలి అనిల్ కుమార్



**ఉప్పల్,ఏప్రిల్16(సూర్యరేఖ)** మల్లాపూర్ డివిజన్‌లో ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ బస్తీ బాట కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నాయకులు నెమలి అనిల్ కుమార్ తెలిపారు.కార్యక్రమంలో భాగంగా మల్లాపూర్ వాటర్ వర్క్స్ ఏఈ.రోహిత్ తో కలిసి అన్నపూర్ణకాలనీ,ఎన్‌టీఆర్ నగర్ కాలనీ, జయశంకర్ కాలనీలను సందర్శించారు.ఈ సందర్భంగా తాగునీటి తక్కువ ఒత్తిడి, సీవరేజ్, డ్రైనేజీ సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించిన నెమలి అనిల్ కుమార్ స్థానిక ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.వెంటనే సమస్యల పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారం, మెరుగైన మౌలిక వసతుల కల్పన కోసం నిరంతరం కృషి చేస్తానని నెమలి అనిల్ కుమార్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ జనరల్ సెక్రటరీ తాండ్ర శ్రీకాంత్ రెడ్డి,సీనియర్ నాయకులు మక్తాల బాలరాజ్ గౌడ్,ఉండం శ్రీనివాస్,కొయలకొండ రాజేష్,నిక్కి గౌడ్, లక్ష్మీపతి,సురేష్, అన్వర్ పఠాన్,పాషా,రషీద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎండాకాలంలో తగిన జాగ్రత్తలు తీసుకోండి..

మండల వైద్యాధికారి వంశీకృష్ణ



**చెన్నూర్,ఏప్రిల్16(సూర్యరేఖ)** భీమారం మరియు మండల చుట్టుపక్కల గల గ్రామాల ప్రజలు పెరుగుతున్న ఉష్ణోగ్రతల దృశ్య ఎవరు బయటికి రాకూడదని,ఒకవేళ తప్పనిసరిగా వచ్చిన గొడుగు గాని తలపై తెల్లని వస్త్రములు, టోపీ ధరించాలి..అదేవిధంగా కొబ్బరి నీళ్లు, మజ్జిగ,నీరు ఎక్కువ మొత్తంలో తీసుకోవాలని తెలిపారు.శీతల పానీయలు తీసుకోవద్దని వాటిలో షుగర్ ఎక్కువ మొత్తంలో ఉండి ఆరోగ్యం చెడిపోతుందని, అదేవిదంగా ఉదయం 10:00నుండి సాయంత్రం ఐదు గంటల వరకు అధిక ఉష్ణోగ్రతలు ఉన్నందున వడదెబ్బ తగిలే అవకాశం ఉంది.కాబట్టి ప్రజలు ఎవరు బయటకు రావొద్దని సూచించారు.ఒకవేళ వడ దెబ్బ తగిలినట్టు అయితే అతని ఓఆర్ఎస్ త్రాగించవలెనని అనంతరం సమీపంలోని హాస్పటల్ నందు చేర్పించాలని తెలిపారు.

## ఉప్పల్ ప్రెస్ క్లబ్(పిడఈ)డైరీ ఆవిష్కరణకు పరమేశ్వర్ రెడ్డి కి ఆహ్వానం..



**ఉప్పల్,ఏప్రిల్16(సూర్యరేఖ)** ఉప్పల్ ప్రెస్ క్లబ్ (పి డఈ )డైరీ ఆవిష్కరణ ఈనెల 19వ తేదీన ఉప్పల్ భగాయత్ లోని శ్రీరస్తు కన్వెన్షన్ లో ఉదయం10 గంటలకు జరిగే కార్యక్రమానికి ప్రెస్ క్లబ్(పి డఈ )అధ్యక్షులు వడ్డేపల్లి కిషోర్ ఆధ్వర్యంలో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డికి బుధవారం ఉదయం ఆయన నివాసంలో కలిసి ప్రెస్ క్లబ్ ప్రతినిధులు ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ...ఉప్పల్ ప్రెస్ క్లబ్ ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందజేస్తానని హామీ ఇచ్చారు.క్లబ్ ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలకు సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రకటించారు .ఉప్పల్ చరిత్రలో మొదటిసారిగా ఉప్పల్ ప్రెస్ క్లబ్(ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా) ఏర్పడి డైరీ తీయడం అభినందనీయమన్నారు.మీ క్లబ్బుకు అన్ని వర్గాల మద్దతు ఉంటుందని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## అభ్యాస్ అకాడమీ ఒలంపియాడ్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన గర్రెపల్లి భవ్యశ్రీ..



**చెన్నూర్,ఏప్రిల్16(సూర్యరేఖ)** భీమారంకి చెందిన గర్రెపల్లి సత్యనారాయణ కుమార్తె,గర్రెపల్లి భవ్యశ్రీ అభ్యాస్ అకాడమీ వారు నిర్వహించే ఒలంపియాడ్ పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచారు .తెలంగాణలో అభ్యాస్ అకాడమీ వారు ఒలింపియాడ్ టాపర్లు మరియు పాఠశాలలను సత్కరించేందుకు వార్షిక అభ్యాసోత్సవం అవార్డు వేడుకలను నిర్వహిస్తుంది .ఈ అకాడమీ,ఎన్టిఎస్సి, ఒలంపియాడ్,ఫౌండేషన్ పరీక్షలను నిర్వహిస్తుంది. తెలుగు రాష్ట్రాల్లోని విద్యార్థుల ప్రతిభను గుర్తించి, అవార్డులతో ప్రోత్సహిస్తుంది.ఈ సంవత్సరం నిర్వహించిన 12వ అభ్యాసో స్తావ్ రాష్ట్రస్థాయి అవార్డు.ఫంక్షన్ లో మిమ్స్ పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్న భీమారంకు చెందిన భవ్య శ్రీఉత్తమ ప్రతిభ ప్రదర్శించినందుకు ప్రశంసా పత్రము అవార్డుతో సత్కరించారు.

## ఉప్పల్ డివిజన్ ఎస్సీ మోర్చా అధ్యక్షులుగా భాజా జయరాం నియామకం..



**ఉప్పల్,ఏప్రిల్16(సూర్యరేఖ)** ఉప్పల్ డివిజన్ ఎస్సీ మోర్చా అధ్యక్షులుగా భాజా జయరాంను నియమిస్తూ బిజెపి ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు మారినేని ఫణింద్ర ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా ఎస్సీ మోర్చా అధ్యక్షులుగా ఎన్నికైన జయరాం మాట్లాడుతూ...తనపై నమ్మకం ఉంచి అధిష్టాన వర్గం డివిజన్ ఎస్సీ మోర్చా అధ్యక్షునిగా నియమించినందుకు పార్టీ సీనియర్ నాయకులకు జిల్లా నాయకులకు ప్రత్యేకంగా అభినందన తెలియజేశారు.డివిజన్లో పార్టీ ప్రతిష్ట కోసం పనిచేస్తానని అధిష్టాన వర్గం నిర్ణయించే ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అవసరమైన కార్యక్రమాలు చేపడతానన్నారు.గ్రేటర్ ఎన్నికల సమయానికి డివిజన్లో పార్టీని మరింత బలోపేతం చేయడానికి అవసరమైన కార్యక్రమాలు చేపడతామని వెల్లడించారు.పార్టీ కోసం పనిచేసే ప్రతి నాయకుడిని పార్టీ గుర్తిస్తుందని అనడానికి తన నియామకమే ఒక ఉదాహరణ అని పేర్కొన్నారు బిజెపిలో కుటుంబ పాలన ఉండదని కష్టపడి పని చేసే ప్రతి కార్యకర్తని గుర్తిస్తారని అన్నారు.

# కాలు కింద పెట్టకుండా కారుల్లో తిరిగే జంతు ప్రేమికులకు వీధి కుక్కల దాడి తెలుసా.







వీధి కుక్కల దాడిలో 15రోజులు ప్రాణాలతో పోరాడిన బాలుడు మృతి..

**నాంపల్లి,హైదరాబాద్,ఏప్రిల్ 16(సూర్యరేఖ)** మేము జంతు ప్రేమికులం జంతువులను హింసిస్తే,చంపితే చూస్తూ ఉరుకోము అంటూ ప్రగల్భాలు పలికే వారికీ విష సర్పాలు,వీధి కుక్కలతో సామాన్య మధ్యతరగతి,ప్రజలు పడుతున్న భాధలు ఎలా అర్థం అవుతాయని విష సర్పాలు,వీధి కుక్కలతో దాడిలో కుటుంభం సభ్యులను కోల్పోయిన వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.జంతు ప్రేమికులం అంటూ బీరాలు పలికే వారు,కాలు కింద పెట్టకుండా కారుల్లో తిరిగే జంతు ప్రేమికులకు విష సర్పాలు,వీధి కుక్కల దాదులు ఎలా తెలుస్తాయని ప్రశ్నిస్తున్నారు.

ఉదాహరణకు వీధి కుక్కల దాడిలో 15ఘటన సంచనంగా మారింది.రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండల కేంద్రానికి చెందిన మహేష్ ..సంగీత అనే దంపతుల కుమారుడు ఆదిత్య ఇంటి ముందు ఆడుకుంటుండగా వీధి కుక్కలు ఒక్కసారిగా బాలుడి కాలుపై దారుణంగా దాడి చేయగా వీధి కుక్కల నుండి తప్పించుకోబోయి కిందపడిపోయిన ఆదిత్య తలకు బలమైన గాయమై 15రోజులుగా హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. బాలుడు తల్లి దండ్రులు, కుటుంభం సభ్యులు ఆదిత్యకు మెరుగైన వైద్యం కోసం రూ.10 లక్షలు ఖర్చు చేసినా తమ కొడుకుని కాపాడుకోలేకపోయామని ఆవేదన వ్యక్తం చేసిన బాలుడి తల్లిదండ్రులు అరణ్య రోదన,ఇలాంటివి ఎక్కడో ఓచోట చోటు చేసుకొంటున్నాయి.ఈ ఘటనలకు జంతు ప్రేమికులను,సంబంధిత అధికారులను భాద్యులుగా చేసి సుమోటోగా కేసులు నమోదు చేసి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని బాధితులు,బాధిత కుటుంబాలు కోరుతున్నారు.

## మేము ట్రాఫిక్ రూల్స్ పాటిస్తాం.మరి మీరు.. ఎస్ఐ రాజేష్..





**నిజాంపేట,ఏప్రిల్16(సూర్యరేఖ)**రోడ్డు భద్రత నియమాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఎస్ఐ రాజేష్ స్వయంగా హెల్మెట్ ధరించి బైక్ నడిపి ఆదర్శంగా నిలిచారు.రోడ్డు ప్రమాదాల్లో తలకు గాయాలవ్వడం వల్లే ఎక్కువ మరణాలు సంభవిస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రాణాలను రక్షించుకోవాలని ,ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ప్రమాదాల నిర్మూలనకు సహకరించాలని ఎస్ఐ కోరారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ మురళీధర్, సునీత ,కానిస్టేబుల్ విజయ్,అశోక్,రమేష్,లు ఉన్నారు.

## ఇంటర్ టాపర్ విద్యార్థికి సన్మానం..



**నిజాంపేట,ఏప్రిల్16(సూర్యరేఖ)** మండల పరిధిలోని నందిగామ గ్రామానికి చెందిన ఎంపీసీ ఇంటర్ విద్యార్థి లోకేష్,ఇంటర్మీడియట్ ఫలితాలలో స్టేట్ 4ర్యాంకు సాధించడంతో గ్రామానికి చెందిన యువకులు గురువారం అంబటిలోకేష్ అభినందించి శాలువాతో సన్మానించారు. భవిష్యత్తులో మరిన్ని ఉత్తమ ఫలితాలు సాధించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు గుర్రం కృష్ణగౌడ్,గిరి కుమార్,వడ్ల శ్రీనివాస్ విజయ్ కుమార్,బలిజ ప్రవీణ్,ఉన్నారు.

## బెల్లంపల్లి ప్రజలకు గుడ్ న్యూస్..ముందస్తు ఇంటి పన్నుపై 5శాతం రాయితీ..



**బెల్లంపల్లి,ఏప్రిల్ 16(సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణ ప్రజలకు మున్సిపాలిటీ శుభవార్త తెలియజేసింది. 2026-27ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఇంటి పన్నును ముందుగానే చెల్లిస్తే 5 శాతం రాయితీ పొందవచ్చని మున్సిపల్ కమిషనర్ సంపత్ రెడ్డి తెలిపారు.ప్రభుత్వం అమలు చేస్తున్న 'ఎర్లీ బర్డ్'పథకం ఈనెల 30వ తేదీ వరకు మాత్రమే అందుబాటులో ఉంటుందని చెప్పారు. గడువు ముగిసేలోపు పన్ను చెల్లించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పట్టణ ప్రజలను కోరారు.ఇంటి పన్నును ఆన్లైన్ ద్వారా లేదా మున్సిపల్ కార్యాలయంలో నేరుగా చెల్లించవచ్చని వివరించారు.ఈ పథకం ద్వారా ప్రజలు ఆర్థికంగా లాభపడటంతో పాటు,మున్సిపాలిటీకి ఆదాయం సమయానికి అందేలా సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు అరైవ్ అలైవ్-- 2026 కార్యక్రమం..




**బెల్లంపల్లి,ఏప్రిల్16(సూర్యరేఖ)** బెల్లంపల్లి టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా అరైవ్ అలైవ్--2026 రెండవ దశ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు టూటౌన్ ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు.బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మున్సిపల్ కమిషనర్,మున్సిపల్ చైర్పర్సన్ ముఖ్య అతిథులుగా పాల్గొని పలు సూచనలు అందించారు. రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారుల పర్యవేక్షణలో ఈ కార్యక్రమం కొనసాగుతున్నదని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణతో పాటు ప్రజల ప్రాణ భద్రతను కాపాడడం ప్రధాన లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు.ట్రాఫిక్ నిబంధనలపై ప్రజల్లో అవగాహన పెంచడం,సురక్షిత ప్రయాణం చేయించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమం భాగంగా ముఖ్య కూడళ్ల వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేసి,రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.లేన్ క్రమశిక్షణలో భాగంగా తప్పుగా ఓవర్టేకింగ్ చేసే వాహనాలపై కఠిన చర్యలు తీసుకుంటామని,ఎడమ లేన్ డ్రైవింగ్ను తప్పనిసరిగా అమలు చేస్తామని పేర్కొన్నారు.హెల్మెట్ ధరించడంపై ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తూ,పాఠశాలలు,కళాశాలలు,మార్కెట్ ప్రాంతాల్లో ద్విచక్ర వాహనదారులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.అలాగే సీట్బెల్ట్ వినియోగంపై నాలుగు చక్రాల వాహనాలపై తనిఖీలు నిర్వహిస్తామని చెప్పారు.మద్యం సేవించి వాహనం నడపకుండా ఉండేందుకు ప్రత్యేక తనిఖీలు చేపట్టి, బ్రీత్ అనలైజర్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.ప్రజల భద్రత,ప్రాణ రక్షణ పోలీస్ శాఖ ప్రధాన ధ్యేయమని,ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాలని ఎస్సై కిరణ్ కుమార్ కోరారు.

## నియమాలు పాటిస్తేనే ప్రాణ రక్షణ:

ఏసీపీ రవికిరణ్




**బెల్లంపల్లి,ఏప్రిల్16(సూర్యరేఖ)** రోడ్డు నియమాలను కచ్చితంగా పాటిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని ఏసీపీ రవికిరణ్ అన్నారు. బెల్లంపల్లి కాంటా చౌరస్తా వద్ద ఆటో డ్రైవర్లు,ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ..వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్,సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు.అలాగే వాహనానికి సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు ఎల్లప్పుడూ వెంట ఉంచుకోవాలని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పలువురు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రోగులకు పండ్లను పంచి,హాస్టల్ విద్యార్థులతో భోజనం చేస్తూ మిత్ర కృష్ణ జన్మదిన వేడుకలు..



**నాంపల్లి,హైదరాబాద్,ఏప్రిల్16(సూర్యరేఖ)** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,ఎస్సీ సెల్ మాజీ చైర్మన్,జియాగూడ డివిజన్ మాజీ కార్పొరేటర్ అయిందల మిత్ర కృష్ణ తన పుట్టిన రోజును సేవా కార్యక్రమాల మధ్య జరుపుకొన్నారు.కార్యక్రమంలో భాగంగా లంగర్ హౌస్లోని ప్రభుత్వ షెడ్యూల్డ్ కాస్ట్ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్ బాలుర హాస్టల్ను సందర్శించి,విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.విద్యార్థులతో ఆత్మీయంగా ముచ్చటిస్తూ వారు విద్యలో మెరుగ్గా రాణించాలని ప్రోత్సహించారు.వేడుకల్లో భాగంగా కార్వాన్ పన్నిపుర ప్రసూతి ఆసుపత్రిని సందర్శించి గర్భిణీ స్త్రీలకు,రోగులకు పండ్లు పంపిణీ చేసి,నవజాత శిశువులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మిత్ర కృష్ణ మాట్లాడుతూ...పుట్టినరోజు వంటి ప్రత్యేక రోజులను సమాజ సేవకు అంకితం చేయడం నిజమైన ఆనందాన్ని ఇస్తుందని,భవిష్యత్తులో కూడా బలహీన వర్గాల అభ్యున్నతికి కట్టుబడి పనిచేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తనయుడు మిత్ర అభిషేక్,స్థానిక నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలూపుతూ,ఆయన సేవా భావాన్ని అభినందించారు.

## రోగులకు పండ్లను పంచి,హాస్టల్ విద్యార్థులతో భోజనం చేస్తూ మిత్ర కృష్ణ జన్మదిన వేడుకలు..




**నాంపల్లి,హైదరాబాద్,ఏప్రిల్16(సూర్యరేఖ)** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,ఎస్సీ సెల్ మాజీ చైర్మన్,జియాగూడ డివిజన్ మాజీ కార్పొరేటర్ అయిందల మిత్ర కృష్ణ తన పుట్టిన రోజును సేవా కార్యక్రమాల మధ్య జరుపుకొన్నారు.కార్యక్రమంలో భాగంగా లంగర్ హౌస్లోని ప్రభుత్వ షెడ్యూల్డ్ కాస్ట్ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్ బాలుర హాస్టల్ను సందర్శించి,విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.విద్యార్థులతో ఆత్మీయంగా ముచ్చటిస్తూ వారు విద్యలో మెరుగ్గా రాణించాలని ప్రోత్సహించారు.వేడుకల్లో భాగంగా కార్వాన్ పన్నిపుర ప్రసూతి ఆసుపత్రిని సందర్శించి గర్భిణీ స్త్రీలకు,రోగులకు పండ్లు పంపిణీ చేసి,నవజాత శిశువులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మిత్ర కృష్ణ మాట్లాడుతూ...పుట్టినరోజు వంటి ప్రత్యేక రోజులను సమాజ సేవకు అంకితం చేయడం నిజమైన ఆనందాన్ని ఇస్తుందని,భవిష్యత్తులో కూడా బలహీన వర్గాల అభ్యున్నతికి కట్టుబడి పనిచేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్ర మంలో తనయుడు మిత్ర అభిషేక్,స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలూపుతూ,ఆయన సేవా భావాన్ని అభినందించారు.

## 'అరైవ్ అలైవ్'లో భాగంగా 'నో హెల్మెట్-- నో ఎంట్రీ' అమలు..




**మంచిర్యాల,ఏప్రిల్16(సూర్యరేఖ)** రోడ్డు భద్రతను పెంపొందించేందుకు, అలాగే హెల్మెట్ వినియోగంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు "అరైవ్ అలైవ్"కార్యక్రమంలో భాగంగా మంచిర్యాల డీసీపీ కార్యాలయంలో 'నో హెల్మెట్--నో ఎంట్రీ' కార్యక్రమాన్ని గురువారం అమలు చేశారు. రామగుండం పోలీస్ కమిషనర్ సూచన మేరకు మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ...ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం ద్వారా ప్రాణాలను రక్షించుకోవచ్చని తెలిపారు.డీసీపీ కార్యాలయానికి అలాగే మంచిర్యాల జోన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లకు హెల్మెట్ లేకుండా వచ్చే సిబ్బందిని ఆవరణలోకి అనుమతించబోమని స్పష్టం చేశారు. హెల్మెట్ వినియోగం కేవలం చట్టపరమైన నిబంధన మాత్రమే కాకుండా వ్యక్తిగత భద్రతకు అత్యంత కీలకమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా హెల్మెట్ వినియోగంపై కఠిన చర్యలు అమలు చేస్తూ ప్రజల్లో రోడ్డు భద్రతపై బాధ్యతాయుత దృక్పథాన్ని పెంపొందించడం లక్ష్యంగా పోలీస్ శాఖ చర్యలు కొనసాగిస్తున్నట్లు తెలిపారు.ప్రజలు తమ ప్రాణ భద్రతను దృష్టిలో ఉంచుకుని తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రయాణించాలని,ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని అధికారులు పిలుపునిచ్చారు.

# గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమం..




రైతు వేదికలో మండల స్థాయి సమావేశం..

**నిజాంపేట,ఏప్రిల్16(సూర్యరేఖ)** తెలంగాణలో ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రజా పాలన కార్యక్రమం చేపట్టిందని ఎంపీడీవో రాజిరెడ్డి అన్నారు.ఈ మేరకు నిజాంపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో గురువారం ప్రజాపాలన-ప్రగతిప్రణాళిక 99రోజులో కార్యచరణ ప్రణాళికలో భాగంగా మండల స్థాయి సమావేశాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్,తాహసిల్దార్ శ్రీనివాస్,హాజరయ్యారు.ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్నటువంటి సంక్షేమ పథకాలు రైతుబంధు రైతు,భరోసా,కళ్యాణ లక్ష్మి,ఇందిరమ్మ ఇండ్లు,గృహిణీలకు 200యూనిట్ల ఉచిత కరెంటు,ఉచిత బస్సుసౌకర్యం,విద్యార్థులకు అల్పాహారం,మధ్యాహ్న భోజనం,అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు గర్భిణీ స్త్రీలకు అందించే పౌష్టికాహారం గూర్చి ఆశాఖల వారు రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్నటువంటి సంక్షేమ పథకాలను సమావేశంలో వివరించారు.అలాగే ఆరాయ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా ఎస్ఐ రాజేష్ రోడ్డు భద్రత నియమాలపై సమావేశంలో అవగాహన కల్పించారు. రోడ్డుపై ప్రయాణించే ప్రతి ఒక్క వాహనదారుడు హెల్మెట్ సీట్ బెల్ట్ ధరించి వాహనాలు నడపాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమం ద్వారా రోడ్డు ప్రమాదాలు జరగకుండా అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని,రోడ్డు ప్రమాదంలో ప్రమాదం జరిగిన వ్యక్తులను హాస్పిటల్ కు తరలించి వారిని కాపాడినట్లయితే ప్రభుత్వం నుండి రూ.25వేల పారితోషకాన్ని జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ చేతుల మీదుగా అందిస్తామని తెలిపారు.ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని రోడ్డు ప్రమాదాల గురి కాకుండా తగ్గ జాగ్రత్తలు తీసుకోవాలని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సమావేశం వచ్చిన అధికారులకు ప్రజా ప్రతినిధులచే ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి, ఎంపీఓ వెంకట నరసింహారెడ్డి,విద్యుత్ ఏఈ గణేష్, మిషన్ భగీరథ ఏఈ బిక్షపతి,పంచాయతీరాజ్ శరత్ పవన్,ఇరిగేషన్ ఆఫీసర్ స్వప్న, ఐసిడిసి లక్ష్మి,డాక్టర్లు వైష్ణవి,సాయికృష్ణ,ఎంఈఓ శ్రీనివాస్,సర్పంచులు భాను ప్రకాష్ రెడ్డి,బొమ్మనమల్లేశం, నరేందర్,కనకరాజు,ప్రవీణ్,బాబు నాయక్,రామ చందర్ నాయక్,కనకరాజు,నాతి అంజమ్మ,ముత్యాల సరిత రెడ్డి,ఉపసర్పంచ్ మహేందర్,రమేష్,వివిధ గ్రామాల కార్యదర్శులు,అంగన్వాడీ టీచర్లు,ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు,వివోఏలు,తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ లిటిల్ ఫ్లవర్ డిగ్రీ కళాశాలలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు..





**ఉప్పల్,ఏప్రిల్16(సూర్యరేఖ)**ఉప్పల్‌లోని లిటిల్ ఫ్లవర్ డిగ్రీ కళాశాలలో 2025--2026విద్యాసంవత్సరానికి సంబంధించిన వార్షికోత్సవ వేడుకలు గురువారం గోల్డెన్ జూబిలీ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పదవీ విరమణ పొందిన ఐఏఎస్ అధికారి అజయ్ మిశ్రా హాజరయ్యారు.కళాశాల కరస్పాండెంట్ రెవరెండ్ బ్రదర్ అరుణ్ ప్రకాష్ ,డైరెక్టర్ రెవరెండ్ బ్రదర్ జాన్ కల్లరాకల్,ప్రిన్సిపాల్ జయంతిరెడ్డి,అధ్యాపకులు మరియు విద్యార్థులు ఈ వేడుకలో పాల్గొన్నారు.దకార్యక్రమం ప్రారంభంలో ప్రిన్సిపాల్ జయంతి రెడ్డి వార్షిక నివేదికను సమర్పిస్తూ,ఈ విద్యాసంవత్సరంలో కళాశాల సాధించిన అకాడమిక్ మరియు కో కరిక్యులర్ విజయాలను వివరించారు. విద్యార్థులు మరియు అధ్యాపకుల కృషి వల్ల కళాశాల ఉత్తమ ఫలితాలు సాధించిందని ఆమె తెలిపారు.ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు వివిధ విభాగాలలో పురస్కారాలు అందజేశారు.100 శాతం హాజరు సాధించిన విద్యార్థులు,9.5 పైగా ఎస్జిపిఏ సాధించిన వారికి ప్రత్యేక గుర్తింపు ఇచ్చారు.అలాగే అకాడమిక్,క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు,ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ రంగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సత్కరించారు. అధ్యాపకులను కూడా వారి వృత్తిపరమైన విజయాలకు గాను ఘనంగా సన్మానించారు.వెబ్ ఆఫ్ సైన్స్,స్కోపస్ వంటి ప్రఖ్యాత జర్నల్స్‌లో పరిశోధన పత్రాల ప్రచురణ, పీహెచ్‌డీ పూర్తి, పేటెంట్లు,పది సంవత్సరాల సేవ, ఉత్తమ పరిశోధన పత్ర అవార్డులు,పీహెచ్‌డీ నమోదు,పుస్తక అధ్యాయాల ప్రచురణ వంటి విభాగాలలో అవార్డులు అందజేశారు. అవార్డు గ్రహీతలకు నగదు బహుమతులు అందించారు.ముఖ్యఅతిథి అజయ్ మిశ్రా మాట్లాడుతూ.. .అధ్యాపకుల విజయాలు విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. క్రమశిక్షణ,పట్టుదలతో లక్ష్యాలను చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు .డైరెక్టర్ రెవరెండ్ బ్రదర్ జాన్ కల్లరాకల్ అధ్యాపకులు మరియు విద్యార్థులను అభినందిస్తూ,అన్ని రంగాలలో వారు సాధించిన విజయాలు ప్రశంసనీయమని తెలిపారు. ఈ వార్షికోత్సవ వేడుకలు విజయవంతంగా ముగిసి, పాల్గొన్న అందరికీ ప్రేరణను కలిగించాయి.

## తాండూర్‌లో నకిలీ పత్తి విత్తనాల గుట్టు రట్టు...150 కేజీలు స్వాధీనం,ముగ్గురు అరెస్టు




**బెల్లంపల్లి,ఏప్రిల్16(సూర్యరేఖ)** తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నకిలీ పత్తి విత్తనాల అక్రమ రవాణాపై పోలీసులు దాడులు నిర్వహించి 150 కేజీల విత్తనాలను స్వాధీనం చేసుకొని ముగ్గురిని అరెస్టు చేశారు.రామగుండం కమిషనరేట్ పరిధిలో కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ జా ఐపీఎస్,మంచిర్యాల డిసిపి ఏ.భాస్కర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు బెల్లంపల్లి ఏసిపి కిరణ్ కుమార్,తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ దేవయ్య పర్యవేక్షణలో ఈ చర్యలు చేపట్టారు. బోయపల్లి బోర్డ్ ఎన్ హెచ్-363 సమీపంలో బెల్లంపల్లి నుండి తాండూర్‌కు ఆటోలో నకిలీ పత్తి విత్తనాలు తరలిస్తున్నారని సమాచారం అందడంతో తాండూర్ ఎస్సైకె.ప్రసాద్,మండల వ్యవసాయ అధికారి కొండలే సుష్మ సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటోలో 150 కేజీల నకిలీ విత్తనాలు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.ఈ కేసులో వూస సుబ్బారావ్ (48),ఒగరి సమ్మయ్య (35),ఆటో డ్రైవర్ మగ్దూం ఖాన్(42)లను అరెస్టు చేశారు.వీరు కర్నూల్ ప్రాంతానికి చెందిన గుంటుపల్లి శ్రీనివాస్ వద్ద ఈ విత్తనాలను కొనుగోలు చేసినట్లు విచారణలో వెల్లడైంది. ప్రధాన నిందితుడు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.నకిలీ పత్తి విత్తనాల వినియోగం వల్ల భూమి సారవంతత తగ్గిపోవడంతో పాటు పంట దిగుబడి తగ్గే ప్రమాదం ఉందని, పర్యావరణంపై కూడా ప్రభావం చూపుతుందని అధికారులు హెచ్చరించారు.గ్లైఫోసేట్ మిశ్రమ విత్తనాలు వాడటం వల్ల రైతులకు ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందన్నారు. రైతులు ప్రభుత్వ అనుమతి పొందిన దుకాణాల నుంచే విత్తనాలు కొనుగోలు చేసి తప్పనిసరిగా రసీదులు తీసుకోవాలని సూచించారు.గ్రామాల్లో ఎక్కడైనా నకిలీ విత్తనాల విక్రయం జరుగుతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఏసిపి కిరణ్ కుమార్,తాండూర్ సీఐ దేవయ్య,మండల వ్యవసాయ అధికారి కొండలే సుష్మ, ఎస్సై ప్రసాద్ తదితర సిబ్బంది పాల్గొన్నారు

## అనుదీప్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి గుండా సంతోష్ నేత..



**కామారెడ్డి,ఏప్రిల్16(సూర్యరేఖ)** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి జనసేన అధినేత శ్రీకొణిదల పవన్ కళ్యాణ్ పై మరియు మెగాస్టార్ చిరంజీవి తనయుడు రామ్ చరణ్ పై మరియు మెగా డాటర్ నిహారికపై వ్యక్తిగత జీవితాలపై స్టాండ్ అప్ కామెడీ పేరిట కించపరుస్తూ అనుదీప్ కటికల చేసిన వాక్యాలను వెంటనే వెనక్కి తీసుకొని ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,రామ్ చరణ్, నిహారికకి క్షమాపణ చెప్పాలని నిజామాబాద్ జిల్లా జనసేన పార్టీ నాయకుడు గుండా సంతోష్ డిమాండ్ చేశారు.లేనియెడల చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు.మెగా ఫ్యామిలీపై వ్యక్తిగత దూషణలకు ఎవరు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించే విధంగా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా గుండా సంతోష నేత తెలిపారు

## వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు వహించాలి..

బెల్లంపల్లి డాక్టర్




**బెల్లంపల్లి,ఏప్రిల్16(సూర్యరేఖ)** వేసవి ఎండల తీవ్రత రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు వడదెబ్బకు గురికాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.రవి సూచించారు. ముఖ్యంగా మధ్యాహ్నం సమయంలో అనవసరంగా బయట తిరగకుండా ఉండాలని తెలిపారు. అత్యవసరంగా బయటకు వెళ్లాల్సి వస్తే గొడుగు, టోపీ,సన్ గ్లాసెస్ ధరించడం అవసరమని చెప్పారు. అలాగే లేత రంగుల్లో ఉన్న వదులైన కాటన్ దుస్తులు ధరించడం వల్ల శరీరానికి చల్లదనం కలుగుతుందని వివరించారు.రోజంతా తగినంత నీరు,మజ్జిగ, నిమ్మరసం వంటి ద్రవాలు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు.వడదెబ్బ లక్షణాలైన తలనొప్పి,తల తిరగడం,అలసట,వాంతులు కనిపిస్తే వెంటనే జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.వడదెబ్బకు గురైన వారిని చల్లటి ప్రదేశానికి తరలించి,చల్లని నీటితో ఒళ్లంతా తుడుస్తూ ప్రథమ చికిత్స అందించాలి. అవసరమైతే వెంటనే వైద్యుడిని సంప్రదించాలన్నారు.

## ఇందిరాగాంధీ స్టేడియాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్.



**కామారెడ్డి,ఏప్రిల్16(సూర్యారేఖ)** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఇందిరాగాంధీ స్టేడియం గురువారం జిల్లా కలెక్టర్ సందర్శించారు ఈ సందర్భంగా నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించి,జరుగుతున్న పనుల నాణ్యతను అంచనా వేసి,ప్రాజెక్టును నిర్ణీత గడువులో పూర్తి చేయడానికి అవసరమైన మార్గదర్శకాలను సంబంధిత అధికారులకు అందించారు.అలాగే అక్కడ నిర్వహిస్తున్న కబడ్డీ సమ్మర్ కోచింగ్ క్యాంపును సందర్శించి,విద్యార్థులతో కలిసి కబడ్డీ ఆడి వారిని ప్రోత్సహించారు.ఈ ఇండోర్ స్టేడియంలో 4షటిల్ బ్యాడ్మింటన్ కోర్టులు,యోగా హాల్,ఇండోర్ గేమ్స్ సదుపాయాలు,జిమ్,రైఫిల్ షూటింగ్,స్క్వాష్ కోర్ట్ వంటి ఆధునిక సౌకర్యాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. జిల్లాలో యువతకు క్రీడలు, వినోద కార్యక్రమాలను ప్రోత్సహించేందుకు మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని కలెక్టర్ తెలిపారు. ఇందిరాగాంధీ స్టేడియాన్ని అన్ని రకాల క్రీడా సదుపాయాలతో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఆర్‌డీవో ఎన్.వై.గిరి,పబ్లిక్ హెల్త్ డీఈ సంతోష్, కాంట్రాక్టర్ ఏజెన్సీ సభ్యుడు వెంకటరమణ,జిల్లా యువజన క్రీడలశాఖ అధికారి,తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ స్థాయిలో సమస్యలను గుర్తించి తక్షణ పరిష్కారం అందించే దిశగా అధికారులు కృషి..

## ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారం..

## మండల సభల ప్రధాన ఉద్దేశం..

## మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్







**కొల్చారం,ఏప్రిల్16(సూర్యరేఖ)** ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యాచరణలో భాగంగా మెదక్ జిల్లా కొల్చారం మండలంలో గురువారం మండల స్థాయి సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ముఖ్యఅతిథిగా హాజరై,జయ జయ హే తెలంగాణ రాష్ట్ర గీతంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...ప్రజాపాలన కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పథకాలను ప్రతి అర్హులైన లబ్ధిదారులకు చేరవేయడం ప్రధాన లక్ష్యమని తెలిపారు.గ్రామ స్థాయిలో సమస్యలను గుర్తించి తక్షణ పరిష్కారం అందించే దిశగా అధికారులు కృషి చేయాలని సూచించారు.ప్రజలు తమ సమస్యలను నిర్భయంగా తెలియజేయాలని,ప్రభుత్వం అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. మండల సమావేశంలో లేవనెత్తిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ప్రజల నుండి వచ్చిన ప్రతి విజ్ఞప్తిని ప్రాధాన్యంగా పరిగణించి, నిర్ణీత కాలంలో పరిష్కారం చూపించాలని సూచించారు. గ్రామ స్థాయిలో ఎదురవుతున్న తాగునీరు,రహదారులు, విద్యుత్,ఇతర మౌలిక వసతుల సమస్యలను వెంటనే గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సమర్థవంతమైన సేవలను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.ప్రతి గ్రామంలో కనీసం పది మంది రైతులతో ఆయిల్ పామ్ సాగుపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.ఆయిల్ పామ్ పంట ద్వారా రైతులకు అధిక ఆదాయం లభించే అవకాశాలు ఉన్నాయని,ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను వినియోగించుకోవాలని కోరారు. రైతులకు అవసరమైన సాంకేతిక సూచనలు, శిక్షణలు అందిస్తూ ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించడంలో గ్రామ స్థాయి ప్రజాప్రతినిధులు గ్రామాల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని తెలిపారు.ప్రభుత్వ పథకాలను ప్రజలకు సమర్థవంతంగా చేరవేయడంతో పాటు,ప్రతి ఇంటికి అవగాహన కల్పించే బాధ్యత సర్పంచ్‌లపై ఉందన్నారు.ఆయిల్ పామ్ వంటి లాభదాయక పంటలపై రైతులకు ప్రోత్సాహం కల్పించి,వ్యవ సాయ రంగ అభివృద్ధికి తోడ్పడాలని ఆయన పేర్కొన్నారు.అనంతరం మండల సమాఖ్య సభ్యురాలు మాట్లాడుతూ... మహిళా సంఘాల బలోపేతం, స్వయం ఉపాధి అవకాశాల పెంపు, గ్రామీణ అభివృద్ధిలో సంఘాల పాత్ర గురించి వివరించారు.ప్రభుత్వం అందిస్తున్న సహాయంతో మహిళలు ఆర్థికంగా ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు.ఇందిరమ్మ లబ్ధిదారులు మాట్లాడు తూ... ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా తమకు స్థిరమైన నివాసం కలగడం ఎంతో సంతోషకరమని తెలిపారు. ఇంతకాలం ఎదుర్కొన్న గృహ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించిందని,తమ కుటుంబాలకు భద్రతతో కూడిన జీవనం అందిందని పేర్కొన్నారు. ప్రభుత్వం తమలాంటి పేదలకు ఇల్లు కల్పించడం ద్వారా జీవన ప్రమాణాలు మెరుగుపడుతున్నాయని కృతజ్ఞతలు తెలిపారు. అలాగే సంబంధిత అధికారులు పథకం అమలులో పారదర్శకతను పాటిస్తూ అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ శ్రీనివాసాచారి,కొల్చారం ఎస్ఐ మహమ్మద్ మొహీనుద్దిన్,ప్రత్యేక అధికారి జిల్లా విద్యాశాఖ అధికారి విజయ,ఎంపీడీవో, రఫీక్ ఉన్నిసా బేగం,సర్పంచ్ దేవన్నగారి శేఖర్,వివిధ శాఖల అధికారులు,ప్రజాప్రతినిధులు,గ్రామస్తులు మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## రాజ్యసభ సభ్యునిగా వేం నరేందర్ రెడ్డి ప్రమాణ స్వీకారం..

శుభాకాంక్షలు తెలిపిన మంత్రి వివేక్,ఎంపీ వంశీ





**మంచిర్యాల,ఏప్రిల్16(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్రం నుంచి రాజ్యసభ సభ్యునిగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డి ఢిల్లీలోని పార్లమెంట్ హౌస్‌లో రాజ్యసభ ప్రాంగణంలో ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి డా. వివేక్ వెంకటస్వామి,పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ హాజరై రాజ్యసభ సభ్యునిగా ప్రమాణ స్వీకారం చేసిన వేం నరేందర్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు,ఇతర ప్రజాప్రతినిధులు కూడా ఆయనకు అభినందనలు తెలియజేశారు.వేం నరేందర్ రెడ్డి తన పదవీకాలంలో ప్రజా సమస్యల పరిష్కారం, తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల సాధన కోసం చిత్తశుద్ధితో పనిచేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు

## ప్రమాదవశాత్తు కూలిన పూరి గుడిసె..


ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని మూడు గంటల పాటు గుడిసెలో ముగ్గురు వ్యక్తులు..



**కొల్చారం,ఏప్రిల్16(సూర్యరేఖ)** ప్రమాదవశాత్తు పూడి గుడిసె కూలిపోవడంతో గుడిసెలో ఉన్న ముగ్గురు వ్యక్తులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని మూడు గంటల పాటు బిక్కు బుక్కుమంటు గడిపిన సంఘటన బుధవారం సాయంత్రం కొల్చారం మండలం రంగంపేటలో జరిగింది.గ్రామానికి చెందిన ఆరేటి రాములుకు చెందిన పూరిగుడిసె బుధవారం సాయంత్రం ఒక్కసారిగా వచ్చిన కోతులు మంద గుడిసెపై దూకడంతో పూరి గుడిసె కర్రలు విరిగిపోయి కూలిపోయింది.విద్యుత్ వైర్లు తగిలి గుడిసెపై ఉన్న రేకులకు అనడంతో విద్యుత్ షాక్ వచ్చింది. గుడిసెలో నుండి బయటకు వచ్చే మార్గం లేకపోవడంతో సుమారు మూడు గంటల పాటు గుడిసెలో ఉన్న రాములు భార్య అమృత,అతని కుమారుడు రవి,మనుమరాలు బిక్కు బిక్కు మంటూ గడిపారు.ఈ విషయాన్ని ఫోన్ ద్వారా సంగారెడ్డిలో ఉన్న తమ కుమారుడికి సమాచారం ఇవ్వడంతో అతను గ్రామస్తులకు ఫోన్ చేసి కరెంటు తీసివేయించాడు .అప్పుడు గుడిసెనుండి ఒక్కొక్కరుగా బయటకు వచ్చారు.పూరి గుడిసె కూలిపోవడంతో గుడిసెలో సామాగ్రి బయటకు తీసే మార్గం లేక రాత్రి ఆరుబయటే వస్తువులతో రాములు కుటుంబ సభ్యులు నిద్రించారు. ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి బాదిత కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గొండ కృష్ణ,వార్డు సభ్యుల వెంకట్ గౌడ్ తెలిపారు.

## ఈనెల19న నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్లో నిర్వహించే బీసీ జన జాగరణ జాతర కార్యక్రమాన్ని జయప్రదం చేయండి..

బీసీ జన జాగరణ జాతర కార్యక్రమం పోస్టర్ విడుదల చేసిన బీసీ జేఏసీ నేతలు



**ఉప్పల్,ఏప్రిల్16(సూర్యరేఖ)**ఉప్పల్ అసెంబ్లీ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో నేర్ధం భాస్కర్ గౌడ్,బాలచందర్,జగదీష్ వెంకటేష్,సంపత్,బీసీ జేఏసీ రాష్ట్ర కోఆర్డినేటర్ గజ్జల సత్యరాజ్ గౌడ్ అధ్యక్షతన చిల్కానగర్ హెచ్ పి పెట్రోల్ బంక్ ఎదురుగా పాపన్న విగ్రహానికి నేర్ధం భాస్కర్ గౌడ్ పూలమాల వేసి మన ఆలోచన సమితి వ్యవస్థాప అధ్యక్షులు నర్సింగ్ రావు చేతుల మీదుగా ఈనెల 19న నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో నిర్వహించే బీసీ జన జాగరణ జాతర కార్యక్రమం పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ...బీసీ జన జాగరణ జాతర కార్యక్రమనికి బలహీన బీసీ వర్గాలు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మన ఆలోచన సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కటకం నర్సింగరావు,మాజీ ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ తాడూరి శ్రీనివాస్,ఉప్పల్ బీసీ అసెంబ్లీ జేఏసీ నేత నేర్ధం భాస్కర్ గౌడ్,లు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో అంబటి జగదీష్ ముదిరాజ్,గోనె శ్రీకాంత్ ముదిరాజ్,పుప్పాల వెంకటేశ్వర్లు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బచ్చనబోయిన శ్రీనివాస్, జరిపోతుల నాగరాజుగౌడ్, దేవసాని బాలచందర్, జల్లి మోహన్,షేక్ మదర్ అల్తాఫ్,దన్ సాగర్, చంద్రశేఖర్ గౌడ్,విద్యాసాగర్,గోనే అంజయ్య తెలంగాణ సంపత్ ఆలే నరేందర్ నాగార్జున,కావలి నరసింహ,ఎక్కల దేవి నర్సింలు ముదిరాజ్,గిర్మాజీ శ్రీనివాస్ చారి,మల్లెం నరేష్ గౌడ్,నరసింహ చారి,కృష్ణ నాయక్,చంద్రయ్య, రాగిరి జ్ఞానేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా తాడూరి శ్రీనివాస్ కటికం నర్సింగ్ రావు,నేర్ధం భాస్కర్ గౌడ్ గజ్జల సత్యరాజ్ గౌడ్,లు మాట్లాడుతూ...ఈనెల 19 తేదీన జరగనున్న బీసీ జన జాగరణ జాతర కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ప్రజలను కోరడం జరిగింది. మనలో ఐక్యత భావం పెంపొందించడమే మన బీసీ నాయకుల అభివృద్ధి 42శాతం బీసీ రిజర్వేషన్లు సాధించడమే లక్ష్యంగా ఉద్యమిస్తామని తెలిపారు.

## సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల నిరసన 10వ రోజు కొనసాగింపు..






**మందమర్రి,ఏప్రిల్16(సూర్యరేఖ)**విధులు కల్పించాలని కోరుతూ సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల పోరాటం గురువారం 10వ రోజుకు చేరుకుంది.ఈ సందర్భంగా కాసిపేట గని వద్ద గార్డులు ఫ్లకార్డులు పట్టుకుని శాంతియుతంగా నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం (సీఐటీయూ)రాష్ట్ర అధ్యక్షులు దూలం శ్రీనివాస్ మాట్లాడుతూ...ఎస్సీకేఎస్--సీఐటీయూ ఆధ్వర్యంలో ఈ నిరసన కొనసాగుతున్నదని తెలిపారు.గత రెండు నెలలుగా ఉపాధి కోల్పోయిన సెక్యూరిటీ గార్డులు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన పేర్కొన్నారు.ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల సమస్యను మానవతా దృక్పథంతో పరిశీలించి, తక్షణమే పరిష్కారం చూపాలని ఏరియా జీఎంను కోరారు.అలాగే చెన్నూరు నియోజకవర్గ ఎమ్మెల్యే, కార్మికశాఖ మంత్రి స్పందించి ప్రత్యేక చొరవ తీసుకొని జీఎంతో చర్చించి గార్డులను ఎలాంటి ఆంక్షలు లేకుండా తిరిగి విధుల్లోకి తీసుకునేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ నిరసనకు టీబీజీకేఎస్ ఫిట్ సెక్రటరీ అశోక్,ఏఐటీయూసీ ఫిట్ సెక్రటరీ నాగ మల్లేష్ మద్దతు తెలిపారు.సమస్య పరిష్కారం కాకపోతే భవిష్యత్తులో జరిగే పరిణామాలకు అధికారులు,మంత్రివర్గమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణ యూనివర్సిటీ పాలకమండలి సభ్యునిగా మహమ్మద్ ఘాజి నియామకం..



**కామారెడ్డి,ఏప్రిల్16(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ లోని అన్ని విశ్వవిద్యాలయాలకు పాలకమండలి సభ్యులను నియమిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది.ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ పేరు మీదుగా రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి డాక్టర్ యోగిత రాణ ఉత్తర్వులను జారీ చేశారు. ఈ ఉత్తర్వుల్లో భాగంగా కామారెడ్డి జిల్లా చెందిన మహమ్మద్ ఘాజిని తెలంగాణ యూనివర్సిటీ పాలకమండలి (ఈసీ) సభ్యునిగా నియమిస్తూ జీవో విడుదలైంది.ఈ సందర్భంగా మహమ్మద్ ఘాజి తన ఆనందాన్ని వ్యక్తం చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ముఖ్యంగా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.తెలంగాణ రాష్ట్రం పేరుతో స్థాపించబడిన తెలంగాణ యూనివర్సిటీ ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో ఉండటం గర్వకారణమని ఆయన అన్నారు. విశ్వవిద్యాలయ అభివృద్ధి కోసం అన్ని రంగాలలో కృషి చేస్తూ,యూనివర్సిటీని ఉన్నత స్థానంలో నిలిపేందుకు అధికారులతో సమన్వయంగా పనిచేస్తానని తెలిపారు.అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వానికి,తెలంగాణ యూనివర్సిటీకి మంచి పేరు తీసుకురావడానికి తన శాయశక్తులా కృషి చేస్తానని మహమ్మద్ ఘాజి స్పష్టం చేశారు.

# సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ మహిళ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం..



జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల,ఏప్రిల్16(సూర్యరేఖ)**జిల్లాలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రభుత్వం కల్పించిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో కళాశాల ప్రిన్సిపల్ ఆర్.పాండురంగ శర్మ,వైస్ ప్రిన్సిపల్ జి.అనూష,అధ్యాపక బృందంతో కలిసి అడ్మిషన్ల సంబంధిత గోడ ప్రతులను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...2026-27విద్యా సంవత్సరానికి డిగ్రీలో అడ్మిషన్లు ప్రారంభించడం జరిగిందని,2018 నుండి ఇప్పటివరకు అత్యుత్తమ వార్షిక ఫలితాలతో విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. కళాశాలలో ఉన్నత విద్య,పోటి పరీక్షల శిక్షణకు, ప్రతిరోజు విద్యార్థుల మానసిక వికాసానికి ప్రత్యేక తరగతులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.బి.ఎ.,బి.కామ్.,బి.ఎస్ సి.లలోని వివిధ కోర్సులు అందించడం జరుగుతుందని,నిష్ణాతులైన మహిళ ఆధ్యాపకులచే బోధన అందించడం జరుగుతుందని తెలిపారు.విద్యార్థులకు కాస్మోటిక్ చార్జెస్,యూనిఫామ్,ట్రాక్ షూ,నోట్ బుక్స్,స్పోర్ట్స్ షూ,స్టేషనరీ అందించడం జరుగుతుందని, ఇంటర్నెట్ సదుపాయంతో కంప్యూటర్ ల్యాబ్ అందుబాటులో ఉందని,మెనూ ప్రకారం రుచికరమైన భోజనం,సైన్స్ ల్యాబ్,10వేలకు పైగా పుస్తకాలతో గ్రంథాలయం,ఎన్ ఎస్ ఎస్ - 2యూనిట్లు ఉన్నాయని తెలిపారు.ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు తమ దరఖాస్తులను నేరుగా కళాశాల కార్యాలయంలో / ట్విఎశ్రీ వెబ్ సైట్ లో ఈ నెల 25వ తేదీలోగా సమర్పించాలని తెలిపారు.ఈనెల 27వ తేదీన కౌన్సిలింగ్ నిర్వహించి జూన్ 1వ తేదీ నుండి తరగతులు ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ప్రధాని తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయం పట్ల ప్రధాని మోడీకి పాలాభిషేకం చేసిన



నాచారం డివిజన్ మహిళా మోర్చా నేతలు



**ఉప్పల్,ఏప్రిల్16(సూర్యరేఖ)**భారత పార్లమెంట్,రాష్ట్ర శాసనసభలలో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రధాని నరేంద్రమోదీ ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాన్ని స్వాగతిస్తూ నాచారం హెచ్ఎంటినగర్ డివిజన్ లో మహిళా మోర్చా అధ్యక్షురాలు మంజులవాణి ఆధ్వర్యంలో మోడీ చిత్రపటానికి స్థానిక మహిళలు అందరితో పాలాభిషేక కార్యక్రమం నిర్వహించడం జరిగింది.కార్యక్రమాన్ని ఉద్దేశించి మంజులవాణి,పోతగాని విజయలక్ష్మి,అపర్ణగౌడ్,లు మాట్లాడుతూ...అన్ని రంగాలలో అవకాశం కల్పించిన దేశాప్రధాని నరేంద్రమోడీకి కృతజ్ఞతలు తెలియచేసారు.నారీ శక్తి వందన్ అధినియం-- మహిళా సాధికారతలో నవశకానికి నాంది పలికిన ప్రధాని మోదీ సాహసోపేత నిర్ణయమని పేర్కొన్నారు. ?భారతదేశ ప్రజాస్వామ్య చరిత్రలో మహిళలకు చట్టసభల్లో సముచిత స్థానం కల్పించాలనే దశాబ్దాల కలని సాకారం చేస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీసుకున్న 'నారీ శక్తి వందన్ అధినియం'(33 శాతం మహిళా రిజర్వేషన్) నిర్ణయం అత్యంత సాహసోపేతమైనదని,అభినందనీయమని ఈ సందర్భంగా మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు మంజులవాణి,పోతగాని విజయలక్ష్మి, అపర్ణ గౌడ్,అరుణ,పార్వతి, సులోచన, సుకన్య, రాజకుమారి,శ్యామల,నీలమ్మ,మంజుల,దివ్య,లత, కీర్తన,కల్పనా, స్పందన ,శ్యామల,పరమేశ్వరి,ప్రవళిక, హిమశ్రీ, రేష్మ,తనిష్క,లెహ ,నికిత, మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్, చంద్రమౌళి, రాజిరెడ్డి,యోగేశ్వర్ రెడ్డి,గంధమల్ల గోపి,హన్మంత్ బీరాదర్,వెంకట్ నాయక్,వేణు గోపాల్,గోపాల్,మోర నర్సింహా రెడ్డి,సాగర్ నర్సిరెడ్డి, క్రాంతి కుమార్ నాయకులు పాల్గొన్నారు.

# కూరగాయ వ్యాపారస్తులను మోడల్ మార్కెట్లోకి మార్చాలి..

సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి

**మరిపెడ,ఏప్రిల్16(సూర్యరేఖ)** వీధుల్లో ఉన్న చిరు కూరగాయ వ్యాపారస్తుల్ని వెంటనే మోడల్ మార్కెట్ లోకి మార్చాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మరియు సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు.గురువారం ఆయన మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని నిరుపయోగంగా ఉన్న మోడల్ మార్కెట్ ను సిపిఐ బృందం సందర్శించారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ... కోట్ల రూపాయలు వెచ్చించి 2022లో అందుబాటులోకి తెచ్చిన మోడల్ మార్కెట్ ని కూరగాయ వ్యాపారస్తులు కొన్ని రోజులు మాత్రమే ఉపయోగించుకొని తిరిగి వీధుల్లో వ్యాపారం చేయడం వలన వాహనదారులు,షాప్ వ్యాపారస్తులు,ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు.నూతన పాలకమండలి దృష్టిసారించి నిరుపయోగంగా ఉన్న మోడల్ మార్కెట్ ను వ్యాపారస్తులు ఉపయోగించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని,అదేవిధంగా చేపలు అమ్ముకునే వారికి కూడా అదే మార్కెట్లో కొంత స్థలం కేటాయించాలని కోరారు.సంత నుండి బయటకు వెళ్లడానికి వెనుక వైపు ఉన్న దారిని తిరిగి ఉపయోగంలోకి తీసుకు రావడంపై దృష్టి పెట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ,జిల్లా కౌన్సిల్ సభ్యులు అబ్దుల్ రషీద్,తురక రమేష్ తదితరులు





పాల్గొన్నారు.

## పర్స్ దొరికితే అప్పగించాలని వినతి..

**మందమర్రి,ఏప్రిల్16(సూర్యరేఖ)**



పట్టణంలో ఓ వ్యక్తి పర్స్ పోగొట్టు కున్న ఘటన చోటుచేసు కుంది. వివరాల్లోకి వెళ్తే...పట్టణానికి చెందిన షిర్కే ప్రాణహిత కాలనీలో నివసిస్తున్న మూసిని శ్రీనివాసరావు ఈ నెల 13న తన మని పర్స్ కోల్పోయారు.పాత బస్టాండ్ నుండి తన నివాసానికి ద్విచక్ర వాహనంపై వెళ్తున్న క్రమంలో పర్స్ పోయినట్లు ఆయన తెలిపారు.ఆ పర్సులో డ్రైవింగ్ లైసెన్స్,వాహన ఆర్‌సీ,ఒరిజినల్ పాన్ కార్డు, రూ.1000నగదు సహా ఇతర ముఖ్య పత్రాలు ఉన్నాయని చెప్పారు.ఎవరికైనా దొరికినా,ఎవరైనా ఆ పర్స్‌ను గుర్తించినట్లయితే మందమర్రి పోలీస్ స్టేషన్‌లో అప్పగించాలని శ్రీనివాసరావు వినతి చేశారు.

## నిషేధిత ప్లాస్టిక్‌పై బెల్లంపల్లి మున్సిపాలిటీ కఠిన చర్యలు..

దుకాణాలపై ఆకస్మిక దాడులు,భారీ జరిమానాలు



**బెల్లంపల్లి,ఏప్రిల్16(సూర్యరేఖ)** బెల్లంపల్లి మున్సిపాలిటీలో ప్లాస్టిక్ విక్రయ దుకాణాలపై మున్సిపల్ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు.ఈ తనిఖీలలో 120 మైక్రాన్లకు లోపు నిషేధిత ఒకసారి వినియోగించే ప్లాస్టిక్ సంచులు విక్రయిస్తున్నట్లు గుర్తించారు. దాడుల సందర్భంగా మొత్తం 40కిలోల నిషేధిత ప్లాస్టిక్‌ను స్వాధీనం చేసుకుని, సంబంధిత దుకాణ యజమానులపై రూ. 16,000 జరిమానా విధించారు. భవిష్యత్తులో ఇలాంటి నిషేధిత ప్లాస్టిక్ విక్రయాలు చేయకూడదని కఠినంగా హెచ్చరించారు. పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా ప్రజలు మరియు వ్యాపారులు నిషేధిత ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నివారించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంపత్ రెడ్డి,శానిటరీ పరిశీలకుడు సునీల్,ఇంజినీర్ సంతోష్,వార్డు అధికారి పురుషోత్తం మరియు సిబ్బంది పాల్గొన్నారు

## క్యాన్సర్‌కు ఆధునిక చికిత్సలు అందుబాటులో


డా.తులా సందీప్



**మంచిర్యాల,ఏప్రిల్16(సూర్యరేఖ)** ఆధునిక సాంకేతికతతో కూడిన హైపర్ సైట్ అడ్వాన్స్‌డ్ రేడియేషన్ యంత్రాల ద్వారా క్యాన్సర్ కణతులను స్పష్టంగా గుర్తించి ఖచ్చితమైన చికిత్స అందించవచ్చని సికింద్రాబాద్ యశోద ఆసుపత్రికి చెందిన ప్రముఖ రేడియో ఆంకాలోజిస్ట్ డా.తులా సందీప్ తెలిపారు.మంచిర్యాలలోని ఓ ప్రైవేట్ హాల్లో నిర్వహించిన క్యాన్సర్ అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ...క్యాన్సర్ అనేది అనేక రకాలుగా విభజించబడిన ప్రాణాంతక వ్యాధుల సమూహమని,ఇది శరీరంలోని ఏ భాగానికైనా రావచ్చని వివరించారు.ప్రారంభ దశలోనే గుర్తిస్తే పూర్తిగా నయం చేసే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని ఆయన పేర్కొన్నారు.అందువల్ల ప్రతి ఒక్కరూ నిర్దిష్ట కాల వ్యవధిలో ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.ధూమపానం, మద్యం సేవించడం,వ్యాయామం లేకపోవడం వంటి అలవాట్లు క్యాన్సర్‌కు ప్రధాన కారణాలుగా మారుతాయని హెచ్చరించారు.ఈ సందర్భంగా పాత్రికేయులు అడిగిన పలు ప్రశ్నలకు డా.సందీప్ సమాధానాలు ఇచ్చారు.క్యాన్సర్‌పై సరైన అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో పిఆర్‌ఓ మల్లేష్ పాల్గొన్నారు.

## వార్డు 10లో కొత్త బోర్ మోటార్ ప్రారంభం

**బెల్లంపల్లి,ఏప్రిల్16(సూర్యరేఖ)**



బెల్లంపల్లి శాసనసభ్యుడు గడ్డం వినోద్ వెంకటస్వామి ఆదేశాల మేరకు మున్సిపాలిటీలోని 10వ వార్డులో లయన్స్ క్లబ్ ఆఫ్ బెల్లంపల్లి సహకారంతో,వార్డు కౌన్సిలర్ డికొండ పద్మ--రాయలింగు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన బోర్ మోటార్‌ను బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి రమేష్ బాబు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...ప్రజలకు తాగునీటి సమస్యలు తీరేలా మున్సిపాలిటీ కృషి చేస్తోందని తెలిపారు.వార్డు ప్రజలు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా సర్పంచులు,వార్డు కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు గమనిస్తూ ఉండాలి..

యువత సన్మార్గంలో నడవడానికి కంకణబద్ధులై పని చేయాలి..

వాణిజ్య పంటల వైపు రైతులు మొగ్గు చూపే విధంగా చర్యలు తీసుకోవాలి..

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం,ఇండ్ల కేటాయింపులలో ఎవరైనా ప్రజలను ఇబ్బంది పెట్టి డబ్బులు వసూలు చేస్తే చర్యలు..

మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ స్నేహా శబరీష్

ఘనంగా ప్రజాపాలన -ప్రగతి ప్రణాళిక 99రోజుల మండల సభ కార్యక్రమాలు..





**మరిపెడ,ఏప్రిల్16 (సూర్యరేఖ)** సర్పంచులు,వార్డు కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు తమ ప్రాంతంలోని యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా గమనిస్తూ ఉండాలని అలాంటి సంఘటనలు ఏమైనా ఉంటే తెలియపరచి తగిన చర్యలు తీసుకోవాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ స్నేహా శబరీష్ అన్నారు.గురువారం మరిపెడ మండల కేంద్రంలోనీ ఆడిటోరియంలో మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి వేణుగోపాల్ రెడ్డి అధ్యక్షతన ప్రజాపాలన-ప్రగతిప్రణాళిక మండల సభ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.మండల సభలో పాల్గొన్న కౌన్సిలర్లు,గ్రామపంచాయతీ సర్పంచులు తమ పరిధిలోని ప్రజలు తమ పరిధిలో ఉన్న సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు.12వ వార్డు కౌన్సిలర్ గంట్ల గౌతం రెడ్డి తమ వార్డు పరిధిలో సిసి రోడ్లు అంతర్గతనం అభివృద్ధి పనులు చేయవలసిందిగా కోరారు.వీరారం ఏడవ వార్డులో బోర్ రిపేర్ చేయాలని కోరారు.బాల్య తండ సర్పంచ్ కెనాల్ పనులు పూర్తి చేయాలని కోరారు.నూతన గ్రామపంచాయతీ భవనం మంజూరు చేయాలని కోరారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి నిర్వహిస్తున్న 99 రోజుల పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా(10)థీమ్ ల వారిగా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. రోడ్ సేఫ్టీ,హెల్మెట్ సీట్ బెల్ట్,రవాణా భద్రతపై ఈ వారం రోజులు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని,ప్రతిరోజు ఒక అంశంపై జిల్లా ఎస్పీ శబరిష్,జిల్లా అధికారులు రవాణాశాఖ సిబ్బంది విస్తృతంగా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. గ్రామపంచాయతీ సర్పంచులు,వార్డు కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు తమ ప్రాంతంలోని యువత చెడు సహవాసాలకు బానిసలు కాకుండా గమనిస్తూ ఉండాలని అలాంటి సంఘటనలు ఏమైనా ఉంటే తెలియపరచి తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు.మరిపెడ మండలంలో ఇరిగేషన్, త్రాగునీరు,సానిటేషన్,హెల్త్ ,ఎడ్యుకేషన్ తదితర అంశాలలో ప్రత్యేకంగా సమావేశాలు నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పిస్తామన్నారు.ఈ మండల సభలో పాల్గొని వివిధ సమస్యలను వినతులను సమర్పించిన వివరాలను స్వీకరించి వెంటనే పరిష్కరిస్తామని అట్టి సమాచారాన్ని తెలియపరచడం జరుగుతుందని అన్నారు.నానో యూరియా ఇతర ప్రత్యామ్నాయ మందులను వాడాలని సేంద్రియ ఎరువులు మంచివని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఒక నిర్ణయం తీసుకొని ఆర్గానిక్ వ్యవసాయం వైపు మొగ్గు చూపాలన్నారు.ఎస్పీ ఎలాగైతే కార్యక్రమాలు నిర్వహిస్తున్నారో ప్రతి ఒక్కరు సర్పంచులు కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు బాధ్యతాయుతంగా నిర్ణయించుకుని సమాజం బాగు యువత సన్మార్గంలో నడవడానికి కంకణ బద్ధులై పని చేయాలన్నారు .ప్రజాపాలన-ప్రగతిప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్వహించే(10)థీమ్ లో ప్రస్తుతం నడుస్తున్న రోడ్డు భద్రత కార్యక్రమాలు, రానున్న డ్రగ్స్ నివారణ కార్యక్రమాలను చైతన్యవంతంగా నిర్వహించాలని, ఇప్పటికే గ్రామ సభలు, మండల సభలు నిర్వహించి వచ్చే నియోజకవర్గస్థాయి సమావేశంలో ఇట్టి సమస్యలను పరిష్కారం నిమిత్తం సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ వీసారపు ప్రగతి,వైస్ చైర్పర్సన్ కాలం సునీత, సభను ఉద్దేశించి మాట్లాడారు.ఈ సమావేశంలో మండల ప్రత్యేక అధికారి డాక్టర్ కిరణ్ కుమార్,మున్సిపల్ చైర్మన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి,వైస్ చైర్మన్ కాలం సునీత రవీందర్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్దబోయిన ఐలమల్లు, మున్సిపల్ కమిషనర్ విజయానంద్,తహశీల్దార్ కృష్ణవేణి,అగ్రికల్చర్ ఏవో వీరాసింగ్,హౌసింగ్, మున్సిపల్ ఏఈలు ఉషా కీర్తి, శృతి,మండల వైద్యాధికారి డాక్టర్ రవి,ఏడీఈ శ్రీనివాస రావు,ఎస్ఐ కోటేశ్వర రావు, ఎంఈఓ అనిత,సిడిపిఓ ఎల్లమ్మ,ఎంపీఓ సోమ్లాల్, గిర్దావర్ శరత్ చంద్ర, మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్, ఏపిఎం అలివేలు మంగ,పిఆర్ఏఈ అజయ్,అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వ్యాధుల నియంత్రణలో భాగంగా దోమల వృద్ధిని అరికట్టాలి..

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**మంచిర్యాల,ఏప్రిల్16(సూర్యరేఖ)** వ్యాధుల నియంత్రణలో భాగంగా దోమల వృద్ధిని అరికట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. 99రోజుల ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసన కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత,జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్ని మధుకర్,డిప్యూటీ మేయర్ సల్లా రమ్య,ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు డా.వేదవ్యాస్, టి-హబ్ ప్రతినిధి డా.శిల్పలతో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...ప్రభుత్వం చేపట్టిన 99రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఏప్రిల్ 16 నుండి మే15 వరకు జిల్లాలో వెక్టర్-బోర్న్ వ్యాధుల నివారణకు ప్రాధాన్యత ఇవ్వాలని,దోమలు,టిక్స్,ఫ్లీలు ద్వారా వ్యాప్తి చెందే మలేరియా,డెంగ్యూ, ఫైలేరియా వంటి వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించి నివారించేందుకు వైద్య శాఖ ముందుండి చర్యలు చేపట్టాలని తెలిపారు. జిల్లా,మండల స్థాయిలో పారిశుధ్య కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు సరిపడా నిధులు అందుబాటులో ఉన్నాయని,సరైన విధంగా వినియోగించాల్సిన అవసరం ఉందని తెలిపారు. గ్రామాలు,పట్టణాలలో గుంతలు పూడ్చడం, మురుగు కాలువలు శుభ్రపరచడం,నిల్వ నీరు తొలగించడం వంటి పనులు క్రమం తప్పకుండా చేపట్టాలని,సిబ్బంది తక్కువగా ఉన్న ప్రాంతాల్లో కార్మికులను వినియోగించి పనులను కొనసాగించాలని తెలిపారు. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని దోమల నివారణ చర్యలు చేపట్టాలని,ముఖ్యంగా నిల్వ నీరు ఉండకుండా చర్యలు తీసుకోవాలని,జూన్ 5వ తేదీ నుండి 15వ తేదీ వరకు మరొక దశలో వైద్య శాఖ చర్యలు కొనసాగించాలని తెలిపారు.జిల్లాలో మందులు, ద్రావణాలు,పడకలు సమృద్ధిగా ఉన్నాయని, మండల స్థాయిలో సిబ్బంది రోగులకు తగిన సేవలు అందించాలని ఆదేశించారు.ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలు,ఆరోగ్య ఉప కేంద్రాల పరిధిలోని గ్రామాలలో నెల రోజుల పాటు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని,కీటక దళిత వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టడం,దోమల వృద్ధిని అరికట్టడం, దోమల ద్వారా వచ్చే వ్యాధులను నియంత్రించడం కొరకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.బోదకాలు నివారణకు జిల్లాలో సంవత్సరానికి ఒక మోతాదు డిఇసి మాత్రలు వాడడం వ్యాధిగ్రస్తులకు ఉపశమనం కలిగిస్తుందని, జిల్లాలో కీటక జనతా వ్యాధులు వ్యాపించకుండా చర్యలు చేపట్టడంలో సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. జిల్లాలోని తెలంగాణ డయాగ్నొస్టిక్స్ ఆధ్వర్యంలో నెల రోజుల పాటు జిల్లాలో వైద్య శిబిరమును ఏర్పాటు చేసి వ్యాధిగ్రస్తులను గుర్తించి తగు వైద్య చికిత్స అందించాలని తెలిపారు.వేసవి అయినందున వడదెబ్బ తగలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, తెలిపారు. మధ్యాహ్నము 12గంటల నుండి 4 గంటల మధ్యలో ఎండ తీవ్రత అధికంగా ఉండే అవకాశం ఉన్నందున ఆసమయంలో ప్రజలు బయటకు రాకుండా ఉండేలా వివరించాలని,అన్ని గ్రామాలలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచడం జరిగినదని తెలిపారు.ఎండ తీవ్రంగా ఉన్నప్పుడు గొడుగు,తెల్లటి నూలు వదులు దుస్తులు ధరించాలని,తలపై టోపీ,రుమాలు ధరించాలని తెలిపారు.ఉదయం 11గంటల లోపు సాయంత్రం 4 గంటల తర్వాత మాత్రమే ఆరు బయట పని చేసుకోవాలని. వడదెబ్బ తగిలిన వ్యక్తిని చల్లని గాలి ఉన్న నీడ ప్రదేశానికి చేర్చాలని,108 ద్వారా ఆసుపత్రికి తరలించాలని తెలిపారు.విధులలో నిర్లక్ష్యం ప్రదర్శించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.అనంతరం కార్యక్రమాల సంబంధిత గోడ ప్రతులను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో డిపిఓ ప్రశాంతి,సబ్ యూనిట్ అధికారి సిహెచ్ వెంకటేశ్వర్లు,ఎం.టి.ఎస్.శ్రీనివాస్,కిరణ్, ఆర్ఎస్ పద్మ వసుమతి,జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్,సిబ్బంది పాల్గొన్నారు.

## ఈనెల18న హైదరాబాద్ లో జరిగే ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర సదస్సును విజయవంతం చేయండి..

ఉద్యమకారుల ఫోరం మరిపెడ మండల అధ్యక్షులు అలువాల శ్రీనివాస్



**మరిపెడ,ఏప్రిల్16(సూర్యరేఖ)** ఈనెల 18న హైదరాబాద్ లో జరిగే ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని ఉద్యమకారుల ఫోరం మరిపెడ మండల అధ్యక్షులు అలువాల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. గురువారం మరిపెడ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ...తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ తో హైదరాబాద్ తార్నాక మర్రి చెన్నారెడ్డి భవన్ లో జరిగే తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సదస్సుకు తెలంగాణ ఉద్యమకారులు రాష్ట్ర నలుమూలల నుంచి అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు.గత శాసనసభ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా తెలంగాణ ఉద్యమకారుల కార్పొరేషన్ ఏర్పాటు చేసి అన్ని డిమాండ్లు నెరవేర్చాలని అన్నారు.ఈ సదస్సు తెలంగాణ ఉద్యమ భావజాలాన్ని మరింత బలోపేతం చేసే వేదికగా నిలుస్తుందని తెలిపారు.ఈ సదస్సుకు ముఖ్యఅతిథులుగా తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నాయకులు,పలువురు ప్రజాప్రతినిధులు విచ్చేస్తున్నందున మన హక్కుల సాధన కోసం ప్రభుత్వం కార్పొరేషన్ ఏర్పాటు చేసే ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగే వరకు అందరూ సమిష్టిగా పోరాటం చేయాలన్నారు.ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా భావించి హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## మంజీరమ్మ పలకరింత.. రైతన్నల పులకరింత..







**కొల్చారం,ఏప్రిల్ 16(సూర్యరేఖ)** సింగూరు జలాలు మంజీరా నది గుండా ప్రవహిస్తూ పొలాలకు ప్రాణం పోస్తున్న వేళ,కొల్చారం మండలం పైతర గ్రామం వద్ద రైతన్నలు ఆ జలసిరిని ఆహ్వానిస్తున్న దృశ్యం నిజంగా కళ్లు చెమర్చేలా ఉంది.సాక్షాత్తు ఆ గంగమ్మే తమ పొలాల్లోకి అమృతంలా వచ్చిందని భావించి,పైతర గ్రామ సర్పంచ్ రవితేజ,గ్రామ రైతన్నలు,గ్రామ ప్రజలు యువకులు ఆ నీటిని నెత్తిన చల్లుకోవడం మన సంస్కృతికి,వ్యవసాయంపై మనకున్న భక్తికి నిదర్శనం.ఈ సందర్భంగా పైతర గ్రామ సర్పంచ్ యాబన్నగారి రవితేజ రెడ్డి మాట్లాడుతూ...నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి పోరాటం వల్లే సింగూరు నీరు విడుదల కావడం జరిగిందని రవితేజ రెడ్డి తెలిపారు.రైతుల పంటలు ఎండిపోతున్నాయని రైతుల కన్నీటి చుక్కలు తుడిచేందుకు అసెంబ్లీలో సునీత లక్ష్మారెడ్డి ప్రస్తావించిన విషయం తెలిసిందే.అలాగే ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ ఇచ్చి సింగూరు మీరు విడుదల కోసం శాసక్తుల పోరాటం చేసిందని,రైతుల పక్షాన నిలబడి సింగూరు నుండి నీరు విడుదల చేసేంతవరకు శ్రమించిన నరసపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డికి కొల్చారం మండలం టిఆర్ఎస్ పార్టీ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని కొల్చారం మండలం సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు రవితేజ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ రవితేజ రెడ్డి, ఉప సర్పంచ్ సుధాకర్,టిఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ సంతోష ఎల్లేశం,గ్రామ రైతులు పెద్ద ఎత్తున పాల్గొని గంగమ్మకు మొక్కుకున్నారు.

# గంగమ్మ తల్లికి ఘనంగా పూజలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు..

**కొల్చారం,ఏప్రిల్16(సూర్యరేఖ)** చివరి దశ ఉన్న పంటలను దృష్టిలో పెట్టుకొని వాటిని కాపాడ్డానికి శ్రమించి ఇట్టి నీళ్లు ఇప్పించడానికి ముఖ్యకారకులు నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డికి సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంబంధిత శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి,జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి,ప్రత్యేక సలహాదారులు వెశీ నరేందర్ రెడ్డి,లకు కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల మల్లేశం గౌడ్ ప్రత్యేక హృదయపూర్వక ధన్యవాదాలు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో కొల్చారం మండల ఎక్స్ వైస్ ఎంపీపీ అల్లు మల్లారెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యేలుగారి శ్రీనివాస్ రెడ్డి,రంగంపేట మాజీ సర్పంచ్ బండి సుజాత రమేష్,తుక్కాపూర్ మాజీ సర్పంచ్ శివప్పగారి శ్రీశైలం,పైతర గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూమేష్,మండల బీసీ సెల్ అధ్యక్షులు బండి మల్లేశం,రంగంపేట గ్రామశాఖ అధ్యక్షులు గొంద కృష్ణ,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అల్లి చందు,ఉపాధ్యక్షులు చిలక ప్రభాకర్,సీనియర్ నాయకులు యాదవ రెడ్డి పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ దుర్గేష్ గౌడ్,సంగాయపేట గ్రామశాఖ అధ్యక్షులు ఆగం గౌడ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీ



రామకృష్ణయ్య,ఉపేందర్ గౌడ్,రంగంపేట పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ ఏర్పుల రమేష్,ఎమ్మార్పీఎస్ నాయకులు దుర్గయ్య,పైతర కాంగ్రెస్ పార్టీ నాయకులు సీనియర్ నాయకులు మిద్దె లక్ష్మీనారాయణ,గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజలు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# డి లిమిటేషన్ వేళ రామాయంపేటకు నూతన ఆశలు.

**రామాయంపేట,ఏప్రిల్16(సూర్యరేఖ)**.నియోజకవర్గ హామీపై రాజకీయ హోరా హోరి.. రామయంపేట మా బాధ్యత..బిజెపి దృఢ సంకల్పంతో మళ్లీ నియోజకవర్గ పోరాటం.. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాగి రాములు.. రాజకీయ హామీలు చాలా ఉంటాయి...కానీ కొన్ని మాటలు మాత్రం ప్రజల గుండెల్లో నమ్మకంగా నిలుస్తాయి."రామాయంపేట మళ్లీ నియోజకవర్గం అవుతుంది"అనే మాట ఇప్పుడు ఒక హామీగా కాదు..ఒక ఉద్యమంగా మారింది.డీలిమిటేషన్ దిశగా కేంద్రం వేస్తున్న అడుగులు,స్థానిక ఆశలతో కలిసిపడి ఉమ్మడి మెదక్ జిల్లాలో కొత్త రాజకీయ సమీకరణాలకు బాటలు వేస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన డీలిమిటేషన్ ప్రక్రియ రాష్ట్ర రాజకీయాల్లో కీలక మలుపు తిప్పే అవకాశాన్ని చూపుతోంది.రాష్ట్రంలో ఎమ్మెల్యే స్థానాలు దాదాపు 50శాతం పెరిగే అవకాశాల నేపథ్యంలో,ఉమ్మడి మెదక్ జిల్లాలో ఐదు నుంచి ఆరు కొత్త నియోజకవర్గాలు ఏర్పడే పరిస్థితి కనిపిస్తోంది.ఈ పరిణామాల్లో రామాయంపేట పేరు మళ్లీ ప్రధాన చర్చగా మారింది.2009లో వివిధ పరిపాలనా కారణాలతో కోల్పోయిన రామాయంపేట నియోజకవర్గాన్ని తిరిగి పునరుద్ధరించాలనే డిమాండ్ ఇప్పుడు రాజకీయంగా వేడెక్కుతోంది. ఈ నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ స్పష్టమైన వైఖరితో ముందుకు రావడం గమనార్హం. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాగి రాములు మాట్లాడుతూ...రామాయంపేట మా బాధ్యత ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల సందర్భంగా రామాయంపేట నడిబొడ్డునే నిలబడి ఎంపీ రఘునందన్ రావు,కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చేసిన ప్రకటనలు ఇప్పుడు మళ్లీ చర్చనీయాం





శమయ్యాయి."రామాయంపేటను తిరిగి నియోజక వర్గంగా చేయడం మా బాధ్యత" అని వారు బహిరంగంగా ప్రకటించిన మాటలను ప్రజలు మరువలేదని స్థానిక నేతలు గుర్తు చేస్తున్నారు. రాష్ట్ర నాయకత్వాన్ని ఒప్పించడమే కాకుండా,కేంద్ర స్థాయిలో కూడా ఈ అంశాన్ని బలంగా ప్రస్తావించినట్లు బీజేపీ వర్గాలు చెబుతున్నాయి. ముఖ్యంగా పార్లమెంట్లో ప్రవేశపెట్టిన తాజా బిల్లులు గతంలో ఉన్న నియోజకవర్గాలకు ప్రాధాన్యత ఇవ్వాలనే అంశం చేర్చడం రామాయంపేటకు ఆశాకిరణంగా మారింది. విపక్షాలపై విమర్శలు... ముందుండే పోరాటం ఈ అంశంలో విపక్షాలు సహకరించలేదని ఆయన విమర్శిస్తున్నారు. అయినప్పటికీ,తామే ముందుండి పోరాటం కొనసాగిస్తామని,రామాయంపేటను తిరిగి రాజకీయ పటంలో నిలబెట్టడం మా కర్తవ్యమని స్పష్టం చేస్తున్నారు."మా గొంతులో ప్రాణం ఉన్నంతవరకు పోరాడతాం. ..రామాయంపేట నియోజకవర్గం సాధిస్తాం"అనే నేతల భావోద్వేగపూరిత వ్యాఖ్యలు ప్రజల్లో చైతన్యం రగిలిస్తున్నాయి.ప్రజల ఆశలు.. .రాజకీయ భవిష్యత్ రామాయంపేట ప్రజలకు ఇది కేవలం ఒక నియోజకవర్గం మాత్రమే కాదు---అభివృద్ధి,గుర్తింపు, స్వాభి మానం అనే మూడు కోణాల కలయిక. .తిరిగి నియోజకవర్గంగా మారితే స్థానిక అభివృద్ధి వేగం పెరుగుతుందనే నమ్మకం బలంగా ఉంది.ఈ నేపథ్యంలో బీజేపీ ఇచ్చిన హామీ,కేంద్రంలో జరుగుతున్న చర్చలు---హాల్ ఎస్ న్యూఆన్ ఢిల్లీ అన్నట్టుగా మారిందన్నారు.

## అరైవ్-అలైవ్ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న ఎస్సై హరిత




**ఖమ్మం,ఏప్రిల్16(సూర్యరేఖ):** కల్లూరులోని అంబేద్కర్ సెంటర్ వద్ద కల్లూరు ఎస్సై హరిత ఆధ్వర్యంలో పోలీసులు,ప్రజాప్రతినిధులు,గ్రామస్తులతో కలసి రహదారి భద్రతా ప్రతిజ్ఞ చేశారు.అనంతరం కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ రహదారి భద్రతా చర్యల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించారు.రోడ్డు భద్రత నియమాలపై అవగాహనలోపం వల్ల రోడ్డు ప్రమాదాలు అధిక సంఖ్యలో జరుగుతున్నాయన్నారు.నిర్ణీత వేగపరిమితిని పాటించడం ద్వారా మన ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా రక్షించవచ్చని అన్నారు.నిర్లక్ష్య డ్రైవింగ్,అతివేగం,మద్యం సేవించి వాహనం నడపడం, హెల్మెట్,సీట్ బెల్ట్ వినియోగం లేకపోవడం,ఓవర్ టేక్ వంటి కారణాల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు.ఈ సందర్భంగా రోడ్డు ఆక్రమణదారులకు నోటీసులు అందజేశారు.ఈ కార్యక్రమం కల్లూరు మున్సిపాలిటీ చైర్‌పర్సన్ ధరావత్ మోహన్ నాయక్,మున్సిపాలిటీ మేనేజర్ నందిశెట్టి నాగేశ్వరరావు,బిరవల్లి మాధవ్ స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య వ్యాఖ్యలపై ఎంపీ వంశీకృష్ణ ఆగ్రహం..



**మంచిర్యాల,ఏప్రిల్16(సూర్యరేఖ)** పార్లమెంట్‌లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును భారత్--పాకిస్తాన్ విభజనతో పోల్చుతూ చేసిన వ్యాఖ్యలపై బీజేపీ ఎంపీ తేజస్వి సూర్యపై పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ తీవ్రంగా స్పందించారు.ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.ఈ సందర్భంగా గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ...తేజస్వి సూర్య మతి తప్పి మాట్లాడుతున్నారని విమర్శించారు.పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బిల్లుతో ఆయన వ్యాఖ్యలకు ఎలాంటి సంబంధం లేదని ప్రశ్నించారు.తేజస్వి సూర్య మాట్లాడుతున్న సమయంలో తెలంగాణకు చెందిన బీజేపీ ఎంపీలు అడ్డుకోకపోవడం సిగ్గుచేటని అన్నారు.బీజేపీ మొదటి నుంచే తెలంగాణకు వ్యతిరేకంగా ఉందని ఆరోపించిన ఆయన,ఆ పార్టీకి చెందిన కీలక నేతలు పలు సందర్భాల్లో తెలంగాణ ఏర్పాటును కించపరిచేలా మాట్లాడిన విషయాన్ని గుర్తు చేశారు.తెలంగాణకు వ్యతిరేకంగా ఎవరైనా మాట్లాడితే సహించబోమని హెచ్చరించారు.కేంద్ర మంత్రులు జి.కిషన్ రెడ్డి,బండి సంజయ్ కుమార్, ఇతర బీజేపీ ఎంపీలు వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.అలాగే మహిళల హక్కుల గురించి బీజేపీ మాట్లాడటం హాస్యాస్పదమని విమర్శించిన ఆయన,అత్యాచార ఆరోపణలు ఎదుర్కొన్న వారిని ఆ పార్టీ ప్రోత్సహించిందని ఆరోపించారు.కొన్ని ఘటనలను ప్రస్తావిస్తూ బీజేపీ ద్వంద్వ వైఖరిని ఎండగట్టారు.ఇక కల్వకుంట్ల తారక రామారావుపై కూడా వ్యాఖ్యలు చేసిన వంశీకృష్ణ,టాపిక్ డైవర్షన్ కోసం అనవసర రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు.తెలంగాణను సాధించినది,అభివృద్ధి చేస్తున్నది కాంగ్రెస్ పార్టీనేనని స్పష్టం చేసిన ఆయన, రాష్ట్ర ఏర్పాటులో బీజేపీ పాత్ర ఏమీ లేదని పేర్కొన్నారు.

## ఆర్డీఓను కలిసిన మైనార్టీ నాయకులు..



**కామారెడ్డి,ఏప్రిల్ 16 (సూర్యరేఖ)** ప్రజలలో ఉన్న ఇబ్బందులు,బీఎల్ఓల ద్వారా ఎదుర్కొంటున్న సమస్యలను కామారెడ్డి ఆర్డీఓ వైఎస్ కి వినతి పత్రం రూపంలో తెలియజేశారు .ఆర్డిఓ సానుకూలంగా వ్యవహరించి కచ్చితంగా ప్రజలలో అవగాహన కల్పించేందుకు కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మీర్ ముబష్షిర్ అలీ (హజ్ కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ,కామారెడ్డి), మీర్ ఫారూఖ్ అలీ(జామా మసీదు సదర్), మహమ్మద్ వాజిద్ అలీ(కౌన్సిలర్),సయ్యద్ అజ్మత్ అలీ(జమియ తుల్ ఉలమా జనరల్ సెక్రటరీ) పాల్గొన్నారు.

## సెల్ టవర్ నిర్మాణం ఆపాలని వాకర్స్ సభ్యుల నిరసన..



**మందమర్రి,ఏప్రిల్16(సూర్యరేఖ)** పట్టణంలోని సింగరేణి పాఠశాల మైదానంలోని వాకింగ్ ట్రాక్ సమీపంలో నిర్మాణంలో ఉన్న సెల్ టవర్‌ను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ నిర్మాణ పనులను ఆపేందుకు గేటుకు తాళం వేసి వాకర్స్ అసోసియేషన్ సభ్యులు గురువారం నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ ...ఉదయం వాకింగ్‌కు వచ్చే ప్రజలకు ఈనిర్మాణం వల్ల ప్రజల ఆరోగ్యానికి హాని కలిగే అవకాశాలు ఉన్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిరోజూ వందలాది మంది ఆరోగ్య సాధన కోసం వచ్చే ఈ ప్రదేశంలో టవర్ నిర్మాణం చేయడం సరైన నిర్ణయం కాదని అన్నారు.పక్షులకు ముఖ్యంగా చిన్నపిల్లలు,వృద్ధులు ఎక్కువగా వచ్చే ప్రదేశం కావడంతో భద్రతా సమస్యలు తలెత్తే అవకాశం ఉందని,అలాగే సింగరేణి పాఠశాల విద్యార్థులకు సిగ్నల్ ప్రభావం పడుతుందని, దీనిపై విద్యార్థి సంఘాలు మౌనం సరి కాదని అన్నారు. అదనంగా,టవర్ నిర్మాణానికి ముందు స్థానిక ప్రజల అభిప్రాయాన్ని తీసుకోలేదని ఆరోపించారు.ప్రజల అనుమతి లేకుండా ఇటువంటి నిర్మాణాలు చేపట్టడం ప్రజాస్వామ్య విరుద్ధమని పేర్కొన్నారు. వెంటనే పనులను నిలిపివేసి, ప్రత్యామ్నాయ ప్రదేశాన్ని ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు.ఈ ఘటనపై పట్టణంలో చర్చనీయాంశంగా మారగా, సంబంధిత అధికారులు తీసుకునే నిర్ణయంపై స్థానికులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## ప్రమాదవశాత్తు చెరువులో పడి వ్యక్తి మృతి..



**మరిపెడ,ఏప్రిల్16(సూర్యరేఖ)** ప్రమాదవశాత్తు చెరువులో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీలో గురువారం చోటు చేసుకుంది. అదనపు ఎస్ఐ కోటేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం...మరిపెడకు చెందిన తమ్మనబోయిన వీరన్న (40)మూడు రోజుల క్రితం చేపల చెరువు కాపలాగా వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో పడి మరణించారు. గురువారం ఉదయం స్థానికులు మరిపెడ శివారులో నల్ల చెరువులో తేలియాడుతున్న శవాన్ని చూసి పోలీసులకు సమాచారం అందించారు.పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని శవాన్ని మార్చురీకి తరలించి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## చలో హిందూ సమ్మేళనం .



**కామారెడ్డి,ఏప్రిల్16(సూర్యరేఖ)** శ్రీరామ్ విరాట్ హిందూ సమ్మేళనం (గండివేట్ ఉప మండలం) ఈనెల 24వ తేదీ శుక్రవారం 5:00 గంటలకు స్థలం:ఇన్స్పైర్ బ్రిడ్జి స్కూల్(సర్వాపూర్)లో నిర్వహిస్తున్నట్లు బీరయ్య ఒక ప్రకటనలో తెలిపారు ఈ కార్యక్రమానికి హిందూ బంధువులు అందరూ కుటుంబ సమేతంగా హాజరై హిందూ సమ్మేళనం విజయవంతం చేయాలని వీరయ్య పిలుపునిచ్చారు. గడప లోపల కులం-గడప దాటితే మనమంతా హిందువులం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీశ్రీశ్రీ రాజయోగి సిద్దేశ్వర మహారాజ్ (నవీపేట్ ఆశ్రమం)వారు విచ్చేస్తున్నట్లు వీరయ్య తెలిపారు.హిందూ సమ్మేళనం రావాల్సిందిగా కమిటీ గురువారం నవీపేట్ కి వెళ్లి స్వామీని ఆహ్వానించారు.ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్క హిందువు రాగలరని వారు విన్నవించుకున్నారు ప్రతి ఒక్క హిందువు కదిలి రావాలని పిలుపునిచ్చారు.

# అసంబద్ధ హామీలతో కాంగ్రెస్ పాలకుల మోసం..



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి





**రాజేంద్రనగర్,ఏప్రిల్16(సూర్యరేఖ)** అసంబద్ధ హామీలతో కాంగ్రెస్ పాలకులు ఇక దేనికి నేడు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందుతున్నారని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.తెలంగాణ విద్యుత్ ఆర్టిసన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం శివరాంపల్లి ఏక్తాకాలనీలో చేపట్టిన ఆందోళనలో ఆయన పాల్గొని బాధితులకు సంపూర్ణ మద్దతును ప్రకటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గత 9 రోజులుగా విద్యుత్ విభాగంలో పని చేస్తున్న ఆర్టిసన్ కార్మికులు తమని రెగ్యులైజ్ చేయాలని డిమాండ్ చేస్తున్నా పట్టించుకోవడం లేదని మండిపడ్డారు .రాష్ట్రవ్యాప్తం గా ఉన్న విద్యుత్ కార్మికులను కాంగ్రెస్ పాలకులు పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే తమ హక్కులు తమకు వస్తాయని,విద్యుత్ ఆర్టీషన్ కార్మికుల న్యాయం జరుగుతుందని ఆశించారని కానీ ఇవేమీ జరగడం లేదన్నారు.ఒక బిఆర్ఎస్ హయాంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బిఆర్ఎస్ హయాంలో వస్తే విద్యుత్ శాఖ కార్యాలయం చేస్తామని మోసం చేసిన వ్యక్తి ఆనాడు ముఖ్య మంత్రి కేసీఆర్ అయితే వారిని రెగ్యులర్ చేయకుండా కేవలం ఆర్టిషన్ క్లాస్ పెట్టి కార్మికులుగా వారికి పెట్టడం జరిగిందన్నారు. బీఆర్ఎస్ హయాంలో మోసం చేస్తే మరి ప్రజలకు మాయమాటలు చెప్పి దొంగ హామీల ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా అదే తప్పు చేస్తున్నారని అన్నారు.కాంగ్రెస్ పార్టీని గెలిపియండి, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే విద్యుత్ శాఖ కార్మికులను ఆర్టిషన్ రెగ్యులరైజ్ చేస్తామని చెప్పిన ప్రభుత్వం అహంకారపు మాటలు,బలుపు మాటలు ఏమయ్యాయని ప్రశ్నించారు. నిజంగా ముఖ్యమంత్రి గాని,అధికా రులకు గాని చిత్తశుద్ధి ఉందా అని ప్రశ్నించారు. అనేక రకాలుగా ప్రజలను మోసం చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం మరి ఈ విద్యుత్ శాఖ కార్మికులు ఏం పాపం చేశారని ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీశారు. వాస్తవానికి ఎండనకా వానకా పగలనకా రాత్రనక గ్రౌండ్ లెవెల్ లో ఉండి ఎక్కడ ఏ సమస్య విద్యుత్ సమస్య తలెత్తిన ఫీల్డ్ లో నిలబడి గ్రౌండ్లో నిలబడి పనిచేసే కార్మికులు ఆర్టీషన్ కార్మికులు అన్నారు.వారి ప్రాణాలు సైతం లెక్కచేయకుండా విద్యుత్ శాఖలో పని చేస్తా ఉంటే కార్మికులకు న్యాయం చేయడానికి,ప్రభుత్వానికి చిత్తశుద్ధి మనస్సు ఓప్పడం లేదని అన్నారు. ఆర్టిసియన్ కార్మికులు రూ.లక్ష రూపాయలు జీతం అడగట్లేదని, ఈ విధంగా అయితే ఇతర విద్యుత్ శాఖలో ఉన్న ప్రభుత్వ అధికారులకు వచ్చే బెనిఫిట్స్ ఏవైతే ఉన్నాయో మాకు కూడా కల్పించండి అని వారు అడుగుతున్నారన్నారు.యాక్సిడెంట్ అల్ ఇన్సిడెంట్ బెనిఫిట్స్ కావచ్చు,రిటైర్మెంట్ బెనిఫిట్స్ కావచ్చు దయచేసి మాకు ఇప్పించండని వారు అడుగుతా ఉంటే ప్రభుత్వానికి చేయడానికి ఎందుకు మనసు ఓప్పడం లేదన్నారు.భారతీయ జనతా పార్టీ తరపున డిమాండ్ చేస్తా ఉన్నాం ప్రభుత్వాన్ని హెచ్చరించారు.తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం మీద ఏదైతే మాట ఇచ్చారో కచ్చితంగా మీరు విద్యుత్ శాఖ ఆర్టిషన్ రెగ్యులరైజ్ చేయాలని ప్రభుత్వం దిగివచ్చి వీరికి న్యాయం చేయాలని బిజెపి పార్టీ తరపున ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ డిమాండ్ చేయడం జరిగింది.ఆర్టిషన్ కార్మికులకు న్యాయం జరిగే వరకూ భారతీయ జనతా పార్టీ అన్ని విధాలుగా వారికి అండగా మద్దతుగా ఉంటుందని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ సర్కిల్ సభ్యులు కే.రాజు,ఎన్. స్వామీ,చైర్మన్,కన్వీనర్ డివిజన్ బాడీ సభ్యులు కాజాపాషా,సీతారాం నాయక్,మహమ్మద్ జాంగిర్,రాములు,నాగేశ్వరరావు,వెంకటరమణ,జనార్ధన్,బొమ్మరాజు,నరసింహ,వెంకటరమణ,మధుసూదన్ రెడ్డి,శంకర్ రెడ్డి,యాక్షన్ కమిటీ సభ్యులు స్థానికులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యాలయాల్లో 'నో హెల్మెట్--నో ఎంట్రీ'







సిఐ పర్స రమేష్

**మందమర్రి,ఏప్రిల్16(సూర్యరేఖ)** రోడ్డు భద్రతను పెంపొందించేందుకు ఇకపై మందమర్రి పట్టణంలోని ప్రభుత్వ కార్యాలయాలు,పెట్రోల్ బంక్‌లలో 'నో హెల్మెట్--నో ఎంట్రీ' నిబంధనను కఠినంగా అమలు చేయనున్నట్లు పట్టణ సిఐ పర్స రమేష్ స్పష్టం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'అరైవ్--అలైవ్' కార్యక్రమంలో భాగంగా గురువారం పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో హెల్మెట్ వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐ రమేష్ మాట్లాడుతూ...రోడ్డు ప్రమాదాల్లో ప్రాణనష్టం తగ్గించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.పట్టణంలోని పోలీస్ స్టేషన్,తహశీల్దార్ కార్యాలయం,మున్సిపల్ కార్యాలయం వంటి ప్రభుత్వ కార్యాలయాలకు ద్విచక్ర వాహనాలపై వచ్చే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని స్పష్టం చేశారు.హెల్మెట్ లేకుండా వచ్చే వారికి కార్యాలయాల్లో ప్రవేశం ఇవ్వబోమని తెలిపారు. దీనికి సంబంధించిన హెచ్చరిక బోర్డులను ఇప్పటికే ఏర్పాటు చేసినట్లు చెప్పారు.హెల్మెట్ ధరించడం వల్ల ప్రమాద సమయంలో తలకు గాయాలు నివారించవచ్చని,ప్రాణాలను కాపాడుకోవచ్చని సిఐ వివరించారు.ప్రజల్లో అవగాహన పెంచేందుకు పోలీస్ సిబ్బంది ముందుండి హెల్మెట్ ధరించి ఆదర్శంగా నిలవాలని సూచించారు.'అరైవ్--అలైవ్' నినాదం సురక్షిత ప్రయాణం,సుఖమైన జీవితం అని,ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా సమాజంలో రోడ్డు భద్రతను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్సై గోపతి నరేష్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## 'అరైవ్ అలైవ్'లో భాగంగా 'నో హెల్మెట్ -- నో ఎంట్రీ' అమలు




**మంచిర్యాల,ఏప్రిల్16(సూర్యరేఖ):** రోడ్డు భద్రతను పెంపొందించేందుకు, హెల్మెట్ వినియోగంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు "అరైవ్ అలైవ్" కార్యక్రమంలో భాగంగా మంచిర్యాల డీసీపీ కార్యాలయంలో 'నో హెల్మెట్ – నో ఎంట్రీ' కార్యక్రమాన్ని గురువారం అమలు చేశారు.రామగుండం పోలీస్ కమిషనర్ సూచన మేరకు మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం ద్వారా ప్రాణాలను రక్షించుకోవచ్చని తెలిపారు.డీసీపీ కార్యాలయానికి అలాగే మంచిర్యాల జోన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్‌లకు హెల్మెట్ లేకుండా వచ్చే సిబ్బందిని ఆవరణలోకి అనుమతించబోమని స్పష్టం చేశారు.హెల్మెట్ వినియోగం కేవలం చట్టపరమైన నిబంధన మాత్రమే కాకుండా వ్యక్తిగత భద్రతకు అత్యంత కీలకమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా హెల్మెట్ వినియోగంపై కఠిన చర్యలు అమలు చేస్తూ ప్రజల్లో రోడ్డు భద్రతపై బాధ్యతాయుత దృక్పథాన్ని పెంపొందించడం లక్ష్యంగా పోలీస్ శాఖ చర్యలు కొనసాగిస్తున్నట్లు తెలిపారు.ప్రజలు తమ ప్రాణ భద్రతను దృష్టిలో ఉంచుకుని తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రయాణించాలని,ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని అధికారులు పిలుపునిచ్చారు.

## రఘునాథ బంజర్ లో ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ

ఎంపీపీఎస్ ప్రభుత్వం పాఠశాలకు డ్యూయల్ డెస్క్ బెంచీలు వితరణ






**ఖమ్మం,ఏప్రిల్16(సూర్యరేఖ):** కల్లూరు మండల పరిధిలోని రఘునాథ బంజర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ కుక్క సుధారాణి,రానా ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇంటి పట్టాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.తదుపరి ఎంపీయూపీస్ ప్రభుత్వ పాఠశాలకి సర్పంచ్ ఆదేశానుసారం స్ఫూర్తి ఫౌండేషన్ వారి సహకారంతో తెలుగు అసోసియేషన్ అఫ్ గ్రేటర్ శాక్రిమెంటో వారి ఆర్థిక సహకారంతో అందించిన డ్యూయెల్ డస్క్ బెంచీలను గ్రామ సర్పంచ్,సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ చేతుల మీదుగా ప్రారంభోత్సవానికి ఆహ్వానించారు.ఈ కార్యక్రమాలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముత్తమాల సురేష్ బాబు,ఎమ్మెల్యే చేతుల మీదుగా రిబ్బన్ కట్టింగ్ చేసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది వెంకటేశ్వర్లు, భూలక్ష్మి,గ్రామ సర్పంచ్ కుక్క సుధారాణి రానా,ఉప సర్పంచ్ కర్నాటి కోటేశ్వరి రామకృష్ణారెడ్డి, బండి సూర్యనారాయణ, రావూరి నరసింహా రావు, వార్డు సభ్యులు,పార్టీ నాయకులు విద్యార్థులు, తల్లిదండ్రులు,గ్రామ నాయకులు,పెద్దలు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కనుకుర్తి గ్రామంలో పశువుల దొడ్డి వద్ద అగ్ని ప్రమాదం తప్పించిన జర్నలిస్ట్



**దామరగిద్ద,ఏప్రిల్16(సూర్యరేఖ):** దామరగిద్ద మండలం కానుకుర్తి గ్రామంలో భూ నిర్వాసితులతో సమావేశం సందర్భంగా అక్షిత జిల్లా రిపోర్టర్ టీ.హన్మంత్ న్యూస్ కవరేజ్ కోసం వెళ్లిన సందర్భంలో అప్రమత్తంగా వ్యవహరించి అగ్ని ప్రమాదాన్ని అడ్డుకున్నారు.గ్రామంలోని రైతు వేదికకు ఆనుకోని ఉన్న పశువుల దొడ్డి వద్ద అకస్మాత్తుగా మంటలు చెలరేగినట్టు గమనించిన ఆయన వెంటనే స్పందించి దగ్గరలో లభ్యమైన నీటిని ఉపయోగించి మంటలను ఆర్పారు.ఆయన సమయోచిత చర్యల వల్ల మంటలు వ్యాపించకుండా అడ్డుకట్ట పడింది.ఈ ఘటనలో ముఖ్యంగా పశువుల గడ్డి (మేత) మంటలకు ఆహుతి కావడం తప్పించబడింది.లేకపోతే భారీ నష్టం సంభవించే అవకాశం ఉందని స్థానికులు తెలిపారు.టీ.హన్మంత్ తీసుకున్న ఈ ధైర్యవంతమైన చర్యలకు సర్పంచ్ నారాయణ,గ్రామస్తులు అభినందనలు తెలిపారు.సమయానికి స్పందించి ప్రమాదాన్ని నివారించడం ద్వారా ఆయన బాధ్యతాయుతమైన పౌరునిగా నిలిచారు.

## 'మాకుల'ఆలయ హుండీ ఆదాయం రూ.2, 57, 587





**మరిపెడ,ఏప్రిల్ 16(సూర్యరేఖ)** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ శివారులోని పరిధిలోని ప్రసిద్ధిగాంచిన మాకుల వేంకటేశ్వరస్వామి ఆలయ హుండీ ఆదాయం రూ. 2, 57, 587లు వచ్చినట్లు ఆలయ ఈఓ ఎన్. వెంకట్రావు గురువారం తెలిపారు .దేవాదాయశాఖ ఇన్స్పెక్టర్,కార్యనిర్వాహణాధికారి ఎన్.వెంకట్రా వు, వ్యవస్థాపక చైర్మన్ నల్లాన్ చక్రవర్తుల జగనాధాచార్యులు పర్యవేక్షణలో లెక్కించారు. మార్చి 29నుంచి ఈ నెల 6వరకు జరిగిన స్వామివారి వార్షిక బహ్మోత్సవాలలో భాగంగా నిర్వహించిన జాతర సందర్భంగా 30రోజులకు గానూ రూ. 2, 57, 587లు ఆదాయం ఉన్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డి,మాజీ ఉపసర్పంచ్ గంట్ల రంగారెడ్డి,అర్చకులు నల్లాన్ చక్రవర్తుల లక్ష్మీ నర్సింహాచార్యులు, లక్ష్మణాచార్యులు, రాఘవాచార్యులు ,సేవా సమితి సభ్యులు,ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలి



బెల్లంపల్లి ఏసిపి వి.కిరణ్ కుమార్





**బెల్లంపల్లి,ఏప్రిల్16(సూర్యరేఖ):** బెల్లంపల్లి వాహనదారులు రహదారి భద్రతా నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని ఏసిపి వి.కిరణ్ కుమార్ సూచించారు.99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న అరైవ్-అలైవ్ కార్యక్రమంలో గురువారం తాళ్ల గురజాల సర్కిల్ పోలీస్ స్టేషన్ పరిధిలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా రహదారిని ఎలా దాటాలి,వాహనాలను ఎలా నడపాలి,హెల్మెట్ ప్రాముఖ్యత వంటి అంశాలను ప్రజలకు వివరించారు.ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు.వాహనదారులు జాగ్రత్తగా డ్రైవింగ్ చేయాలని,రోడ్డు ప్రమాదం ఒక కుటుంబానికి తీవ్రమైన నష్టం కలిగిస్తుందని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు, వెనుక కూర్చునే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,నాలుగు చక్రాల వాహనాల్లో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని సూచించారు.మద్యం సేవించి లేదా మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ వాహనం నడపకూడదని,రాంగ్ రూట్‌లో వెళ్లకూడదని తెలిపారు.తనిఖీల్లో మద్యం సేవించి వాహనం నడిపితే లైసెన్స్ సస్పెండ్ చేయబడుతుందని హెచ్చరించారు.18 సంవత్సరాల లోపు వారు వాహనాలు నడిపితే వారి తల్లిదండ్రులపై కూడా చర్యలు తీసుకుంటామని తెలిపారు.అతివేగం ప్రమాదకరమని, పరిమిత వేగంలో వాహనాలు నడపాలని సూచించారు.ట్రాఫిక్ నియంత్రణ కోసం సిగ్నల్స్,బ్లైండ్ స్పాట్ల గుర్తింపు వంటి చర్యలు చేపడుతున్నామని తెలిపారు.అవసరానికి అనుగుణంగా బ్రీత్ అనలైజర్లు,స్పీడ్ గన్స్ అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు.ఆటో డ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించకూడదని ,యూనిఫామ్ ధరించడంతో పాటు వాహనాల్లో సైడ్ మిర్రర్లు ఉండాలని సూచించారు.ప్రజలు స్వచ్ఛందంగా సహకరిస్తేనే ప్రమాదాలను పూర్తిగా నివారించగలమని పేర్కొన్నారు.కార్యక్రమం అనంతరం మోటార్ బైక్ ర్యాలీ నిర్వహించి, ఆటో డ్రైవర్లకు ప్రత్యేకంగా కౌన్సిలింగ్ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐ హానోక్,ఎస్సై కిరణ్ కుమార్,ఎస్సై రామకృష్ణ తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# హెల్మెట్ ధరిస్తే జీవితం.. శివాయ పల్లి సంకల్పం దేశానికి ఆదర్శం..







**రామాయంపేట,ఏప్రిల్16(సూర్యరేఖ)** హెల్మెట్‌ల ర్యాలీతో ప్రాణాల పట్ల ప్రతిజ్ఞ... శివాయపల్లి కన్నీటి పిలుపు దేశానికే సందేశం.. రామాయంపేట మండలం శివాయపల్లి గ్రామం గురువారం ఒక అరుదైన దృశ్యానికి వేదికైంది.ఇది కేవలం ఒక కార్యక్రమం కాదు...ప్రాణాల విలువను గుర్తుచేసే ఉద్యమం.రోడ్డు ప్రమాదాల్లో కోల్పోయిన ప్రాణాల జ్ఞాపకాలు ఇంకా మసకవకుండా ఉండగానే, "ఇక చాలు"అని గుండెలపై చెయ్యేసుకుని గ్రామస్తులు తీసుకున్న నిర్ణయం కళ్లలో నీళ్లు తెప్పించింది. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా పోలీస్ శాఖ చేపట్టిన'అరైవ్-అలైవ్'కార్యక్రమం గ్రామాన్ని ఒక్కసారిగా చైతన్యంతో నింపింది.తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్,సీఐ వెంకట్ రాజాగౌడ్ గ్రామానికి చేరుకోగానే...డప్పుల మోత,హృదయపూర్వక స్వాగతం...కానీ ఆ హర్షధ్వానాల వెనుక ఒక గంభీరమైన సంకల్పం దాగి ఉంది.హెల్మెట్లు ధరించి వాహనాలపై గ్రామస్తులు నిర్వహించిన ర్యాలీ కేవలం ఒక ప్రదర్శన కాదు---అది ప్రతి కుటుంబం తమ ప్రాణాలను కాపాడుకోవాలనే ప్రతిజ్ఞ."ఇంటి దగ్గర నుంచి బయలుదేరిన వారు సురక్షితంగా తిరిగి రావాలి"అనే మాట ప్రతి ఒక్కరి పెదవులపై వినిపించింది.స్థానిక ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో జరిగిన సమావేశం భావోద్వేగాలతో నిండిపోయింది. రోడ్డు ప్రమాదాల వల్ల కోల్పోయిన జీవితాల కథలు వినిపించగా.. .కొందరి కళ్లలో కన్నీళ్లు తడిచాయి.ఆ క్షణంలోనే గ్రామం ఒక గొప్ప నిర్ణయం తీసుకుంది. ఇకపై100శాతం హెల్మెట్లు తప్పనిసరి. అక్కడితో ఆగలేదు.గ్రామంలో బెల్ట్ షాపులను పూర్తిగా నిషేధిస్తూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. "మద్యం కాదు...మనుషుల ప్రాణాలే ముఖ్యం"అనే సందేశం స్పష్టంగా వినిపించింది .సర్పంచ్ మమత మాట్లాడుతూ...ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ పొందేలా ప్రత్యేక చర్యలు చేపడతామని ప్రకటించారు.గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలనే ఆమె సంకల్పం అందరినీ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ కీలక ప్రకటన చేశారు.శివాయపల్లి గ్రామాన్ని పోలీస్ శాఖ దత్తత తీసుకుంటోంది.గ్రామ అభివృద్ధికి అన్ని విధాలా సహకరిస్తామని ఆయన హామీ ఇచ్చారు.ఈ మాట వినగానే గ్రామస్తులలో నూతన ఆశలు చిగురించాయి.తహశీల్దార్ రజనీకుమారి,ఎస్సై బాలరాజు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్న ఈ కార్యక్రమం ఒక సాధారణ అవగాహన కార్యక్రమంగా ప్రారంభమై.. .ప్రాణాలను కాపాడే ప్రజా ఉద్యమంగా మారింది.శివాయపల్లి ఇచ్చిన ఈ పిలుపు ఒక్క గ్రామానిదే కాదు---రోడ్లపై ప్రాణాల్ని కోల్పోతున్న ప్రతి కుటుంబానికి ఇది ఒక హెచ్చరిక...ఒక ఆశ...ఒక మార్గం."హెల్మెట్ ఒక వస్తువు కాదు...ఇంటికి సురక్షితంగా చేరే హామీ"---శివాయపల్లి చెబుతున్న నిజం ఇది.

## మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డికి..

**మెదక్ జిల్లా టీయూడబ్ల్యూజే ఘన సత్కారం**



**రామాయంపేట,ఏప్రిల్16(సూర్యరేఖ)** తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్‌గా రెండవసారి బాధ్యతలు స్వీకరించిన ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ కె.శ్రీనివాస్ రెడ్డిని మెదక్ జిల్లా తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే)బృందం ఆత్మీయంగా సత్కరించింది.గురువారం హైదరాబాదులో జరిగిన టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో సన్మానించారు.జిల్లా ప్రతినిధులు ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం నిరంతరం శ్రమించే వ్యక్తికి అకాడమీ బాధ్యతలు దక్కడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ రాబోయే రోజుల్లో జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఆయన మరింత కృషి చేస్తారని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

**పాత్రికేయ రంగ బలోపేతానికి కృషి..**

ఈ కార్యక్రమంలో పాల్గొన్న మెదక్ జిల్లా టీయూడబ్ల్యూజే అధ్యక్షులు శంకర్ దయాళ్ చారి మాట్లాడుతూ...జర్నలిజం రంగంలో అపార అనుభవం ఉన్న శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో అకాడమీ జర్నలిస్టుల వృత్తి నైపుణ్యాలను మెరుగుపరచడానికి అలాగే వారి సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపడుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.ప్రభుత్వానికి జర్నలిస్టులకు మధ్య వారధిగా ఉంటూ అకాడమీని ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా టీయూడబ్ల్యూజే ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్ తో పాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి.జి శ్రీనివాస్ శర్మ పాల్గొన్నారు.వీరితో పాటు వివిధ జిల్లాలకు చెందిన పలువురు సీనియర్ జర్నలిస్టులు, ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొని అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డికి అభినందనలు తెలియజేశారు. జర్నలిస్టుల ఐక్యతను చాటే విధంగా జరిగిన ఈ కార్యవర్గ సమావేశం ఆత్మీయ వాతావరణంలో ముగిసింది.

## దామరగిద్ద రైతువేదికలో మండల స్థాయి సమావేశం



**దామరగిద్ద,ఏప్రిల్16(సూర్యరేఖ):** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులలో భాగంగా గురువారం దామరగిద్ద రైతువేదికలో మండల స్థాయి సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి గౌరవ సర్పంచులు ,నాయకులు,యువజనులు,మహిళా సంఘ సభ్యులు,అన్ని శాఖల మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.వారి వారి శాఖల ప్రగతి నివేదికలను చదివి వినిపించారు.ప్రభుత్వ రాబోయే కార్యక్రమాల గురించి వివరించారు.అవి ఇంటర్మీడియట్ వరకు మధ్యాహ్న భోజనం పొడిగించుట,బ్రేక్‌ఫాస్ట్, ప్రోగ్రాము ఇందిరమ్మ కుటుంబ భీమా స్కీం,తదితర వాటి గురించి వివరించారు.

## మా నాయకుడి జోలికి వస్తే ఊరుకోం..

**జహీరాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గం ఇంచార్జ్ సంపత్ నాయక్**



**కామారెడ్డి,ఏప్రిల్16(సూర్యరేఖ)** ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి జనసేన అధినేతశ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ గురించి మాట్లాడే ముందు మా నాయకుడి చరిత్ర తెలుసుకొని మాట్లాడాలని జహీరాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ సంపత్ నాయక్ అన్నారు. గత రెండు రోజుల క్రితం మంగళగిరిలో ఒక పార్టీకి సంబంధించిన నిరసన కార్యక్రమంలో తెలంగాణకు చెందిన శ్రీనివాస్ యాదవ్ అనే వ్యక్తి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పై అనుచిత వ్యాఖ్యలు చేశారు.ఈ వాక్యాలను మేము తీవ్రంగా ఖండిస్తున్నాం. .మున్ముందు ఇలాంటి పరిమాణాలు చోటు చేసుకోకుండా నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని వారు శ్రీనివాస్ యాదవును హెచ్చరించారు.

## నిజంపూర్ లో చిట్కుల యాదమ్మ ఆకస్మిక మరణం

**కంటతడి పెట్టిన గ్రామ ప్రజలు**



**ఆందోల్,ఏప్రిల్16(సూర్యరేఖ):** సదాశివపేట మండలం నిజాంపూర్ గ్రామానికి చెందిన చిట్కూల యాదమ్మ హఠాత్తుగా మరణించారు. ప్రతి ఒక్కరితో చిరునవ్వుతో పలకరించే వ్యక్తి,ప్రతి ఒక్కరికి సేవ చేసిన గొప్ప వ్యక్తిని కోల్పోవడం చాలా బాధాకరమంటూ గ్రామ ప్రజలు కన్నీరు మున్నీరయ్యారు .ప్రతి ఒక్కరితో చిరునవ్వుతో పలకరించే వ్యక్తి స్నేహంగా ఆప్యాయత,అనురాగాలతో పలకరించే వ్యక్తి మృతి చెందడం తో ప్రతి ఒక్కరూ నివాళులర్పించారు.నిజాంపూర్ గ్రామంలో ఉదయం 12 గంటలకు అంత్యక్రియలు నిర్వహించడం జరుగుతుందని కుటుంబ సభ్యులు తెలిపారు.

## ప్రజా ప్రతినిధులు గ్రామ అభివృద్ధికి కృషి చేయాలి...

**ఎంపీడీవో మహేశ్వరరావు**



**నాగల్ గిద్ద,ఏప్రిల16(సూర్యరేఖ):** కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి కార్యక్రమంలో ఎంపీడీవో మహేశ్వర రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గ్రామాల అభివృద్ధికి ప్రజాప్రతిని ధులు కృషి చేయాలని ఎంపీడీవో మహేశ్వర రావు అన్నారు.గురువారం మండల కేంద్రమైన నాగలగిద్దలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంపై ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గ్రామంలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించడంతో పాటు ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.అనంతరం మత్తు పానీయాల నిర్మూలపై ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ శాఖల అధికారులు,సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టిజన్ల న్యాయమైన డిమాండ్లను అమలు చేయాలి..



విద్యుత్ ఆర్టిజన్ల పోరాటానికి మద్దతు ప్రకటించిన కార్తీక్ రెడ్డి





**రాజేంద్రనగర్,ఏప్రిల్16(సూర్యరేఖ):**సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలనే ఆర్టిజన్ల డిమాండ్ న్యాయమైనదని,వారి డిమాండ్ ను తక్షణమే అమలు చేయాలని రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి అన్నారు.తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ విద్యుత్ శాఖ ఆర్టిజన్ ఉద్యోగులు చేపట్టిన నిరసన కార్యక్రమానికి రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి పూర్తి మద్దతు ప్రకటించారు.గురువారం రాజేంద్రనగర్, శివరాంపల్లి విద్యుత్ సబ్-స్టేషన్ల వద్ద జరుగుతున్న ధర్నాలో రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి పాల్గొని ఉద్యోగులతో కలిసి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ..విద్యుత్తు సంస్థల్లో దశాబ్దాలుగా శ్రమిస్తున్న ఆర్టిజన్ కార్మికుల డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు.ఆర్టిజన్ల సమస్యలు పరిషరించడంలో ప్రభుత్వం మొండివైఖరి అనుసరిస్తున్నదని ఆరోపించా రు.తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం నిరవధిక సమ్మెలో ఉన్న ఆర్టిజన్ కార్మికులకు బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్టు తెలిపారు.ఏళ్ల తరబడి విద్యుత్ సంస్థలో సేవలందిస్తున్న కార్మికుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం సరికాదని,తక్షణమే ప్రభుత్వం స్పందించి వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఉద్యోగులు కొత్త డిమాండ్లను ఏమి అడగడం లేదన్నారు.పాత వాటిని అమలుపరచడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు.ప్రధానంగా విద్యార్హతను బట్టి ప్రమోషన్లు కల్పించాలని కోరారు. అలాగే రెగ్యులర్ ఉద్యోగుల మాదిరిగా బెనిఫిట్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఒకే సంస్థ ఒకే రూల్ ఉండే విధంగా చూడాలన్నారు.పని దినాలను తగ్గించి న్యాయం చేయాలన్నారు.గత ఏడు రోజులుగా రాష్ట్రవ్యాప్తం..ధర్నా చేస్తున్నా.. ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదని విమర్శించారు.ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని, విద్యుత్ కార్మికుల సమస్యలను ఆలస్యం చేయకుండా పరిష్కరించాలని కోరారు.ఇప్పటికే వారం రోజులుగా సమ్మె కొనసాగుతున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయమన్నారు .కార్మికులు ఏపీఎస్ఈబీ నిబంధనలను యథాతథంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రభుత్వం వెంటనే కార్మికులతో చర్చలు జరిపి సమస్యలకు పరిష్కారం చూపాలని, లేనిపక్షంలో బీఆర్ఎస్ పార్టీ తరఫున కార్మికులకు అండగా నిలిచి పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు.యజమాన్యం టర్మినేషన్ కాపీ రద్దుచేసి కార్మికులకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కాటేదాన్ డివిజన్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్, అర్చన జైప్రకాష్,శాస్త్రిపురం డివిజన్ అధ్యక్షులు ముక్రం ఖాన్,సులేమాన్ నగర్ డివిజన్ అధ్యక్షులు జహీర్ ఖాన్,హైమద్ పటేల్,మైలార్ దేవ్ పల్లి డివిజన్ యూత్ అధ్యక్షులు అక్కెం రాఘవేందర్ యాదవ్,కొంపల్లి జగదీష్,ఎడ్లకడి సూర్యం, జె.సునీల్, రామకృష్ణ, అశోక్ కుమార్,అరుణ్ ముదిరాజ్,కృష్ణ ముదిరాజ్,రిషి, హర్షత్,బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు,పెద్ద సంఖ్యలో విద్యుత్ ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై మరోసారి విషం చిమ్మిన బీజేపీ..

బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య వ్యాఖ్యలు అవివేకం :

కాటేదాన్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్



**రాజేంద్రనగర్,ఏప్రిల్16(సూర్యరేఖ)** పార్లమెంట్లో బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై చేసిన వ్యాఖ్యలు అవివేకంగా ఉన్నాయని కాటేదాన్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ ఆరోపించారు. బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య తెలంగాణ ఏర్పాటును 1947లో జరిగిన భారత్-పాకిస్తాన్ విభజనతో పోల్చడం అజ్ఞానం మాత్రమే కాదు.అది తీవ్రంగా అవమానకరం,సిగ్గుచేటని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును దేశ విభజనతో పోల్చిన బీజేపీ ఎంపీ తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ద్వేషం లేదా విభజనతో పుట్టలేదు.అది దశాబ్దాల పాటు సాగిన తెలంగాణ ప్రజల పోరాటం, త్యాగాలు,ఆకాంక్షలు,ఆత్మగౌరవం ఫలితంగా ఏర్పడిందన్నారు.60 సంవత్సరాల పోరాటం, 1200 మంది విద్యార్థుల ప్రాణ త్యాగాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును దేశ విభజనతో పోల్చడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని..తక్షణమే బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య తెలంగాణ రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు.మహిళా రిజర్వేషన్ల బిల్లును, నియోజకవర్గాల డీలిమిటేషన్ చేస్తామని ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు ఏర్పాటు చేసి దాని గురించి మాట్లాడకుండా సందర్భం లేకుండా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును అవహేళన చేస్తూ మాట్లాడడం చాలా సిగ్గు చేటన్నారు.బీజేపీ, కాంగ్రెస్ విధానాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని రాబోయే రోజుల్లో తప్పకుండా ఓటు ద్వారా ఈ రెండు జాతీయ పార్టీలకు క తెలంగాణ ప్రజలు బుద్ధి చెబుతారని ఎస్.వెంకటేష్ ఆకాంక్షించారు.తెలంగాణ కోసం ప్రజలు ప్రాణాలు అర్పించారు,కుటుంబాలు త్యాగాలు చేశాయి,యువత భవిష్యత్తును పణంగా పెట్టింది.ఈ పోరాటానికి నాయకత్వం వహించిన కేసీఆర్ నిరంతరం పోరాడి,తెలంగాణ సాధనలో కీలక పాత్ర పోషించారు.ఈ ఉద్యమం ప్రజలదే.ఇది గౌరవానికి, స్వాభిమానానికి జరిగిన పోరాటం.ఇలాంటి నిర్లక్ష్యమైన వ్యాఖ్యలు తెలంగాణ ఉద్యమాన్ని తక్కువ చేసి చూపడమే కాకుండా, తెలంగాణ కోసం పోరాడిన ప్రతి ఒక్కరి త్యాగాలను అవమానిస్తున్నాయి.ఇంకా మరింత బాధాకరమైన విషయం ఏమిటంటే,పార్లమెంట్లో తెలంగాణకు చెందిన బీజేపీ,కాంగ్రెస్ ఎంపీలు ఈ విషయంలో మౌనం వహించడం.తమ రాష్ట్ర గౌరవాన్ని కాపాడాల్సిన వారు స్పందించకపోవడం అత్యంత నిరాశాజనకం.బాధ్యతారాహిత్యానికి నిదర్శనమన్నారు.బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య చేసిన వ్యాఖ్యలు అనుచితమే కాదు.అవి తెలంగాణ గౌరవం,అస్థిత్వంపై నేరుగా చేసిన దాడి.ఈ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాను.వెంటనే , నిస్సందేహంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

# భద్రతా నియమాలను పాటించండి..

## సిద్దిపేట పోలీసుల వినూత్న కార్యక్రమం

**సిద్దిపేట :** రోడ్డు ప్రమాదాల నివారణే ధ్యేయంగా సిద్దిపేట జిల్లా పోలీస్ యంత్రాంగం 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని అన్ని వాహన షోరూమ్, పెట్రోల్ బంక్ నిర్వాహకులతో సమన్వయం చేసుకుంటూ, ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి ఒక ప్రత్యేక ప్రచార కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. జిల్లాలోని షోరూమ్‌ల,బంకుల యజమానుల సహకారంతో, ప్రతి షోరూమ్ ప్రాంగణంలో మరియు పెట్రోల్ బంక్ ఆవరణలో రోడ్డు భద్రతా నియమాలను వివరించే బ్యానర్లను ఏర్పాటు చేస్తున్నారు. కొత్త వాహనం కొనుగోలు చేసే ప్రతి వినియోగదారుడికి, చోదకులకు రోడ్డు నిబంధనలపై ప్రాథమిక అవగాహన కల్పించడం ఈ చర్య వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశ్యం.ప్రతి ప్రయాణం సురక్షితంగా సాగాల న్నదే మా ఆకాంక్ష. షోరూమ్ స్టేక్ హోల్డర్స్ అందరూ ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావడం అభినందనీయం. వాహనదారులు కేవలం నిబంధనల కోసమే కాకుండా, తమ కుటుంబ సభ్యుల కోసం రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ సూచించారు.ప్రజలు పోలీసులకు సహకరించి, రోడ్డు భద్రత ను ఒక సామాజిక బాధ్యతగా తీసుకోవాలని కోరుతున్నాము మీ భద్రతే మా ప్రాధాన్యత.



## మూగ జీవులకు గాసం అందించిన పోట్రు ప్రవీణ్



**కల్లూరు,ఏప్రిల్16(సూర్యరేఖ):** కల్లూరు మండల పరిధి యర్రబోయినపల్లి గ్రామానికి చెందిన గ్రామ సర్పంచ్ పోట్రు శ్రీనివాసరా వు,లక్ష్మీ దంపతుల కుమారులు బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు, సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ప్రధాన అనుచరులు పోట్రు ప్రవీణ్,నవ్య దంపతులు గురువారం శ్రీకృష్ణ గోశాలకు 100 కట్టల వరిగడ్డి వితరణ చేశారు.అనంతరం ప్రవీణ్ నవ్య దంపతులు మీడియాతో మాట్లాడుతూ..గోశాలకు 100 కట్టలు వరిగడ్డి వితరణ చేస్తున్నందుకు తమకు చాలా ఆనందంగా ఉందని వారు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.విషయం తెలుసుకున్న గ్రామస్తులు ప్రవీణ్,నవ్య దంపతుల పట్ల హర్షం వ్యక్తం చేశారు.అంతేకాకుండా శ్రీకృష్ణ గోశాల సిబ్బంది వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## నేడు శాస్త్రీపురం ఆర్ఓబీని ప్రారంభించనున్న మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



**రాజేంద్రనగర్,ఏప్రిల్16(సూర్యరేఖ)** మైలార్ దేవ్ పల్లి నుంచి శాస్త్రీపురం మీదుగా వట్టె పల్లి వరకు రూ.71 కోట్లతో నిర్మించిన రోడ్డు ఓవర్ బ్రిడ్జి పనులకు శుక్రవారం ఉదయం 8:30 గంటలకు జిల్లా ఇంచార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రారంభోత్సవం చేయనున్నారు.ఈ విషయాన్ని రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.ఈ బ్రిడ్జి ప్రస్తుతం శాస్త్రీపురం రోడ్డు ఓవర్ బ్రిడ్జిగా పిలువబడుతుందన్నారు.ఈ బ్రిడ్జి ప్రారంభమైతే మైలార్ దేవ్ పల్లి నుంచి ఫలక్ నుమా వరకు 30 నిమిషాలలో వెళ్లడానికి అస్కారం ఉంటుందన్నారు.మైలార్ దేవ్ పల్లి వట్టెపల్లి దగ్గర రైల్వే ట్రాక్ సిగ్నల్ ఉండటంతో తరచు రేల్వే సిగ్నల్స్ పడి గంటల తరబడి వాహనాల రాకపోకలు ఆగి పోయేవని గుర్తు చేశారు.రోడ్డు ఓవర్ బ్రిడ్జి నిర్మాణంతో రైలు మార్గం క్రింది నుంచి ఉంటుందని, పై నుంచి వాహనాల రాకపోకలు సాఫీగా జరిగిపోతాయ న్నారు.100 పీట్ల రోడ్డు తో మైలార్ దేవ్ పల్లి,శాస్త్రీపురం,వట్టెపల్లి,పలక్ నుమా రోడ్డు వాహనదారులకు అందుబాబులోకి రానున్నదన్నారు.ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాశ్ గౌడ్ తో పాటు ప్రజా ప్రతినిధులు పాల్గొంటారన్నారు.

## ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య



**రాజేంద్రనగర్,ఏప్రిల్16(సూర్యరేఖ)** ఇంటర్ లో తక్కువ మార్కులు రావడంతో మనస్థాపానికి గురైన ఓ విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది.ఈ సంఘటన బుధవారం మైలార్ దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.ఎస్సై జయలక్ష్మి తెలిపిన వివరాల ప్రకారం..వినాయక్ నగర్ ప్రాంతానికి చెందిన పూర్ణచందర్, మాధవి భార్యభర్తలు.వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. కూతురు (17)ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం బైపీసీ చదువుతుంది.రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఫలితాల్లో విద్యార్థిని పాసైనప్పటికి కూడా మార్కులు తక్కువగా వచ్చాయి.అప్పటి నుంచి తన స్నేహితుల కంటే మార్కులు తక్కువ వచ్చాయని బాధతో మనస్థాపానికి గురైంది. బుధవారం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఫ్యాన్ కు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది.కుటుంబ సభ్యులు గమనించి సమాచారాన్ని పోలీసులకు తెలిపారు. వారు సంఘటన స్థలానికి చేరుకోని వంచనామా నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## సిరిసిల్లలో జిల్లా కేంద్రంలో ఇసుక బక సురులు......

**తహసీల్దార్ మహేష్ ను చంపేందుకు యత్నం**

**అక్రమ దందాను అడ్డుకున్నందుకు ట్రాక్టర్‌తో తొక్కించేందుకు ప్లాన్..**

**తృటిలో తప్పిన మృత్యు ప్రమాదం**

**రాజన్న సిరిసిల్ల :** రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఇసుక బక సురులు బరితెగించారు జిల్లాలో రెచ్చిపోతున్న ఇసుక మాఫియా, ఇప్పుడు ఏకంగా బాధ్యతయుతమైన అధికారి ప్రాణాలకే ఎసరు పెట్టింది.అక్రమ ఇసుక రవాణాకు అడ్డువస్తే ఎవరినైనా మట్టుబెడతామన్నట్టుగా ప్రవర్తిస్తూ సిరిసిల్ల తహసీల్దార్ మహేష్ పైనే హత్యాయత్నానికి ఒడిగట్టారు. నమ్మదగిన సమాచారం మేరకు క్షేత్రస్థాయి తనిఖీలకు వెళ్లిన ఎమ్మార్వో మహేష్‌కు అక్రమ రవాణా చేస్తున్న ఓ ట్రాక్టర్ ఎదురైంది. తన విధుల ప్రకారం ట్రాక్టర్‌ను ఆపాలని ఆయన డ్రైవర్‌ను హెచ్చరించారు అధికారులను చూడగానే భయపడాల్సిన డ్రైవర్ శివాజీ, రాక్షసంగా ప్రవర్తించాడు. ట్రాక్టర్‌ను ఆపకపోగా, నేరుగా ఎమ్మార్వో మహేష్ పైకి పోనిచ్చి ఆయనను తొక్కించి చంపేందుకు ప్రయత్నించాడు సమయస్ఫూర్తితో మహేష్ పక్కకు తప్పుకోవడంతో పెను ప్రమాదం తప్పింది.జిల్లా కేంద్రంలోనే ఒక ఉన్నతాధికారిపై ఈ స్థాయిలో దాడి జరగడం కలకలం రేపుతోంది. డ్రైవర్ శివాజీ చర్య వెనుక ఇసుక మాఫియా పెద్దల హస్తం ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రక్షణ కల్పించాల్సిన అధికార యంత్రాంగంపైనే దాడులు జరిగితే సామాన్యుల పరిస్థితి ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మార్వో మహేష్ వెంటనే పోలీసులను ఆశ్రయించారు. బాధ్యుడైన డ్రైవర్ శివాజీపై సిరిసిల్ల టౌన్ పోలీసులు హత్యాయత్నం కేసు నమోదు చేశారు. ప్రస్తుతం పరారీలో ఉన్న నిందితుడి కోసం పోలీసులు ప్రత్యేక బృందాలతో గాలిస్తున్నారు. ఇసుక మాఫియా ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని జిల్లా కలెక్టర్, ఎస్పీలకు వినతులు అందుతున్నాయి.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,